సాహితీ ... గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

: fb.com/vaartha
2-12-2022 శుక్రవారం సంపుటి : 28
సంచిక : 302, పేజీలు : 10+4 వెల : 6.50

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

హైదరాబాద్


గురువారం న్యూఢిల్లీలో మీడియాతో మంత్రి గంగుల, ఎంపి రవిచంద్ర

## మంత్రి గంగులను 9 గంటలు
# ప్రశ్నించిన సిబిఐ

### ఎంపి వద్దిరాజును విచారించిన దర్యాప్తు అధికారులు
### నకిలీ సిబిఐ అధికారి కేసులో మరో నలుగురికి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్1:** ఢిల్లీలో అరెస్టయిన నకిలీ సిబిఐ అధికారి శ్రీనివాస రావు కేసులో మంత్రి గంగుల కమలాకర్, టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను సిబిఐ 9 గంటల పాటు విచారించింది. ఢిల్లీలోని సిబిఐ కేంద్ర కార్యాలయానికి మంత్రి గంగుల ≫2

# 9168 సర్కారీ కొలువులు

### గ్రూప్-4 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
### నిరుద్యోగులకు తీపి కబురు
### 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ
### ఏప్రిల్ నెలలో పరీక్షలు
### ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహణ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు తీపి కబురు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో గ్రూప్-4స్థాయిలో ఉన్న ఉద్యోగాలను గుర్తిస్తూ.. వాటి భర్తీకి ఆర్థిక శాఖ అనుమతించి వారం తిరగక ముందే వాటి భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రంలోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 25 ప్రభుత్వ శాఖల్లో ఉన్న 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకోసం నోటిఫికేషన్ నంబర్ 19/2022ను టీఎస్‌పీఎస్‌సీ గురువారం జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఈ నెల 23 నుంచి జనవరి, 12, 2023 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు కమిషన్ కార్యదర్శి అనిత రామచంద్రన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-4కి సంబంధించిన ఖాళీల వివరాలు, ≫2

### పోస్టుల వివరాలు

| | |
|---|---|
| అగ్రికల్చర్ మరియు కో ఆపరేటివ్ | 44 |
| పశుసంవర్ధకం, డెయిరీ డెవలప్‌మెంట్ అండ్ ఫిషరీస్ | 02 |
| బీసీ సంక్షేమ శాఖ | 307 |
| పౌరసరఫరాల శాఖ | 72 |
| ఎనర్జీ డిపార్ట్‌మెంట్ | 02 |
| ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ | 23 |
| ఆర్థిక శాఖ | 255 |
| జీఏడీ | 05 |
| వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ | 338 |
| ఉన్నత విద్యా శాఖ | 742 |
| హోం డిపార్ట్‌మెంట్ | 133 |
| పరిశ్రమల శాఖ | 07 |
| ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ | 51 |
| కార్మిక, ఉపాధి కల్పన శాఖ | 128 |
| మైనారిటీ సంక్షేమ శాఖ | 191 |
| మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ | 2701 |
| పంచాయతీరాజ్ శాఖ | 1245 |
| ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ | 02 |
| రెవిన్యూ శాఖ | 2077 |
| ఎస్సీ సంక్షేమ శాఖ | 474 |
| పాఠశాల విద్యా శాఖ | 97 |
| రవాణా, రోడ్లు భవనాల శాఖ | 20 |
| గిరిజన సంక్షేమ శాఖ | 221 |
| మహిళా, శిశు సంక్షేమ శాఖ | 18 |
| యువజన సర్వీసులు, టూరిజం శాఖ | 13 |
| మొత్తం పోస్టులు | 9168 |

## జి 20 సారథ్యం చేపట్టిన భారత్

### దక్షిణాది దేశాల వాణి వినిపిస్తాం: జైశంకర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ప్రపంచంలో బలమైన ఆర్థికవృద్ధి ఉన్న 20 దేశాల కూట మికి భారత్ ఏడాది పాటు అధ్యక్షబాధ్యతలు నిర్వహిస్తోంది. ఇప్పటివరకూ ఈస్థానంలో ఉన్న ఇండోనేసియానుంచి అధ్యక్షబాధ్యతలను ఇటీవల జరిగిన జి20 సదస్సులోభారత్ చేపట్టింది. ఏడాదిపాటు ఈ పదవిలో కొనసాగుతుంది. దేశ వ్యాప్తంగా 32 ప్రాంతాల్లో వివిధ అంశాలపై 200సమావేశాలునిర్వహిస్తారు. జి20 అధ్యక్షబాధ్యతలనేపత్యంలో భారత్ ప్రత్యేక లోగోను కూడా రూపొందించింది. దేశంలోని వంద స్మారక చిహ్నాలపై ఈలోగోను ప్రదర్శించేఏర్పాట్లుచేసారు. ఈలోగోను త్రివర్ణపతాకం స్ఫూర్తితోరూపొందించారు. ఈసందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ మాట్లాడుతూ దక్షిణాది ప్రపంచదేశాల వాణిని జి20లో సమర్థవంతంగా వినిపించేందుకు ఛాన్స్ లభించిందని, ఇంధనం, ఆహారం, ≫2


గురువారం సూరత్‌లోని ఓ పోలింగ్ కేంద్రంలో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు

## గుజరాత్ తొలిదశలో 59.24% పోలింగ్

**అహ్మదాబాద్,డిసెంబరు 1:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిదశ 89 నియోజకవర్గాలకు గురువారం జరిగిన పోలింగ్‌లో సాయంత్రం ఐదు గంటలసమయానికి 59.24శాతం నమోదయింది. ఉదయం ఎనిమిది గంటల నుంచి ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఐదుగంటలతో ముగిసింది. చివరి గంటలోనే పోలింగ్‌శాతం పెరిగిందని ఎన్నికల అధికారులు చెపుతున్నారు. ఐదు గంటలకు ముందు వచ్చిన ఓటర్లతో గడువు ముగిసినా సరే పోలింగ్‌కేంద్రాలవద్ద పోలింగ్‌కొనసాగుతోంది. మొదటిదశ ఎన్నికల్లో 788 మంది అభ్యర్థులు తమ భవిష్యత్తునుపరీక్షించుకోనున్నారు. స్వల్పసంఘటనలు మినహా పోలింగ్ 89స్థానాల్లోను ప్రశాంతంగానే జరిగింది. దక్షిణ గుజరాత్; సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మొదటిదశ పోలింగ్‌ముగిసింది. పోస్టల్‌బ్యాలట్లు, కొన్ని చివరిప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల ≫2

# నాణ్యమైన నల్లగొండ


గురువారం సమీక్షా సమావేశంలో మంత్రులు కెటిఆర్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి

### రూ. 1544 కోట్లతో జిల్లా అభివృద్ధి
### పెండింగ్ పనుల పూర్తికి ఆదేశం
### మునుగోడులో 100 పడకల ఆసుపత్రి
### మొత్తం 12 నియోజకవర్గాలు టిఆర్ఎస్‌వే
### మీడియాతో మంత్రి కెటిఆర్
### సమావేశంలో పాల్గొన్న మంత్రులు వేముల, సత్యవతి, ఎర్రబెల్లి, జగదీశ్‌రెడ్డి

**మునుగోడు, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ. 1544 కోట్లతో రాబోయే 6-7 నెలల కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావులతో కలిసి మండల కేంద్రంలో నిర్వహించిన అభివృద్ధి సమీక్షా సమావేశంలో మాట్లాడారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్యుత్, మిషన్ భగీరథ, రోడ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల మీద సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 334 కోట్లు, రోడ్ల అభివృద్ధి కోసం రూ. 402, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి కోసం రూ. 700, గిరిజన సంక్షేమం కోసం రూ. 100, విద్యుత్ సబ్‌స్టేషన్లకు రూ.8 కలిపి మొత్తం రూ. 1554 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా వివిధ శాఖల ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో వేల కోట్ల రూపాయలతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిపనులు చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రూ. 100 కోట్లతో రెడ్ల అభివృద్ధి, రూ. 175 కోట్లతో గ్రామీణాభివృద్ధి, రూ. 30 కోట్లతో చండూరు మున్సిపాలిటీని, రూ.50 కోట్లతో చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మునుగోడులో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చండూరుఎను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో ఒక గిరిజన పాఠశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా కోటి రూపాయలతో బంజారా భవన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దండు మల్కాపురం వద్ద 100 ఎకరాల్లో 10 వేల మందికి ఉపాధి కల్పిస్తూ టాయ్ పార్కు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్నందున పట్టణాభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలనేది ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన అని, దీనికనుగుణంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. గత 8 సంవత్సరాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీలకు రూ. 454 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ అర్బన్ అథారిటీ, యాదాద్రి భువనగిరి జిల్లాలో వైటిడిఎ అథారిటీలతో పాటు 19 మున్సిపాలిటీలలో వచ్చే మార్చి 31లోగా అభివృద్ధి కార్యక్రమాలను ఒక లక్ష్యంతో పూర్తి చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలలో పారిశుద్య కార్యక్రమాల్లో అత్యుత్తమ ≫7


గురువారం హైదరాబాద్‌లో మీడియాతో ఎమ్మెల్సీ కవిత

## జైల్లో పెడతారా! పెట్టుకోండి..

### మాపై ఇడి, సిబిఐ కేసులు
### నీచమైన రాజకీయ ఎత్తుగడ
### ఎమ్మెల్యేల ఎర కుట్రను భగ్నం చేసినందుకే కక్ష సాధింపులు
### మీడియాతో ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్1:** తనతో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలపై ఈడీ,సిబిఐలు కేసులు పెట్టడం హీనమైన,నీచమైన రాజకీయ ఎత్తుగడ అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆయా ఏజెన్సీలు వచ్చి అడిగితే తప్పకుండా జవాబు ఇస్తామని.. అంతేకానీ మీడియాలో లీకులు ఇచ్చి నేతలకు ఉన్న మంచిపేరు చెడగొట్టాలని ప్రయత్నిస్తే మాత్రం ప్రజలు తిప్పికొడతారని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో కవిత సహా మరికొంత మంది పేర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని తన నివాసం వద్ద గురువారంనాడు మీడియాతో కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా దేశంలో మోడీ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతోందని, 9 రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టి అడ్డదారిలో బిజెపి అధికారంలోకి వచ్చిన విషయాన్ని గమనిస్తున్నామని పేర్కొన్నారు. మోడీ కంటే ముందు ఈడీ ఆయా రాష్ట్రాలకు వెళ్లడాన్ని చూస్తున్నామని, వచ్చే ఏడాది డిసెంబర్‌లో తెలంగాణలో శాసనసభ ఎన్నికలు ఉన్నందున మోడీ కంటే ముందు ఈడీ ఇక్కడికి వచ్చిందని, అది నార్మల్, అయోమయానికి గురికావాల్సిన అవసరం ≫2


గురువారం గవర్నర్‌ను కలిసిన షర్మిల

## నా గతం ఇక్కడే.. భవిష్యత్తూ ఇక్కడే

### కెటిఆర్, కవిత ఇళ్లలో సోదాలు చేయాలి
### అవినీతిపై ప్రశ్నిస్తే అది రెచ్చగొట్టడమా?
### పోలీసుల వైఖరిపై గవర్నర్‌కు షర్మిల ఫిర్యాదు
### నేటి నుంచి షర్మిల పాదయాత్ర మళ్లీ షురూ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్1:** తెలంగాణలో గత కొన్ని రోజులుగా ప్రజాప్రస్థానం పాదయాత్రను అడ్డుకునేందుకు సిఎం కెసిఆర్ కుట్ర చేస్తున్నాడని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గవర్నర్‌ను తమిళి సై సౌందర్‌రాజన్ రాజ్‌భవన్‌లో కలిసి వినతి పత్రం అందించారు. పాదయాత్ర చేయనీయ కుండా అడ్డుకుంటున్నారని, ఫ్లెక్సీలను తగుల బెట్టి, బస్సులను కాలబెట్టి, కార్యకర్తలను కొట్టి, వాహనాలను ధ్వంసం చేశారని ఫిర్యాదు చేశారు. ఈమొత్తాన్ని గవర్నర్‌కు వివరించినట్లు షర్మిల తెలిపారు. పోలీసులు మాపై దాడి చేసిన టిఆర్ఎస్ గుండాలను వదిలి మమ్మల్ని అరెస్టు చేశారన్నారు. కెసిఆర్ డైరక్షన్‌లోనే ఉద్దేశ్యపూర్వకంగానే మాపై దాడి జరిగిందన్నారు. 3500 కిలోమీటర్ల పాదయాత్రకు ≫2

## నాగోల్ నగల షాపులో
# కాల్పుల కలకలం

### ఆభరణాల చోరీ, ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్1:** ఎల్‌బినగర్ పరిధిలోని నాగోల్, కొత్తపేట డివిజన్ స్నేహపురి కాలనీలో గురువారం రాత్రి కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. రాత్రి 9-30 గంటల ప్రాంతంలో మహదేవ జ్యువెలరీ షాపులో ముగ్గురు దుండగలు చొరబడి కాల్పులు జరిపారు. షాపు యజమానిని బెదిరించి దొంగలు బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఈ షాకింగ్ ఘటనలో దుండగలు మూడు రౌండ్లు బుల్లెట్లు కాల్చినట్లు సమాచారం. కాల్పులలో షాపు యజమాని కళ్యాణ్ చౌదరి(34),షాపులో పనిచేసే మహేష్‌కుమార్(47)కి తీవ్ర గాయాలు అయ్యాయి. దుండగులు దుకాణంలోని బంగారు నగలను ఎత్తుకెళ్లే క్రమంలో షాప్ యజమానిని తుపాకీతో బెదిరించినట్లు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా తెలుస్తోంది. కాల్పులు జరిపిన ఘటనా స్థలంలో పోలీసులు తుపాకీ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనకు సంబంధించి సీసీ కెమెరాలు ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. నిందితులు రాజస్తాన్, ఉత్తరప్రదేశ్,హర్యానాకు చెందిన వారిగా పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది.గాయాలపాలైన ఇద్దరినీ నాగోల్ ఓప్రైవేటు ఆసుపత్రికిచికిత్స నిమిత్తం తరలించారు. కాగా, ఎస్‌ఓటీ,సిసిఎస్,స్పెషల్ బ్రాంచ్,పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఇంజినీరింగ్ కోర్సుల్లో మార్పుల కోసం కమిటీ
3లో

### 9 కొత్త మెడికల్ కాలేజీలకు 3897 పోస్టుల మంజూరు
7లో

### డిజిటల్ రూపీని ఆవిష్కరించిన ఆర్‌బిఐ
7లో

## మల్లారెడ్డి కేసును దర్యాప్తు చేయండి

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఐటి శాఖ లేఖ
### మంత్రి ఐటి సోదాల కేసులో మరో ట్విస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్1:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఐటీ సోదాల కేసులో మరో ట్విస్ట్ నెలకొంది. మల్లారెడ్డి ఇంట్లో, సంస్థలు,కాలేజీలపై ఐటీ రైడ్స్ కేసుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ లేఖ రాసింది. మల్లారెడ్డి ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని, ప్రధానంగా మెడికల్ సీట్లు, డొనేషన్ల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారని గుర్తించామని తెలిపింది. దీనిపై పూర్తి దర్యాప్తు చేయాలని,ఈడీని కోరింది. మనీలాండరింగ్ కోణంలోనూ ఇన్వెస్టిగేషన్ జరపాలని సూచించింది. ఈడీ విచారణ జరిగితే అవకతవకలకు సంబంధించిన మరిన్ని విషయాలు బయటపడే చాన్స్ ఉంటుందని పేర్కొంది. తాము ఇప్పటి వరకు నిర్వహించిన సోదాల్లో సేకరించిన ≫2

# ఆ ముగ్గురికి బెయిల్



### ఫాంహౌస్ కేసులో నిందితులకు ఊరట
### ప్రతి సోమవారం సిట్ ఎదుట హాజరు
### రామచంద్ర భారతిపై బంజారాహిల్స్‌లో రెండు కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్1:** సంచలనం సృష్టించిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఎర' కేసులో ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరైంది. ఈ కేసులో నిందితులైన రామచంద్ర భారతి,సింహయాజీ,నందకుమార్‌లకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.3లక్షల పూచీకత్తుతో పాటు ఇద్దరు ష్యూరిటీ సమర్పించాలని నిందితులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి సోమవారం సిట్ ఎదుట విచారణకు హాజరు కావాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులంతా పాస్‌పోర్టులను సిట్ అధికారులకు అప్పగించడంతో పాటు సాక్ష్యులను ప్రభావితం చేసేలా వ్యవహరించొద్దని షరతు విధించింది. ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న రామచంద్రభారతి,సోమయాజీ,నందకుమార్ 33 రోజులుగా చంచల్‌గూడ జైలుల్లో ఉన్నారు. ఈ క్రమంలోనే బెయిల్ మంజూరు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాలు తారుమారు చేసే అవకాశం ఉందని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు సుప్రీంకోర్టు ఉత్తర్వులను నిందితుల తరఫు న్యాయవాది హైకోర్టు ముందుంచారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు చెప్పారు. మరోవైపు రామచంద్ర భారతిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. నకిలీ ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు నకిలీ పాస్‌పోర్టు కలిగి ఉన్నారనే ఆరోపణలపై పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో ఈ కేసుల్లో ఆయన్ను బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసు కునే అవకాశం ఉంది. నందకుమార్‌పైనా బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఐదు కేసులు నమోదయ్యాయి.



ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా న్యూఢిల్లీలో గురువారం జరిగిన కార్యక్రమంలో కేంద్ర కుటుంబ సంక్షేమ సెక్రెటరీ గోపాలకృష్ణ తదితరులు

# ప్రశ్నించిన సిబిఐ

>> కమలాకర్,ఎంపీ వద్దిరాజు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు విచారణకు హాజరయ్యారు. శ్రీనివాసరావుతో ఉన్న సంబంధాలపై సిబిఐ అధికారులు ఆరా తీశారు. అతడితో ఏ విషయంలో చర్చలు జరిపారని ప్రశ్నించారు. అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చామని.. విచారణ అనంతరం మంత్రి గంగుల కమలాకర్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. తమని మళ్లీ విచారణకు రమ్మని సిబిఐ చెప్పలేదని స్పష్టం చేశారు. నకిలీ సిబిఐ అధికారి కేసులో సాక్షిగా పిలిచామన్నారు. శ్రీనివాసరావు ఫోన్‌లో నా నవంబర్ ఉందని చెప్పారు. విచారణకు ఒకరోజు ముందు మాత్రమే నోటీసులు ఇచ్చారు. సిబిఐ విచారణకు పూర్తిగా సహకరించామని, తాము చెప్పింది సిబిఐ అధికారులు రికార్డు చేసుకున్నారని తెలిపారు. మున్నూరుకాపుల సమావేశంలో శ్రీనివాసరావును కలిశామని, రెండుసార్లు మాత్రమే శ్రీనివాసరావును కలిశానని తెలిపారు.నిందితుడు శ్రీనివాసరావుతో మేం ఎలాంటి లావాదేవీలు చేయలేదని, నిందితుడు శ్రీనివాసరావును కూడా మా ముందుకు పిలిచారన్నారు. కేవలం కాపు సంఘం మీటింగ్‌లో మాత్రమే కలిశానని శ్రీనివాసరావు కూడా చెప్పారని తెలిపారు. మళ్లీ విచారణకు రావాలని సిబిఐ అధికారులు చెప్పలేదని మంత్రి తెలిపారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన మరో నలుగురు వ్యాపారవేత్తలు... యూనుస్‌గూడకు చెందిన మేలపాటి చెంచునాయుడు,సనత్‌నగర్‌కు చెందిన రవి,వెంకటేశ్వరరావు,మరో వ్యక్తికి సిబిఐ నోటీసులు జారీ చేసింది. నలుగురు వ్యాపారవేత్తలు శ్రీనివాస్‌కు డబ్బులు,ఆభరణాలు ఇచ్చినట్లు అధికారులు గుర్తించారు. దీంతో శుక్రవారం సిబిఐ విచారణకు హాజరు కావలంటూ నోటీసులు పంపారు. ఈ వ్యవహారమంతా వైజాగ్ నుంచే నడిపినట్లు సమాచారం. నకిలీ ఐపిఎస్ అధికారి శ్రీనివాసరావును తమిళనాడు భవన్‌లో 28వ తేదీన సిబిఐ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. నకిలీ ఐపిఎస్ శ్రీనివాసరావుపై సిబిఐ ఎఫ్ఐఆర్‌లో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఎఫ్ఐఆర్‌లో నమోదైన వివరాల ప్రకారం... సిబిఐ సీనియర్ ఆఫీసర్ అంటూ శ్రీనివాస్ మోసాలకు పాల్పడ్డాడు. సిబిఐ,ఈడీ కేసులను సెటిల్ చేస్తానని నమ్మ బలికి డబ్బు వసూలు చేయించాడు. ఢిల్లీలోని తమిళనాడు,మధ్యప్రదేశ్ భవన్‌లను అడ్డాగా చేసుకుని సెటిల్మెంట్లు చేయించాడు. ఐదు సంవత్సరాలుగా శ్రీనివాసరావు ఢిల్లీలో మకాం వేశాడు. తెలంగాణ,ఆంధ్ర,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల రాజకీయ నాయకులతో శ్రీనివాస్ టచ్‌లో ఉన్నాడు. ఢిల్లీలో పనులు చక్కబెట్టి కోట్ల రూపాయలు వసూలు చేశాడు. అతనిపై ఐపిసి 419,420 కింద కేసులు నమోదయ్యాయి. శ్రీనివాసరావు విశాఖ జిల్లా చిన్న వాల్తేర్ కిర్లంపూడికి చెందినవాడు కావడం గమనార్హం. అక్కడ వ్యాపారవేత్త పేరుతో మోసాలకు పాల్పడినట్లు సిబిఐ ధృవీకరించింది కూడా.

## మల్లారెడ్డి కేసును దర్యాప్తు చేయండి

>> ఆధారాలను కూడా ఈడీకి ఐటీ శాఖ పంపించింది. ఈ మేరకు తాము జరిపిన సోదాలకు సంబంధించిన పూర్తి నివేదికతో ఈడీకి ఐటీ శాఖ లేఖ రాసింది. మనీ లాండరింగ్‌కోణంలో ఈడీ దర్యాప్తు జరపాలనికోరింది. నవంబర్ నెల మూడోవారం లో రెండు రోజుల పాటు మంత్రి మల్లారెడ్డి ఇండ్లు,ఆఫీసులు,కాలేజీలతో పాటు ఆయన బంధువులు,సన్నిహితుల ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. భారీగా నగదుతో పాటు కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నవంబర్ 28న విచారణకు హాజరు కావాలని మంత్రి మల్లారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు,ఉద్యోగులకు నోటీసులు ఇచ్చారు. నవంబర్ 28న తొలిరోజు ఐటీవిచారణకు హాజరైన వారిలో మంత్రి మల్లారెడ్డి తమ్ముడు గోపాల్‌రెడ్డి, కుమారుడు భద్రారెడ్డి,అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంఎల్ఆర్ఐటీ కాలేజీ చైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి, మల్లారెడ్డి విద్యా సంస్థలకు చెందిన శివకుమార్‌రెడ్డి,నర్సింహారెడ్డి, త్రిశూల్‌రెడ్డి, మెడికల్ కాలేజీ డైరెక్టర్ రామస్వామిరెడ్డి తదితరులు ఉన్నారు. నవంబర్ 29న రెండో రోజు ఐటీ విచారణకు హాజరైన వారిలో ఎక్కువ మంది మంత్రి మల్లారెడ్డికి చెందిన మెడికల్,ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్స్, అకౌంటెంట్లే ఉన్నారు. మంత్రి మల్లారెడ్డి,ఆడిటర్ సీతారామయ్యను ఐటీ అధికారులు 4 గంటల పాటు విచారించారు. రెండో రోజు విచారణలో ఐటీ అధికారులు పలు కీలక విషయాలను రాబట్టినట్లు తెలిసింది. కాగా,ఒక్యాష్‌బ్యాక్ వ్యవహారంపైనే అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. అలాగే డ్యూటీలో ఉన్న అధికారులపై మంత్రి సీరియస్ కావడం, విధులకు ఆటంకం కలిగించడం తదితర విషయాల్లో మల్లారెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీజ్ చేసిన డబ్బు,డాక్యుమెంట్స్,బ్యాంక్ లాకర్లు వీటన్నింటికి సంబంధించి అధికారులు ఈడీకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో ఈడీ కూడా త్వరలో రంగంలోకి దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మల్లారెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు రూ.18.50 కోట్లు, 15 కిలోల బంగారు ఆభరణాలు సీజ్ చేశారు. ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మరికొన్ని బ్యాంక్ లాకర్లను ఐటీ అధికారులు ఓపెన్ చేయనున్నారు.

## ఏపిలో చంపేస్తున్న చలి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 1, ప్రభతవార్త:** ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చలి పులి తన ప్రతాపాన్ని చూపుతుంది. గడిచిన కొద్దిరోజుల అంతంత మాత్రంగా ఉన్న చలి గురువారం తన ప్రతాపాన్ని చూపింది. దీంతో సరిహద్దు ప్రాంతాల గిరిజనులు గజగజ వణికిపోతున్నారు. ముంచంగిపుట్టు మండలంలో రోజు రోజుకూ చలి తీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలం పనులు, ఇతర పనులు చేసుకునేందుకు ఉదయం,సాయంత్రం బయటకు వచ్చేందుకు సహసించలేకపోతున్నారు. ముంచంగిపుట్టులో గురువారం ఉదయం 7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:01/12/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 432573
2nd Prize Rs.7000/- 33545
3rd Prize Rs.3500/-
04506 13770 13968 14782 52058
62800 68406 89609 93717 99462
4th Prize Rs.200/-
0785 1139 2698 3420 3560 4612 5781
6212 6449 9022
5th Prize Rs.100/-
0186 0660 4462 4853 5023 6035 6107
6229 6448 8880
6th Prize Rs.50/-
0068 2393 3882 6130 6998 8155 9397
0264 2411 3919 6155 7029 8183 9437
0288 2866 3940 6236 7037 8311 9443
0464 2867 4058 6265 7191 8498 9673
0690 2878 4384 6301 7277 8559 9717
0966 2939 4458 6347 7595 8564 9785
1065 3036 4489 6381 7626 8580 9831
1166 3075 5004 6526 7684 8588 9877
1439 3190 5140 6538 7768 8646 9989
1802 3229 5161 6600 7862 8671 9993
1950 3247 5490 6646 7981 8903
2110 3345 5506 6674 8003 8946
2119 3431 5706 6754 8115 9010
2198 3505 5876 6819 8118 9135
2293 3679 5934 6841 8140 9137

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 746184
2nd Prize Rs.7000/- 53352
3rd Prize Rs.3500/-
08764 45244 54185 54965 59854
67845 72082 87146 94047 99563
4th Prize Rs.200/-
1612 1726 4827 5227 5229 5463 6100
6585 7220 8725
5th Prize Rs.100/-
0052 0283 0373 2154 2928 4030 7694
8914 9798 9932
6th Prize Rs.50/-
0076 1421 3304 4835 5731 7303 9176
0130 1466 3389 4870 5822 7487 9271
0137 1719 3449 4878 5849 7524 9334
0234 1782 3878 5046 5936 7530 9448
0288 2004 3956 5074 5940 7574 9472
0344 2117 4031 5189 5951 7629 9475
0526 2471 4044 5192 6125 7645 9485
0604 2547 4162 5279 6312 7870 9627
0611 2627 4205 5286 6361 8209 9674
0836 2675 4335 5293 6486 8256 9840
1018 2804 4359 5367 6677 8267
1104 2863 4451 5416 6758 8405
1235 2922 4626 5422 6812 8686
1241 3047 4692 5498 7033 8951
1357 3079 4784 5700 7073 9086

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:01/12/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 998461
2nd Prize Rs.7000/- 92258
3rd Prize Rs.3500/-
03304 03634 17529 31410 41887
48085 69870 83522 88861 92377
4th Prize Rs.200/-
4029 4915 5890 6115 6435 6529 6757
6761 9778 9822
5th Prize Rs.100/-
1472 3345 4206 4506 6096 7238 7360
7565 9568 9751
6th Prize Rs.50/-
0145 1708 3390 4720 5988 7419 8742
0196 1754 3397 4853 6104 7432 8936
0202 2004 3445 4905 6192 7454 8997
0224 2138 3619 4961 6242 7519 9182
0665 2162 3762 5099 6347 7534 9291
0734 2539 3770 5200 6402 7578 9430
0746 2637 3854 5202 6457 7612 9474
0938 2976 4055 5236 6622 7930 9678
0959 2994 4068 5265 6747 7944 9802
1167 3034 4130 5269 6775 8067 9996
1171 3039 4156 5293 6906 8192
1224 3097 4249 5547 7045 8208
1345 3130 4622 5584 7089 8351
1359 3183 4629 5761 7213 8540
1562 3341 4695 5936 7222 8560

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 292958
2nd Prize Rs.7000/- 42636
3rd Prize Rs.3500/-
00405 25438 34219 38729 39507
73047 76505 83167 90509 98650
4th Prize Rs.200/-
0236 0879 4600 5903 6298 6879 8639
8790 9319 9779
5th Prize Rs.100/-
0804 0813 1373 4531 5655 5938 6036
7061 7781 9933
6th Prize Rs.50/-
0004 1508 2906 4080 5210 6673 8409
0196 1543 2986 4164 5273 6765 8598
0238 1553 3060 4269 5335 6910 8634
0256 1624 3246 4307 5496 7096 8842
0285 1627 3309 4329 5552 7306 9047
0304 1650 3312 4348 5605 7389 9186
0430 1770 3344 4358 5707 7469 9267
0434 1923 3402 4541 6068 7488 9324
0817 2023 3588 4555 6083 7650 9572
0902 2141 3654 4620 6102 7779 9966
1012 2225 3756 4665 6182 7823
1019 2457 3782 4721 6209 8176
1287 2500 3802 4788 6226 8196
1289 2550 3918 4989 6296 8201
1507 2672 4057 5196 6559 8336

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:01/12/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 618429
2nd Prize Rs.7000/- 25501
3rd Prize Rs.3500/-
01827 08092 18984 24838 26039
45833 66504 70873 95009 96542
4th Prize Rs.200/-
0656 1822 3545 4810 5312 5547 5946
6420 7644 9933
5th Prize Rs.100/-
0098 2759 3036 3480 4143 5980 6457
7081 7411 8578
6th Prize Rs.50/-
0017 1403 3423 4401 6205 7820 9175
0019 1517 3454 4529 6223 7840 9238
0027 2065 3473 4609 6345 7909 9346
0573 2079 3583 4614 6412 7944 9367
0801 2121 3711 5205 6662 8122 9371
0833 2148 3780 5282 6785 8242 9615
0869 2223 3806 5288 6801 8393 9700
0890 2557 3807 5346 7038 8544 9750
0956 2581 3887 5511 7265 8555 9824
0978 2613 3919 5525 7363 8738 9973
1007 2752 3948 5542 7526 8743
1016 2762 3957 5754 7629 8884
1086 2881 4021 6030 7646 9005
1231 3198 4134 6137 7682 9054
1389 3415 4228 6139 7710 9158

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 153247
2nd Prize Rs.7000/- 86599
3rd Prize Rs.3500/-
04075 11592 27472 47322 59609
63080 68623 96577 97151 99886
4th Prize Rs.200/-
0953 2251 2457 2547 3355 5336 5696
6044 6888 9391
5th Prize Rs.100/-
0253 2669 2836 3145 3658 6023 6482
7804 9551 9811
6th Prize Rs.50/-
0039 1224 2462 3859 5276 6843 9440
0152 1528 2508 3918 5387 6885 9534
0283 1571 2689 4243 5426 7155 9583
0361 1681 2789 4356 5436 7263 9636
0369 1824 2814 4612 5532 7553 9647
0472 1902 2864 4757 5556 7561 9705
0497 1932 2871 4781 5647 7688 9782
0512 1996 3025 4815 6027 7727 9785
0564 2060 3103 4895 6046 7809 9885
0577 2064 3237 4927 6098 7891 9903
0789 2117 3376 4959 6173 8132
0830 2123 3475 4963 6389 8698
0989 2296 3550 5003 6394 8786
1063 2350 3742 5047 6623 9088
1192 2362 3794 5167 6810 9339

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:01/12/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 562819
2nd Prize Rs.7000/- 58264
3rd Prize Rs.3500/-
03330 03412 08797 27340 34942
45425 53486 68043 71157 85327
4th Prize Rs.200/-
0500 1459 4926 5538 6858 7138 7838
8113 8603 9118
5th Prize Rs.100/-
0861 1611 3736 3944 3948 4650 7716
8827 9438 9529
6th Prize Rs.50/-
0037 1641 2968 4709 6190 7864 8858
0100 1656 3273 4959 6272 7899 9041
0184 1910 3354 4984 6331 7929 9100
0242 2096 3426 5144 6395 8025 9145
0283 2145 3509 5186 6659 8196 9182
0325 2154 3551 5194 6708 8209 9287
0398 2241 3747 5397 6763 8255 9396
0463 2254 3918 5444 7080 8386 9627
0891 2315 4046 5448 7512 8395 9924
0916 2446 4082 5458 7594 8513 9969
1371 2472 4124 5610 7695 8546
1409 2516 4392 5625 7702 8697
1452 2870 4471 5720 7757 8715
1519 2898 4576 5926 7759 8805
1572 2940 4691 6055 7775 8824

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 723997
2nd Prize Rs.7000/- 59132
3rd Prize Rs.3500/-
06334 09679 31131 33261 42168
42965 52787 57200 73056 79230
4th Prize Rs.200/-
0123 3182 3209 3851 4043 4151 4845
6155 6682 7756
5th Prize Rs.100/-
0207 1086 2240 2267 2972 3648 6150
7211 8114 8302
6th Prize Rs.50/-
0248 1812 2831 4282 5811 6830 8667
0402 1876 2832 4395 5960 6921 8714
0547 2023 3254 4402 6010 7079 8863
0633 2095 3328 4453 6048 7220 8896
0684 2151 3331 4634 6057 7786 8923
0962 2241 3386 4684 6072 7913 8957
0971 2442 3459 4751 6135 7927 8973
1222 2501 3582 4841 6172 7933 9062
1232 2519 3610 4937 6358 7969 9307
1333 2533 3708 5060 6461 8220 9950
1557 2562 3844 5071 6529 8325
1606 2637 3885 5331 6532 8369
1746 2788 3924 5594 6552 8436
1747 2795 4004 5741 6556 8488
1775 2819 4170 5807 6818 8545

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:01/12/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 928724
2nd Prize Rs.7000/- 25782
3rd Prize Rs.3500/-
05886 14398 17220 40181 46615
49820 53131 72031 74005 89004
4th Prize Rs.200/-
0187 1273 2583 3489 4025 5454 6229
7065 8710 9997
5th Prize Rs.100/-
0323 1055 1840 4041 6677 7677 8223
8249 9228 9493
6th Prize Rs.50/-
0117 1649 3975 5425 6823 7974 9289
0194 1931 4014 5485 6857 8003 9508
0217 2081 4044 5513 6953 8046 9616
0362 2215 4182 5530 7015 8092 9708
0464 2371 4219 5739 7063 8179 9717
0507 2378 4257 5920 7064 8194 9836
0898 2617 4380 5946 7254 8390 9841
0906 2805 4389 6103 7312 8578 9890
1005 2978 5009 6134 7404 8800 9935
1093 3186 5075 6183 7462 8818 9995
1108 3278 5159 6332 7557 8909
1181 3287 5160 6334 7590 8921
1266 3610 5169 6384 7689 9006
1576 3616 5180 6735 7693 9050
1647 3637 5272 6766 7856 9096

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 236658
2nd Prize Rs.7000/- 52830
3rd Prize Rs.3500/-
05261 10153 13607 16447 25229
25687 33632 43120 53862 75293
4th Prize Rs.200/-
1534 1598 3759 3776 3837 4199 5415
6637 8607 8668
5th Prize Rs.100/-
1533 2848 3878 6701 7088 7187 7699
8170 8248 9780
6th Prize Rs.50/-
0103 1371 2619 4556 5889 7156 8973
0119 1623 2705 4645 5949 7254 8996
0191 1725 3022 4695 5950 7387 9009
0346 1845 3033 4752 6104 7475 9074
0641 1905 3124 4910 6238 7569 9094
0645 1997 3274 5039 6284 7580 9111
0743 2034 3400 5114 6345 7855 9126
0818 2148 3406 5119 6494 7967 9282
0890 2185 3465 5159 6512 8047 9396
0988 2260 3505 5301 6762 8124 9984
1015 2274 3640 5445 6787 8154
1114 2372 3876 5529 6819 8345
1280 2382 4376 5538 6835 8571
1304 2460 4419 5642 6929 8888
1356 2476 4482 5860 7089 8930

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:01/12/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 237937
2nd Prize Rs.7000/- 48703
3rd Prize Rs.3500/-
15730 26236 26932 37134 48317
59460 61612 72525 83417 94327
4th Prize Rs.200/-
1754 2281 3685 4371 4452 6967 7521
9087 9268 9650
5th Prize Rs.100/-
0436 0512 2243 2554 3387 3599 5928
7823 8629 9915
6th Prize Rs.50/-
0008 1472 2918 5116 6258 7613 9051
0028 1518 2933 5192 6284 7645 9084
0188 1587 3254 5200 6295 7665 9103
0200 1597 3317 5258 6334 7687 9182
0206 1601 3322 5305 6335 7990 9325
0296 1695 3380 5412 6355 7997 9444
0396 1753 3969 5462 6506 8025 9489
0573 1959 4291 5527 6674 8065 9824
0583 2071 4502 5683 6773 8115 9964
0761 2079 4524 5802 6966 8136 9982
0785 2393 4719 5917 6986 8462
0868 2427 4793 6031 6996 8734
1000 2498 4846 6129 7049 8770
1211 2526 4922 6185 7067 8921
1231 2862 5031 6193 7300 8964

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 558974
2nd Prize Rs.7000/- 69231
3rd Prize Rs.3500/-
14245 14780 25297 36769 47619
58411 69900 71912 82456 93186
4th Prize Rs.200/-
2307 2548 3535 6743 6796 6836 7616
8427 9526 9627
5th Prize Rs.100/-
0661 1394 2385 3066 4162 6837 7221
8495 8986 9136
6th Prize Rs.50/-
0128 1385 3118 4114 5140 6213 9004
0140 1411 3134 4147 5273 6230 9068
0149 1441 3158 4171 5337 6366 9120
0389 1446 3178 4302 5434 6568 9168
0400 1679 3393 4345 5477 6925 9236
0471 1698 3408 4405 5609 6996 9261
0524 1871 3501 4423 5620 7256 9299
0541 2060 3553 4569 5662 7366 9415
0574 2151 3672 4633 5806 7432 9655
0666 2247 3683 4839 5887 7687 9868
0768 2319 3806 4840 5900 8047
0870 2501 3859 4865 6052 8075
0948 2846 3969 4886 6141 8421
0971 3096 3998 5061 6182 8484
1044 3103 4095 5062 6194 8729

# తొలిదశలో 59.24% పోలింగ్

>> సమాచారాన్ని కూడా జోడించాల్సి ఉందని ఎన్నికల సంఘం ప్రకటించింది. కొన్నిచోట్ల పోలింగ్ కొద్ది సేపునిలిచిపోయింది. ఇవిఎంలు మొరాయించడంతో కొన్నిచోట్ల, కొన్నిచోట్ల వివిపాట్‌లు పనిచేయకపోవడం వల్లకూడా పోలింగ్ కొంతసేపు ఆగింది. తిరిగి వాటిని కొత్తవాటితో మార్చడంతో పోలింగ్‌ను పునరుద్ధరించారు. తాపిజిల్లాలోనే అత్యధికంగా ఓటింగ్ జరిగింది. 72.32శాతంగా ఉంది. గిరిజనజనాభా అధికంగా ఉన్న ఈ జిల్లాలో రెండు అసెంబ్లీస్థానాలున్నాయి. వ్యారా, నిజార్‌స్థానాల్లో ఉన్నాయి. నర్మదాజిల్లాలో 68.09 శాతంతో రెండోస్థానంలో నిలిచింది. సౌరాష్ట్రప్రాంతంలోని భావ్‌నగర్‌లో అతితక్కువగా అంటే 51.34 శాతం నమోదు అయింది. నర్మదజిల్లాతోపాటు మరో నాలుగుజిల్లాల్లో 60శాతానికిపైగా పోలింగ్ నమోదయినట్లు ఎన్నికలసంఘం ప్రకటించింది. నవ్‌సారిలో 65.91శాతం, దంగ్‌లో 64.84, వల్సాద్‌లో 62.46, గిర్‌సోమ్‌నాథ్‌లో 60.46శాతంచొప్పున నమోదయ్యాయి. ప్రధాన పార్టీల కార్యకర్తలమధ్య స్వల్పఘర్షణలుమినహా మొదటిదశ పోలింగ్‌ప్రశాంతంగాముగిసిందని చెప్పింది.జామ్‌నగర్‌జిల్లాలోని జంజోద్‌పూర్ తాలూకా ధ్రాఫా గ్రామంలో స్థానికులు నిరసన వ్యక్తంచేసారు. మహిళలకు పురుషులకు వేరువేరు పోలింగ్‌కేంద్రాలు ఎందుకు ఏర్పాటుచేయలేదని నిలదీసారు. బాయ్‌కాట్‌చేస్తామనిప్రకటించారు. గతంలో వేరువేరు కేంద్రాలున్నాయని గుర్తుచేసారు. ఇక జునాగఢ్‌లో కాంగ్రెస్‌నేత ఒకరు పోలింగ్‌కేంద్రంలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో ఘర్షణ జరిగింది. తనభుజాలపై గ్యాస్‌సిలిండర్‌ను పెట్టుకుని ద్రవ్యోల్బణానికి నిరసన ప్రకటిస్తూ పోలింగ్‌కేంద్రానికి వచ్చారు. ఇలాంటి నిరసనలు మరికొన్నిప్రాంతాల్లోనుజరిగాయి. 104 ఏళ్ల రమిజాభాయి అనేవృద్ధురాలు పోస్టల్ బ్యాలట్‌కాకుండా నేరుగా పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటువేసిందని ఎన్నికలసంఘం ప్రకటించింది. మొదటి మూడు గంటలపోలింగ్‌లో వివిధ కేంద్రాల్లో 33 బ్యాలట్‌మెషిన్లు, 29 కంట్రోల్ యూనిట్లు, 69 వివిపాట్‌లను మార్చినట్లు తెలిపింది. అన్నిజిల్లాల్లోను రిజర్వులో ఇవిఎంలు, కంట్రోల్‌యూనిట్లు, వివిపాట్‌లను ఉంచామన్నారు. ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే మార్చామన్నారు. మాజీ సిఎం విజయ్‌రూపాని, రాష్ట్ర బిజెపిచీఫ్ సిఆర్‌పాటిల్, రాజ్యసభ సభ్యుడుపరిమల్ నత్వాని, బిజెపి అభ్యర్థిజామ్‌నగర్‌నార్త్ రవిబాజడేజా, మాజీ విపక్షనేత పరేష్ ధనాని, రాష్ట్ర ఆమ్‌ద్మీపార్టీ అధ్యక్షుడు గోపాల్ ఇటాలియాలు పోలింగ్ ప్రారంభంలోనే తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. రెండోదశ పోలింగ్ డిసెంబరు ఐదోతేదీ జరుగుతుంది.

# జైల్లో పెడతారా! పెట్టుకోండి..

>> అంతకన్నా లేదన్నారు. నాపై కావొచ్చు, మంత్రులు,ఎమ్మెల్యేలపై ఈడీ,సిబిఐ కేసులు హీనమైన ఎత్తుగడ,దాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎటువంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. బిజెపి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తోందని,, మీడియాకు లీకులు ఇచ్చి నేతలకు ఉన్న మంచి పేరు చెడగొట్టాలని చూస్తే మాత్రం ప్రజలు తిప్పికొడతారనే విషయాన్ని గుర్తు పెటుకోవాలని ఆమె హెచ్చరించారు. ఆయా ఏజెన్సీలు వచ్చి అడిగితే తప్పకుండా జవాబు ఇస్తామని, అంతేకానీ మీడియాలో లీకులు ఇచ్చి నేతలకు ఉన్న మంచి పేరు చెడగొట్టాలని ప్రయత్నిస్తే మాత్రం ప్రజలు తిప్పికొడతారనే విషయాన్ని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ పంథాని మార్చుకోవాలని, ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు మనమేం చేస్తామో చెప్పుకొని గెలవాలి తప్ప, ఈడీ,సిబిఐలను ప్రయోగించి కాదన్నారు. అత్యంత చైతన్యవంతమైన ప్రజలు ఉన్న తెలంగాణలో మీకు అది సాధ్యపడదని,కాదు కూడదు అని జైల్లో పెడతామంటే పెట్టుకోండీ, ఏమౌతోంది... భయపడేదేముంది.ఏం చేస్తారు? ఎక్కువలో ఎక్కువ ఏం చేస్తారు... ఉరి ఎక్కిస్తరా?అని స్పష్టం చేశారు. ప్రజలు మావెంట ఉన్నంతకాలం... ప్రజల కోసం టిఆర్ఎస్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నంతకాలం ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ రాదని కవిత వ్యాఖ్యానించారు. కవిత ప్రెస్‌మీట్ నేపథ్యంలో ఆమె ఇంటి వద్దకు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు చేరుకున్నారు. కవితకు అనుకూలంగా బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుపై సిఎం కెసిఆర్ చేసిన ప్రకటన బిజెపిని గడగడలాడించిందని,దీన్ని జీర్ణించుకోలేకనే బిజెపి చౌకబారు రాజకీయాలకు తెరతీసిందని ఆమె విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్రను భగ్నం చేసి ప్రజల ముందు ఉంచామని,దీంతో కక్ష సాధింపులు పాల్పడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నిక జరిగినా ఒక సంవత్సరం ముందు మోదీ వచ్చేకన్నా ముందు ఈడీ వచ్చి వెళ్లడం గమనిస్తున్నామని చెప్పారు. ఇదేమీ కొత్త విషయం కాదని, గత కొన్నేళ్లుగా దేశ ప్రజలు ఈ పరిణామాలను గుర్తిస్తూనే ఉన్నారని అన్నారు. అత్యంత చైతన్యం కలిగిన తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి సాధ్యపడదని తేల్చి చెప్పారు.బిజెపి ఎన్ని చేసినా ప్రజలకు సేవ చేయడాన్ని విరమించబోమని బిజెపి వైఫల్యాలను ఎండగట్టడాన్ని ఆపబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రగతి పథంలో నడుస్తోందని.అలాంటి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి చేసిన కుట్రను ప్రజలు గమనించాలని తెలిపారు. ఆ కుట్రను ప్రజల ముందు ఉంచినందుకు తనపైనే కాకుండా తమ మంత్రులు,ఎమ్మెల్యేలపై ఈడీ,సిబిఐ ప్రయోగిస్తున్నారని తెలిపారు. తెలంగాణకు బిజెపి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. దర్యాప్తు సంస్థలకు తాము సహకరిస్తామని,భయపడబోమని ప్రకటించారు.


న్యూఢిల్లీలో గురువారం జి20పై జరిపిన సమావేశంలో విదేశాంగ మంత్రి జయశంకర్ తదితరులు

# 9168 సర్కారీ కొలువులు

>> వయోపరిమితి, వేతనం, విద్యార్హతలు తదితర పూర్తి వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో ఈ నెల 23 నుంచి పొందపర్చనున్నట్టు తెలిపారు. గ్రూప్-4 దరఖాస్తులను ఈ నెల 23 నుంచి జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. పరీక్షను ఏప్రిల్ లేదా మే నెలలో నిర్వహించనున్నట్టు కమిషన్ ప్రకటనలో పేర్కొంది. పరీక్షను ఆబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లోని 9168 గ్రూప్-4 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ గత శుక్రవారం(నవంబర్ 25)న జీవో ఎంఎస్ నంబర్ 175ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 9168 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. గ్రూప్-4లో భర్తీ చేయనున్న పోస్టులకు సంబంధించిన శాఖలు ఆయా పోస్టుల భర్తీ కోసం అవసరమైన పూర్తి వివరాల కోసం టీఎస్‌పీఎస్సీ వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులను కోరింది. వీటి కోసం కమిషన్ ఆయా శాఖల ఉన్నతాధికారులతో గత రెండు, మూడు రోజులుగా సమావేశాలను నిర్వహించింది. వివిధ శాఖల అధికారుల నుంచి తీసుకున్న వివరాల మేరకు గ్రూప్-4 ద్వారా రాష్ట్రంలో 9168 పోస్టులను భర్తీ చేయడానికి టీఎస్‌పీఎస్సీ గురువారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. గ్రూప్-4 ఉద్యోగాల్లో 6859 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 1862 వార్డ్ ఆఫీసర్ పోస్టులు,429 జూనియర్ అకౌంటెంట్ పోస్టులు, మరో 18 జూనియర్ ఆడిటర్ పోస్టులు ఉన్నాయి.

**ముందుగా గ్రూప్-4 నిర్వహిస్తే వచ్చే ఇబ్బంది..**

గ్రూప్-4 పోస్టులకు పరీక్ష నిర్వహించి.. నియామక ప్రక్రియ అనంతరం గ్రూప్-2 నోటిఫికేషన్‌ను జారీ చేస్తే.. గ్రూప్-4లో అప్పటికే ఎంపికై ఉద్యోగాల్లో నియమితులైన వారు.. గ్రూప్-2లో కూడా ఎంపికైతే వారు గ్రూప్-4 ఉద్యోగాలన్ని వదులుకొని గ్రూప్-2 ఉద్యోగంలో చేరుతారు. అప్పుడు వారు వదిలిపెట్టిన గ్రూప్-4పోస్టు ఖాళీగాఉంటుంది. దానిని భర్తీ చేయడానికి మరికొంతసమయంలో పట్టే అవకాశం ఉంటుంది. అలాకాకుండా ముందుగానే గ్రూప్-2నోటిఫికేషన్‌ను జారీచేసి..గ్రూప్-2 పోస్టుల భర్తీ చేపట్టిన తరువాత గ్రూప్-4 నోటిఫికేషన్ ఇస్తే.. ఇబ్బందులు రావని నిపుణులు, నిరుద్యోగులు అభిప్రాయ పడుతున్నారు.

# భవిష్యత్తూ ఇక్కడే

>> మాకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే దాడుల చేస్తున్నారన్నారు. కెసిఆర్ పతనం మొదైలందని, కెసిఆర్ సర్వేలో మా పార్టీకి ఆదరణ పెరిగింది కాబట్టే ఈ దాడులు చేస్తున్నారన్నారు. నన్ను అరెస్టు చేయడానికి కెసిఆర్ ముందే ప్లాన్ చేశారన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య పుట్టించింది పోలీసులు, టిఆర్ఎస్ గుండాలే అన్నారు. టిఆర్ఎస్ గుండాల దాడులను కెసిఆర్‌కు చూపేందుకు ప్రగతిభవన్ వెళ్లామన్నారు. కెసిఆర్ ఇంటికి చేరుకోకముందే పోలీసులు ఓవరాక్షన్ చేసి అడ్డుకున్నారు. మేము ఒకలైన్‌లో వెళ్తున్నా, పోలీసులు తమ వాహనాలను అడ్డుపెట్టి ట్రాఫిక్ సమస్య పుట్టించారు. వాహనంలో ఉండగానే ఒక మహిళా అని చూడకుండా క్రేన్ సాయంతో మమ్మల్ని తీసుకుని వెళ్లారన్నారు. ట్రాఫిక్ అంతరాయం పేరుతో తనను అరెస్టు చేసి రిమాండ్‌కు అడగటం ఏమిటని అని ప్రశ్నించారు. తెలంగాణలో సాగుతుంది ప్రజాస్వామ్య పాలన కాదు, దొరల పాలన అన్నారు. నన్ను బిజెపి కోవర్టు అని నిందిస్తారా? ఇక్కడి అవినీతిపై సిబిఐకి లేఖ రాస్తా అని పేర్కొన్నారు.

సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలలో ఒక్కటి అమలు కాలేదన్నారు. దళితుడు ముఖ్యమంత్రి కాలేదు, రుణామాఫీ అమలు కాలేదు, దళితులకు మూడు ఎకరాలు భూమి ఇవ్వలేదు, కెజి టూ పిజి నిర్బంధ విద్య పత్తాలేదు అన్నారు. పాదయాత్రంలో కెసిఆర్ మోసాలను నిలదీస్తుంటే ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తుంటే కెసిఆర్ ఓర్వడం లేదన్నారు. కెసిఆర్ అవినీతిపై మాట్లాడితే ఎమ్మెల్యేల అక్రమాలపై మాట్లాడితే దాడులా అంటూ ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేరులో వేల కోట్లు దోచుకుంటున్నారని, బిడ్డ కవిత లిక్కర్ స్కాంలో దోచుకుంటున్నారని అన్నారు. మేము ఎవరు వదిలిన బాణం కాదని, ఏ పార్టీతో సంబంధం లేదని, ఇతర ఏ పార్టీలో చేరినా నా ప్రయాణం సులువుగా ఉండేదికాదన్నారు. రాజశేఖరరెడ్డి, వైఎస్సార్‌టిపికి ఉన్నది ఒకే లక్ష్యం, రాష్ట్రంలో వైఎస్సార్ సంక్షేమ పాలనం తీసుకురావడం అన్నారు. లిక్కర్ స్కామ్ మాత్రమే కాదు, కెసిఆర్ ఫ్యామిలీ చేసిన ప్రతి స్కాంపై విచారణ జరగాలని ఆమె డిమాండ్ చేశారు. అవినీతిని ప్రశ్నిస్తే రెచ్చగొట్టడం అవుతుందా? ఏమీ లేని మీకు రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి? ఎలా సంపాదించారో ప్రజలకు చెబితే ప్రజలు కూడా సంపాదించుకుంటారు కదా?అని ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకునే ధైర్యం లేదు. ఆంధ్రవాళ్లని మాట్లాడుతున్నారు. కెటిఆర్ భార్య ఆంధ్రా కాదా? ఆమె ఎక్కడి నుంచి వచ్చారు. ఆమెను విడాకులు తీసుకోమని చెబుతున్నామా? ఆయన భార్యను గౌరవించినప్పుడు నన్ను కూడా గౌరవించాలి. నేను ఇక్కడే పెరిగాను. ఇక్కడే చదువుకున్నాను. ఇక్కడే పెళ్లి చేసుకున్నాను. ఇక్కడే బిడ్డకు జన్మనిచ్చాను. నా గతం ఇక్కడే. భవిష్యత్తూ ఇక్కడే, నా గడ్డకు సేవ చేస్తానని చెప్పారు. ఆడపిల్ల పుట్టగానే ఆడ... పిల్ల అంటారు. అర్థం కావడం లేదా? అని ప్రశ్నించారు.

నన్ను అరెస్ట్ చేస్తే పాదయాత్ర ఆగిపోతుందని అనుకున్నారు. దాడులు తప్పవని బెదిరిస్తున్నారు. మునుగోడు,హుజురాబాద్‌లో ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ ఎంత ఖర్చు చేసిందో విచారణ జరగాలి. ఈ విషయంలో టిఆర్ఎస్‌కు చెందిన ప్రతి మంత్రి, ఎమ్మెల్యేను విచారించాలని డిమాండ్ చేశారు. నా పాదయాత్ర శుక్రవారం నుంచి మొదలవుతుందని, మాపై దాడులు చేసేందుకు టిఆర్ఎస్ కార్యకర్తలు సంసిద్ధులయ్యారని పేర్కొన్నారు. నాకు,నా మనుషులకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కెసిఆర్‌దేనని, శాంతిభద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

## వారం - వర్జ్యం

**2-12-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
నవమి ఉ.09-30; పూర్వాభాద్ర ఉ.09-29
వర్జ్యం సా.06-46 ల 08-18
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృషభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు, ఓర్పుతో ఉండండి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కర్కాటకం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**సింహం:** పోటీ పరీక్షల్లో విజయం. అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. కుటుంబ వివాదాలు తీరుతాయి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**వృశ్చికం:** దేవాలయాలు సందర్శిస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. చోర భయం పొంచి వుంది, జాగ్రత్త.

**మకరం:** వివాదాలకు దూరంగా వుండండి. స్త్రీలకు శుభ యోగం. ప్రయాణ సూచన.

**కుంభం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# చేపట్టిన భారత్

>> ఎరువులపరంగా ఎదురవుతున్న సమస్యలను ఈ వేదికపై చర్చించే అవకాశం లభించిందన్నారు. సుస్థిర అభివృద్ధి, వాతావరణ కార్యాచరణ, పర్యావరణ పరిస్థితుల ఈవేదికపై చర్చకు రాకపోవచ్చని అంచనా. అందకుమించిన కీలక అంశాలు ఈ వేదికపై చర్చించేందుకు నిర్ణయించారు. ఢిల్లీలోజరిగిన ఒక వర్సిటీ కనెక్ట్ కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ జి20 అధ్యక్షబాధ్యతలుచేపట్టడం ఒక సంక్లిష్టసమయంలో అంతర్జాతీయ వ్యవహారాలను పర్యవేక్షించే అరుదైన అనుభవం దక్కిందన్నారు. పర్యావరణ జీవనశైలిపై ఎక్కువ ఫోకస్ ఉంటుందని,వాతావరణ సహిత అభివృద్ధితోపాటు వ్యక్తిగత జీవన శైలి, జాతీయ స్థాయిలో సుస్థిర అభివృద్ధి వంటివి ఉంటాయని ఆయన అన్నారు. భారత్ జి20 అధ్యక్షస్థానం ఆసాంతం సంప్రదింపులు, సమిష్టితత్వం,నిర్ణయాత్మకంగాను ఉంటుందని జైశంకర్ వివరించారు. భారత్ జి20 సంచాలకులు సమన్వయకులు హర్ష్‌వర్ధన్ ష్రింగ్లామాట్లాడుతూ భారతీయులకు జి20 అధ్యక్షత లభించే అరుదైన అవకాశం లభించిందన్నారు. భారత్ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం, విభిన్న జాతుల జీవనశైలి, పర్యాటకరంగం, అభివృద్ధి చెందుతున్న తీరును ప్రపంచదేశాలకు చాటిచెప్పే అవకాశం కలిగిందన్నారు. జి20 షేర్పా అమితాబ్‌కాంత్‌మాట్లాడుతూ జి20 సదస్సు పరంగా ప్రధాన ఇనరేంద్రమోడీ ప్రపంచ సదస్సుకు అజెండాను నిర్ణయిస్తారన్నారు. ప్రపంచజిడిపిలో 85శాతం జి20 దేశాల్లోనే ఉందని, ప్రపంచజనాభాలో మూడింట రెండొంతులమంది జి20 దేశాల్లోనే ఉన్నందున ఎంతో అరైదన అవకాశం భారత్‌కు దక్కిందన్నారు. ప్రధాని నాయకత్వంలో జి20 కార్యాచరణ హితమైన సమ్మిళిత, సంస్కరణల వేదికగాను, భవిష్యత్తుకు దిక్సూచిగాను మారుతుందన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి సందడి

- 20 రోజుల్లో 5 లక్షల వివాహాలు
- మొత్తం ఖర్చు రూ.50 వేల కోట్లుపైనే!

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పెళ్లి సందడి మొదలైంది. మూఢాల కారణంగా గత మూడు నెలలుగా వివాహాలు వంటి శుభ కార్యా లయు చెక్ పడింది. తాజాగా డిసెంబరు నెల 2వ తేదీ నుండి 21వ తేదీ వరకూ దివ్యమైన ముహూర్తాలు ఉన్నాయి. సాధారణంగా కార్తీక మాసం, మార్గశిర మాసంలో ఎక్కువగా పెళ్లిళ్లు జరుగుతాయి. కానీ మూఢాల కారణంగా మాఘ మాసంలో పెళ్లిళ్లు జరుపుతున్నారు. మళ్లీ ఫిబ్రవరి నెల వరకూ మంచి ముహూర్తాలు లేకపోవడంతో డిసెంబరు నెలలోనే పెళ్లిళ్లు జరపాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెలలో ఉగాది తర్వాత చైత్ర మాసంలో మళ్లీ మూఢం వస్తోంది. మే నెల వరకూ శుభ ముహూర్తాలు ఉండవు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో 20 రోజుల పాటు పెళ్లి బాజాలు జోరుగా మోగనున్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలోనే ఈ కాలంలో లక్ష వివాహాలు జరగనున్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం కలుపుకొంటే దాదాపు 5 లక్షల పెళ్లిళ్ల వరకూ జరగనున్నట్లు సమాచారం. ఇందుకుగాను సుమారు 50 వేల కోట్ల రూపాయల వరకూ వ్యయం అవుతుందని బిజినెస్ కాన్ఫడరేషన్ లెక్క కడుతోంది. ఇందులో 20 శాతం ఖర్చు పెళ్లి కొడుకు, పెళ్లి కూతురుకు అయితే, మిగిలిన 80 శాతం వ్యయం పెళ్లి నిర్వహణకే అవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ఈవెంట్లు, పురోహితులు, షామియానా సప్లయిర్స్, వంట మనుషులు, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కళ్యాణ మండపాలకు పెద్ద ఎత్తున డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే దాదాపు 85 శాతం కళ్యాణ మండపాలు ముందుగాన బుక్ అయిపోయినట్లు వాటి నిర్వాహకులు చెబుతున్నారు. గడచిన పదేళ్లలో కాన్సెప్ట్ మారడంతో హంగూ ఆర్భాటాలకు పెళ్లిళ్లు వేదికలు అవుతున్నాయి. దీంతో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల్లో పెళ్లి వేడుక కోసం ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు రంగంలోకి దిగాయి. మారిన ట్రెండ్ నేపథ్యంలో నిశ్చయ తాంబూలాలు, ప్రీవెడ్డింగ్, వీడియో షూట్లు, ఆర్భాటాలుగా మండపాలు కట్టడం, మెహందీ, సంగీత్, చుక్కలన్నీ వరుసకట్టి నేలమీదకు వచ్చినట్లుగా విద్యుత్ దీపాలు, డిజె మోతలు, దావత్‌లతో హడావుడి చేయడం ఒక ట్రెండ్‌గా మారింది. స్త్రీ పురుషులిద్దరూ వారి బంధు మిత్రులతో జరుపుకోవాల్సిన పెళ్లి ఇప్పుడు కార్పొరేట్ వ్యవహారంగా మారిపోవడం విశేషం. ఈ నేపథ్యంలోనే ఈ మధ్య పెద్ద పెద్ద పెళ్లిళ్లనీ ఫంక్షన్ హాళ్ల నుండి రిసార్ట్స్, స్టార్ హొటళ్లకు మారిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు వివాహాలు సామన్య కుటుంబాల్లో పెను భారంగా మారాయి.



## అవినీతిపరులను కేంద్రం వదిలిపెట్టే ప్రసక్తి లేదు

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** అవినీతి పరులను కేంద్ర ప్రభుత్వం వదిలి పెట్టే ప్రసక్తే లేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఒకన ప్రకటన విడుదల చేశారు. కల్వకుంట్ల కుటుంబం తాము చేసిన తప్పులు బయటపడుతాయనే ముందే బిజెపిపై ఎదురుదాడి ప్రారంభించిందన్నారు. ఢిల్లీలో లిక్కర్ స్కాం కేసులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత పేరు ఉండడంపై ఆమె స్పందించారు.

తాము చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, తెలంగాణ ప్రజల నుంచి సానుభూతి పొందడానికి కల్వకుంట్ల కుటుంబం బిజెపిపై బురదజల్లే ప్రయత్నిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులన్న విషయం బహుశా కల్వకుంట్ల కుటుంబం మరిచిపోయినట్లు ఉన్నారని డికె అరుణ ఎద్దేవా చేశారు. అసలు ఎటువంటి తప్పు చేయనప్పుడు ఈడి, సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థలు ఎన్ని వచ్చినా భయపడాల్సిన అవసరం ఏముందని డికె అరుణ టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళితే చేసిన అవినీతి వల్ల పోతుందని, అదేదో ప్రజల కోసం పోరాటం చేసి జైలుకి పోయేందుకు సిద్ధం అన్నట్లుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ధ్వజమెత్తారు.

తెలంగాణ ప్రభుత్వం
**తెలంగాణ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ మరియు ఫైర్ సర్వీసెస్-హైదరాబాద్**
**ఇ-టెండర్ ప్రకటన**
Rc.No.2308/S1/e-tender/PP/2022 తేది: 30.11.2022
పై శాఖకు, ఐటమ్‌ల సరఫరా నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఉత్పత్తిదారులు మరియు టెండర్ నిర్దిష్ట అధీకృత డీలర్ల నుండి పోర్టబుల్ పంప్స్ 500 LPM ఇ-టెండర్ కోరబడుతున్నది. కావలసిన పరిమాణం: 50 నం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 01.12.2022, బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 15.12.2022. ప్రీ క్వాలిఫికేషన్ మరియు టెక్నికల్ బిడ్ తెరుచు తేది, సమయం: 16.12.2022 ఉ.11.30 గం.వద్ద, సాండిల్ పరీక్ష తేదీ, సమయం: 17.12.2022 ఉ.11.30 గం.వద్ద, ప్రైస్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 20.12.2022 మ.11.30 గం.వద్ద, టెండర్ షెడ్యూల్ ప్రారంభ మరియు కాంట్రాక్ట్ నిబంధనలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ సైట్: న్యూడొమైన్ నేమ్ అనగా "eprocurement.telangana.gov.in" నుండి 'tender.telangana.gov.in' యొక్క సబ్ డొమైన్‌తో డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది: 15.12.2022 సా.17.00 గం.వద్ద.
DIPR.No.2500-DP/CL/Advt/1/2022-23, తేది: 01.12.2022 సం/- డైరెక్టర్ జనరల్

తెలంగాణ ప్రభుత్వం
**నాగారం మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా**
**ఆసక్తి వ్యక్తీకరణ (EOI)**
EOI No. EI/ ఫర్నీచర్/2022-23 తేది:01.12.2022
నాగారం మునిసిపాలిటీ కమిషనర్, పేరొందిన ఏజెన్సీ/సంస్థల నుండి దిగువ పేర్కొన్న వివరణల ప్రకారం అన్ని ఫిట్టింగ్‌లతో సహా కార్యాలయ ఫర్నీచర్ కొరకు సరఫరా మరియు బట్వాడా నిమిత్తం ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి గల ఏజెన్సీ/సంస్థలు వారి ఆసక్తి వ్యక్తీకరణను సీల్డు కొటేషనులతో, ఫైనాన్షియల్ ఆఫర్ (యూనిట్ వేల రేట్)తో సహా కార్యాలయ ఫర్నీచర్ సరఫరా మరియు బట్వాడా కొరకు పంపించేవలసినదిగా కోరుతున్నారు మరియు అవసరమైన డాక్యుమెంట్స్‌ను 05.12.2022 మ.3.00గం.వరకు ఈ కార్యాలయానికి దాఖలు చేయవచ్చును. 05.12.2022 సా.5.00గం. బిడ్స్ తెరవబడును. వివరణలు : 1. సామగ్రి: లామినేట్‌తో పూర్తి చేయబడిన సాలిడ్ ఉడ్ మరియు ప్లైఉడ్‌తో తయారీ దీర్ఘచతురస్రాకారపు టేబిల్. 2. కొలతలు : పొడవు 1.5 మీ. వెడల్పు 0.75 ఎత్తు 0.75 మీ. 3. మందము : 20 ఎమ్ ఎమ్. 4. ఫ్యాబ్రిక్ మెష్ మరియు కుషన్‌తో ఫోల్డబుల్ కాని మరియు రొటేటబుల్ కానటువంటి ఫ్యాబ్రిక్ మెటల్ ప్రీమియం విజిటర్ చైర్. 5. కొలతలు : 57.5D x 57.5W x 99.5H. అన్ని కొలతలు సెంటీ మీటర్లలో. ఇంకా ఎక్కువ వివరాలకు బిడ్డర్ కమిషనర్/మునిసిపల్ ఇంజనీర్‌ను సంప్రదించవచ్చును. దరఖాస్తుదారులు రూ.1000/- (వెయ్యి రూపాయలు మాత్రమే) (నాన్ - రిఫండబుల్) డిమాండ్ డ్రాఫ్ట్ నాగారం మునిసిపాలిటీ కమిషనర్ పేరిట నాగారం వద్ద చెల్లింపునకు వీలుగా EOI డాక్యుమెంట్‌తో సహా దాఖలు చేయవలెను.
సం/-. కమిషనర్ తరఫున, నాగారం మునిసిపాలిటీ.
DIPR.No.9617-PP/CL/Advt/1/2022-23 తేదీ: 01.12.2022



శామీర్‌పేట సమీపంలోని అమీనా కళాశాల ప్రాంగణం పక్కన రక్షణశాఖకు చెందిన శిక్షణ హెలికాప్టర్ ల్యాండ్ అయిన దృశ్యం

## శామీర్‌పేట సమీపంలో దిగిన రక్షణ శాఖ శిక్షణ హెలికాప్టర్

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), డిసెంబరు 1, ప్రభాతవార్త:** రక్షణశాఖకు చెందిన శిక్షణ హెలికాప్టర్ శామీర్‌పేట సమీపంలోని అమీనా కళాశాల పక్కన ఖాళీ స్థలంలో ల్యాండ్ అయింది. ముందస్తుగా సాంకేతిక లోపంతో శిక్షణ హెలికాప్టర్ ల్యాండ్ అయిందా లేక ఇతర కారణాలు తెలియరాలేదు. ఎలాంటి సంఘటనలు మాత్రం చోటుచేసుకోలేదు. అయితే గురువారం మధ్యాహ్నం శిక్షణ హెలికాప్టర్ చక్కర్లు కొడుతూ ఆ కళాశాల చేరువ ఖాళీ స్థలంలో ల్యాండ్ అయినట్లు సమాచారం. అయితే హెలికాప్టర్ చక్కర్లు కొడుతూ ల్యాండ్ కావటంతో శబ్దం కిలోమీటర్ల దూరం వరకు వినపడినట్లు పరిసర ప్రాంతాల వారి నుంచి తెలిసింది. ఈ విషయం శామీర్‌పేట, బాబగూడ పరిసర గ్రామాల్లో చర్చనీయాంశంగ మారింది. హెలికాప్టర్ ల్యాండ్ అయిన ఈ విషయం సమాచారం అందుకున్న ఎయిర్‌పోర్టు సంబంధిత అధికారులు మరో హెలికాప్టర్‌లో విచ్చేసి ల్యాండ్ అయి, ముందుగా ల్యాండ్ అయిన హెలికాప్టర్‌ను పరిశీలించారు. ఆ తరువాత అరగంట తరువాత ఒకటి తరువాత, మరొకటి హెలికాప్టర్‌లు రెండు కూడ తిరిగి వెళ్లాయని స్థానికులు పలువురు పేర్కొన్నారు. మరమ్మతు పనులు చేసి తీసుకవెళ్లారా లేక ఏమి జరిగిందనేది తెలియదు. అయితే హెలికాప్టర్ ల్యాండ్ శబ్దం విని ఈ విషయం తెలుసుకుని గురుకుల కళాశాలల, పాఠశాలల విద్యార్థులు, పరిసర ప్రాంతాల పొలాల వారు కూడ ఆ స్థలానికి చేరుకుని చూడటం జరిగింది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు 16

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 16 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,105 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5867 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,20,218 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,941మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 10 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 53కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో7 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## లోడ్ ఫ్యాక్టర్‌లో సింగరేణి థర్మల్ ప్లాంట్ నంబర్ 1

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** లోడ్ ఫ్యాక్టర్‌లో దేశంలోనే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నెంబర్ 1గా నిలిచిందని ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. గత నెల నాటికి దేశంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కేంద్రాల కన్నా 90.86 శాతంగా అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)ను సాధించిందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది కూడా జాతీయ స్థాయిలో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అత్యుత్తమంగా 88.97 శాతం పీఎల్ఎఫ్‌తో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. 2016లో ప్రారంభమైన సింగరేణి థర్మల్ ప్లాంట్‌కు ఇప్పటికే నాలుగుసార్లు 100 శాతం పీఎల్ఎఫ్‌ను సాధించిందని వివరించారు. కాగా తెలంగాణ రాష్ట్ర అవసరాల కోసం ప్రారంభం నుండి ఇంత వరకూ 51547 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను అందించిందన్నారు.

## ఢిల్లీలో లిక్కర్ వ్యాపారం చేయాల్సిన అవసరం ఏమిటి?

### బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఇక్కడ దోపిడి సరిపోదు అన్నట్లుగా, ఢిల్లీకి పోయి లిక్కర్ స్కాం చేయాల్సిన అవసరం ఏమిటని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కామెంట్స్‌పై ఈటల రాజేందర్ స్పందించారు. ఇక్కడ ధరణి పేరుతో వేలాది ఎకరాల భూములను చరబట్టి, పేదల భూములను మాయం చేసి వేలకోట్ల రూపాయలు సంపాదించారన్నారు. మాలాంటి వారిని ఓడగొట్టడానికి ఆ డబ్బులు ఖర్చు చేయడం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలారా 2014 వరకు అటుకులు బుక్కి ఉపాసముండి ఉద్యమాలు నడిపినపార్టీ మాది అని కెసిఆర్ చెప్పేవారని, ఉద్యమసమయంలో ఉప ఎన్నికల్లో తీసుకునే దిక్కు తీసుకోండి, వేసుకునే దిక్కు వేసుకోండి అని చెప్పిన కెసిఆర్ 2014 తరువాత వేల కోట్ల రూపాయలు ఉప ఎన్నికలలో ఖర్చు పెట్టి ఓట్లను కొనుక్కునే స్థాయికి ఎలా వచ్చారని ప్రశ్నించారు. ఏ పార్టీకి కూడా సొంత హెలికాప్టర్లు, విమానాలు లేవు, విమానాలు కొంటున్నామని చెప్పిన వ్యక్తి ఎవరు? హెలికాప్టర్లు పెట్టుకుని తిరుగుతా అని చెప్పిన వ్యక్తి ఎవరు అన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నప్పుడు వేల కోట్ల రూపాయలు పంపించి తెలంగాణ ప్రజల సొమ్మును దారదత్తం చేస్తుందరి ఎవరి ప్రశ్నించారు. తనపార్టీ అకౌంట్‌లో అతి తక్కువ కాలంలోనే రూ.870 కోట్ల రూపాయలు వైట్ మనీ ఉందని చెప్పించి కెసిఆర్ కాదా అంటూ ప్రశ్నించారు. ఉపాసం ఉన్న పార్టీ, అటుకులు బుక్కిన పార్టీకి ఎనిమిది సంవత్సరాల కాలంలోనే వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో తెలంగాణప్రజలు ఆలోచన చేయాలన్నారు.

## ఇంజనీరింగ్ కోర్సుల్లో మార్పుల కోసం కమిటీ

**ఏఐసిటిఇ మార్గదర్శకాల మేరకు కమిటీ నివేదిక**

**ముగ్గురు సభ్యులతో కమిటీ**

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) కొన్ని ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి మార్పులను చేసింది. ఇప్పటి వరకు కొన్ని ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి ఇంటర్మీడియట్ స్థాయిలో తప్పనిసరిగా కొన్ని సబ్జెక్టులను చదవాల్సి ఉంటుంది. అలా ఇంటర్మీడియట్ స్థాయిలో చదివి ఉంటేనే వారికి ఆయా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతిస్తున్నారు. కానీ ఇప్పుడు తప్పనిసరి అనసరమైన సబ్జెక్టులే కాకుండా అదనంగా ఇతర సబ్జెక్టులు చదివిన వారికి కూడా ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి అవకాశం కల్పించింది. జాతీయ విద్యా విధానం- 2020లో రూపొందించిన మార్గదర్శకాల మేరకు ఏఐసీటీఈ ఈ మార్పులను చేసింది. ఏఐసీటీఈ రూపొందించిన మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలోనూ కొన్ని ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి ఎటువంటి అవకాశాలు ఉంటాయి.. ఏ ఏ సబ్జెక్టులు చేసిన వారు ఆయా కోర్సుల్లో చేరడానికి అర్హులో చెప్పడం కోసం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఒక కమిటీని నియమించింది. ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం, జేఎన్‌టీయూ రెక్టార్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ సుధీర్ కుమార్‌తో కమిటీని ఏర్పాటు చేశారు. కొత్త నిబంధనల ప్రకారం అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో ఇప్పటి వరకు ఫిజిక్స్, కెమిస్ట్రి సబ్జెక్టులు ఇంటర్‌లో తప్పనిసరిగా ఉండాలని ఉందని.. వాటితోపాటు మ్యాథ్స్, బయాలజీ, బయోటెక్నాలజీ ఉన్న వారు కూడా అర్హులేనని పేర్కొంది. ఆర్కిటెక్చర్‌లో ఏఐసీటీఈ సూచించిన 14 సబ్జెక్టులైన ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయాలజీ, ఇన్ఫర్మేషన్ ప్రాక్టీసెస్, బయోటెక్నాలజీ, టెక్నికల్ ఒకేషనల్ సబ్జెక్టు, అగ్రికల్చర్, ఇంజనీరింగ్ గ్రాఫిక్స్, బిజినెస్ స్టడీస్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి సబ్జెక్టుల్లో ఏదో ఒకటి ఉన్న ఆర్కిటెక్చర్ కోర్సులో చేరడానికి అవకాశం కల్పించారు. ప్లానింగ్‌లో ప్రస్తుతం గణితం తప్పనిసరిగా ఉన్నదని.. ఇప్పుడు 14 సబ్జెక్టుల్లో ఏదో ఒకటి ఉన్నా.. ప్లానింగ్ కోర్సులో చేరవచ్చు. బయోటెక్నాలజీ ఇంజనీరింగ్, ఫార్మాసూటికల్ ఇంజనీరింగ్‌లో ఇప్పటి వరకు ఫిజిక్స్, కెమిస్ట్రీ తప్పనిసరి ఇప్పుడు 14 సబ్జెక్టుల్లో ఒకటి ఉన్నా చేరేడానికి అవకాశం ఇచ్చారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, కంప్యూ టర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్‌లో ప్రస్తుతం ఫిజిక్స్, మ్యాథ్స్ తప్పనిసరి ఇకపై 14 సబ్జెక్టుల్లో ఏదో ఒకటి ఇంటర్‌స్థాయిలో చదివి ఉన్నా వారు కూడా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మరియు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో చేరడానికి అర్హులేనని ఏఐసీటీఈ పేర్కొంది.

ఫుడ్ ఇంజనీరింగ్, లెదర్ టెక్నాలజీ కోర్సుల్లో చేరడానికి కెమిస్ట్రీ తప్పనిసరిగా ఉండగా.. ఇప్పుడు 14 సబ్జెక్టుల్లో ఏది ఉన్నా ఆయా కోర్సుల్లో చేరడానికి అవకాశం కల్పించారు. ప్యాకేజింగ్ టెక్నాలజీ, ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సుల్లో చేరడానికి 14 సబ్జెక్టుల్లో ఏదో ఒకటి ఉన్నా చేరడానికి అవకాశమిచ్చారు.

## ఎస్ఎస్‌సి నియామక పరీక్షలకు గిరిజన శాఖ శిక్షణ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఎస్ఎస్‌సి నిర్వహించే పరీక్షలకు సిద్ధమయ్యే తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులకు అవసరమయ్యే శిక్షణను ఇవ్వనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను గురువారం ఆ శాఖ కమిషనర్ వెల్లడించారు. ఈ శిక్షణ 60 రోజుల పాటు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్టీలకు 75, ఎస్సీ 15, బిసిలకు 10 మంది చొప్పున 100 మంది అభ్యర్థులకు జనవరి 2వ తేదీ నుండి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.

శిక్షణ పొందగోరే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇందుకు ఈ నెల 2వ తేదీ నుండి 17వ తేదీ లోపుగా దరఖాస్తు చేయాలని సూచించారు. మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయలు దాటకూడదని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 8309494387 ఫోన్‌లో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు అన్ని పని దినాల్లో సంప్రదించాలని తెలిపారు.

**BAJAJ FINSERV**

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి


వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (13-12-22): PV97GOL3209630, 3247940, 3279858, 3177662, 3183263, 3260206, 3257489, 3272087, 3265425, 3247982, 3279699, 3179087, 3212739, 3290281; ఆర్మూర్ జిఎల్ (13-12-22): PB56GOL3265732, 3313939, 3215300, 3225628, 3295970, 3286916, 3287166, 3291398, 3233922, 3279651, 3240460, 3239845, 3257928, 3270856; బాన్సువాడ (13-12-22): P55MGOL3232342; భోధన్ (13-12-22): P90HGOL3258843, 3211037, 3254769, 3200694, 3196342, 3241226, 3210970, 3184651, 3297946, 3178342, 3242115, 3241377, 3177798, 3310804, 3183426, 3239807, 3179083; భూపాలపల్లి (13-12-22): PZ34GOL3225855, 3183209, 3177405, 3278681, 3264538, 3307610, 3253247; చౌటుప్పల్ (13-12-22): P56MGOL3221833, 3180585, 3194838, గద్వాల్ (14-12-22): P4J7GOL3246963, 3222157, 3271647, 3184083; గజ్వేల్ (14-12-22): P99CGOL3290732, 3297099, 3297959, 3227826, హాలియా (14-12-22): P96UGOL3240263, 3248962, హుస్నాబాద్ (14-12-22): P59MGOL3309146, 3239871, 3214894; జగిత్యాల (15-12-22): PU61GOL3296261, 3309771, 3278371, 3296208; జమ్మికుంట (15-12-22): P6V1GOL3188648, 3189603, 3185479, 3185160, 3286798; జనగాం (15-12-22): PZ29GOL3239751; కాగజ్‌నగర్ (15-12-22): P71MGOL3278081; కామరెడ్డి జిఎల్ (15-12-22): P86QGOL3188019, 3196319, 3172796, 3221477, 3227276, 3305205, 3246665, 3272636, 3246594, 3284466, 3228769, 3200862, 3215909, 3279082, 3258356, 3290790, 3241668, 3212361, 3227511, 3186493, 3172750, 3246624, 3258211, 3204138, 3241787, 3239707, 3280631; కరీంనగర్ (15-12-22): P565GOL3181387, 3200294, 3290687; ఖమ్మం (15-12-22): P546GOL3265041, 3220341, 3307963, 3278675, 3198373, 3307632; ఖమ్మం జిఎల్ (15-12-22): PB54GOL3177621, 3226538, 3189210, 3240509, 3303862, 3270331; కోరుట్ల (15-12-22): PV44GOL3252110, 3277897, 3173006; కొత్తగూడెం (16-12-22): P7B6GOL3246035, 3204945; మధిర (16-12-22): P6K8GOL3198148; మహబూబాద్ టీఎల్ (16-12-22): P89HGOL3178275; మహబూబ్‌నగర్ (16-12-22): P551GOL3242294; మంచిర్యాల (16-12-22): P544GOL3298613; మణుగూరు (16-12-22): P21QGOL3186591, 3253148; మెదక్ టిఎల్ (17-12-22): P92HGOL3287394, 3281241, 3302718; మిర్యాలగూడ (17-12-22): P7B7GOL3220731; నాగర్‌కర్నూల్ (17-12-22): P21DGOL3309106, 3225913, 3302186, 3212906, 3281420, 3284188; నల్గొండ (17-12-22): P558GOL3251384, 3220822, 3225438, 3280182, 3225633, 3217158; నర్సంపేట (17-12-22): P23DGOL3252371; నిర్మల్ (17-12-22): PU60GOL3184759, 3242142, 3259844, 3233118, 3302862, 3290321, 3281606, 3283908; నిజామాబాద్ (17-12-22): P561GOL3265175, 3278358, 3266907, 3280753, 3185930, 3301932, 3246302, 3310155, 3284048, 3240393, 3266430; నిజామాబాద్ జిఎల్ (17-12-22): PB94GOL3241516, 3199445, 3241911, 3184619, 3183103, 3271514, 3260471; పెద్దపల్లె (19-12-22): PZ33GOL3299253, 3190893, 3264836, 3205072, 3216800 రామగుండం (19-12-22): P6W4GOL3246821, 3204465, 3307996, 3212951, 3258137, 3278299; సదాశివపేట (19-12-22): P91HGOL3296186, 3313491, 3217973, 3203185; సహదేవనగర్ (19-12-22): P22DGOL3205662, 3285688, 3216743; సంగారెడ్డి (20-12-22): P4D3GOL3248556, 3247634, 3246082, 3203794, 3199504, 3246671, 3254777, 3186084, 3297377, 3248627, 3185993, 3183312, 3310182, 3272067, 3286226; సతుపల్లి (20-12-22): P94HGOL3315009, 3291729, 3251997, 3179485, 3252179, 3195536, 3249184, 3281208, 3188669, 3254778, 3183013, 3260312, 3264321, 3211004, 3260545, 3199239; శంషాబాద్ (20-12-22): PY30GOL3178570, 3296220, 3278141, 3280523, 3247290; వనపర్తి (21-12-22): PU55GOL3194859, 3210258, 3177549; వరంగల్ (21-12-22): P592GOL3253378, 3203679, 3215786, 3213156, 3257647, 3290124, 3203607, 3290073; వరంగల్ జిఎల్ (21-12-22): P04IGOL3302557, 3188578, 3303263, 3225932, 3270978, 3258004, 3233410, 3253194, 3253216, 3247810; వరంగల్ జిఎల్ రెండు (21-12-22): PB55GOL3222778, 3212275; యెల్లందు (21-12-22): P20QGOL3196219

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

## జిఎస్‌టి రాబడులు రూ.1.46 లక్షల కోట్లు

- గత యేడాది నవంబరు కంటే 11శాతం వృద్ధి



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** భారత్‌లో గడచిన నవంబరునెల జిఎస్‌టి రాబడులు 1,45,687 కోట్లకు వసూలయినట్లు ఆర్థికశాఖప్రకటించింది. గత ఏడాది నవంబరునెలతో పోలిస్తే 11శాతంపెరిగింది. అంతేకాకుండా అక్టోబరు నెల వసూళ్లతోపోలిస్తే నాలుగుశాతం తగ్గాయి. దిగుమతులపై విధించిన జిఎస్‌టి 20శాతం పెరిగితే దేశీయ లావాదేవీలు, సేవలరంగ దిగుమతుల్లో 8శాతంపెరిగినట్లు తేలింది. రాష్ట్రజిఎస్‌టి వసూళ్లపరంగా నవంబరులో 32,651 కోట్లవరకూ ఉన్నాయి. ఇక ఐజిఎస్‌టి పరంగాచూస్తే 77,103 కోట్లవరకూ రాబడులు వచ్చాయి. వీటిలో దిగుమతులపై సుంకాలరూపంలోనే 38,635కోట్లవరకూ ఉన్నాయి. జిఎస్‌టి పరిహారంసెస్‌రూపంలో 10,433 కోట్లవరకూ ఉంది. ఈ సుంకం దిగుమతులపై కూడా 817 కోట్లవరకూ వసూలయింది. అంతకుముందు అక్టోబరునెలలో సుంకాలవసూల్లు 10,505 కోట్లతోపోలిస్తే కొంతమేర తగ్గినట్లు తెలుస్తోంది. ఇక నవంబరు జిఎస్‌టి రాబడులు అక్టోబరు లావాదేవీల ఆధారంగాజరుగుతాయి. మూడునెలల కనిష్టానికి చేరాయి. పరోక్షపన్నులపరంగాచూస్తే 1.40 లక్షలకోట్ల మార్కును దాటాయి. ప్రభుత్వం 33,997 కోట్ల సిజిఎస్‌టి, 28,538 కోట్ల ఎస్‌జిఎస్‌టిలను ఐజిఎస్‌టికి రెగ్యులర్ సెటిల్‌మెంట్‌కింద కేటాయింపులుజరిపింది. సెటిల్‌మెంట్లతర్వాత కేంద్ర రాష్ట్రాల నికర రాబడులు నవంబరునెలలో 59,678 కోట్లు సిజిఎస్‌టి, 61,189 కోట్లు ఎస్‌జిఎస్‌టిగాను నిలిచింది. ఆర్థికమంత్రిత్వశాఖప్రకటనను చూస్తే గత వారంలోనే కేంద్రం జిఎస్‌టిపరిహారం కింద రాష్ట్రాలకు 17 వేల కోట్లు విడుదలచేసింది. ఆరురాష్ట్రాల్లో నవంబరు వసూళ్లు కొంతమేర తగ్గాయి. వాటిలో గుజరాత్; రాజస్థాన్, కేరళల్లో మైనస్‌రెండుశాతం, పంజాబ్‌లో మైనస్‌పదిశాతం, హిమాచల్‌ప్రదేశ్ 12శాతంతక్కువగాను, గోవాలో 14శాతం తగ్గినట్లు తేలింది. ఇక కేంద్రపాలితప్రాంతాలు చండీఘర్, అండమాన్ నికోబార్‌దీవులు, లక్షద్వీప్‌లలోకూడా రాబడుల్లో తగ్గాయి. వరుసగా మూడుశాతం, ఏడుశాతం, 79శాతం చొప్పున క్షీణించినట్లు ఆర్థికశాఖ వివరించింది. ఇక కేంద్ర ప్రభుత్వపరిధిలోని ప్రాంతాల్లోకూడా జిఎస్‌టి రాబడులు 14శాతం తగ్గాయి. వార్షికపద్ధతిలోచూస్తే ఛత్తీస్‌ఘర్ రాబడులు నిలకడగా ఉన్నాయి. తొమిదిరాష్ట్రాల్లో స్వల్ప వృద్ధికనిపించింది. దేశీయ లావాదేవీలద్వారా జాతీయ సగటు ఎనిమిదిశాతం వృద్ధి నమోదయింది. ఒడిశా, ఉత్తరాఖండ్; సిక్కిమ్ రాష్ట్రాలు ఈ కోవకు వస్తాయి. రాబడులు ఒకటిశాతంచొప్పున పెరిగాయి. మధ్యప్రదేశ్ మూడుశాతం, ఢిల్లీ, నాలుగు, పశ్చిమబెంగాల్ ఏడుశాతంచొప్పున పెరిగినట్లు తేలింది. అత్యంత ఎక్కువగా జిఎస్‌టి వసూళ్లలో వృద్ధి అరుణాచల్‌ప్రదేశ్‌లో 55శాతం, మణిపూర్‌లో 42, బీహార్‌లో 28 శాతంచొప్పునపెరిగాయి. ఇక పారిశ్రామిక రాష్ట్రాలు అయిన గుజరాత్‌మినహాయిస్తే మహారాష్ట్రలో 16శాతం, కర్ణాటక, హర్యానా 13శాతంచొప్పునపెరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో 14.6శాతం, తమిళనాడులో 10శాతంచొప్పున పెరిగి రెండంకెల వృద్ధిని నమోదుచేసాయి.

వార్త

మౌనంగా భరించడం కంటే పోరాడి ఓడటం మేలు.

–ఆర్థర్ హ్రోక్లో

# మాటలతో ధరలు తగ్గవు!

అదుపు ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ ఎవరు అధికారంలోకి వచ్చినా చెప్పే మాటలే చెబుతున్నారు తప్ప ఆచరణలో మాత్రం చేయలేకపోతున్నారు. స్వరం మారుతున్నదే తప్పపాట మాత్రం పాతదే అన్నట్టుగా ఉంది ధరల నియంత్రణలో పాలకుల ధోరణి. ఏ పార్టీ అధికారంలో ఉన్నాధరల నియంత్రణలో మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి రావడంతోనే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒకరోజు ఉన్న ధర మరో రోజుఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఈ ధరలు కొండెక్కడానికి గల కారణాలు, కారకులు ఎవరో? ఎవరితో చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచుకుంటున్నారు. నిన్నమొన్నటివరకు టమోట ధరలు ఆకాశాన్నంటాయి. పంటలు వచ్చే సరికి ఇప్పుడుకిలో రెండురూపాయలకు పడిపోవడంతో కర్నూలు జిల్లాలో రైతులు క్వింటాళ్ల కొద్దీ టమోటాలను రోడ్లపై పోసి నిరసనలు తెలుపుతున్నారు. అలాగే ఉల్లి ధరలు కూడా అదే స్థాయిలో పడిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు దళారులు వ్యాపారులు కీలకపాత్ర వహిస్తున్నారన్న విషయం అధికారులతోసహా పాలకులందరికీ తెలిసిన విషయమే. రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి, వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీ లుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేక పోగా కొన్ని సందర్భాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. ఈ విషయం ఎన్నోసార్లు బయటపడింది. రైతులు ధర్నా లు నిర్వహించారు. అయినా ఏమాత్రం ఫలితం ఉండడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అంటూ వేదికలు ఎక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు, ఎవరు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతుల ప్రతినిధుల బదులు బంధుమిత్రులనో, లేక వారి తోకలుగా, బాకాలుగా ఉన్న రాజకీయ కార్య కర్తలను ఈ కమిటీల్లో నేతలు నియమిం చుకుంటున్నారు. ఇలా మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. పాలకుల దయాదాక్షిణ్యాలపై ఎన్నికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమే కాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. దీంతో రైతుల వద్ద నుంచి సరుకులు వచ్చినప్పుడు ధరలను నియంత్రిస్తున్నారు. అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి మార్కెట్లోకి చొప్పించి రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తు న్నారు. రైతుల పేరుతోనే గ్రామాల్లో సరు కును నిల్వ చేసుకొని కృత్రిమ కొరతను సృష్టించి ధరలను పెంచుకొని మార్కెట్లోకి దించుతున్నారు. ఈ భాగోతం అంతా బహిరంగంగా జరుగుతున్నా లక్షలాదిమంది రైతులు అల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలతో సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారం చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజం. అలా వారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం. కానీ నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణ ప్రజాధనాన్ని తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? కేవలం అధికార యంత్రాంగం, అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత, ఆశ్రిత పక్షపాతం కారణంగానే ఈ పరిస్థితి దాపురిస్తుందనే వాదనలను కొట్టివేయలేం. గతంలో ఇలాంటి పరిస్థితే వస్తే అప్పటి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో ఒక్కసారి రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహించారు. కోట్లాది రూపాయల విలువైన అక్రమ నిల్వలను స్వాధీనం చేసు కున్నారు. అవన్నీ మార్కె ట్లోకి రావడంతో ధరలు ఒక్క సారిగా దిగివచ్చాయి. ఏది ఏమైనా అదుపులేకుండా పెరి గిపోతున్న ధరలు జనజీవ నాన్ని అతలాకుతలం చేస్తు న్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారి గురించి చింతలేదు కానీ రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయ వర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారం నడపలేని పరిస్థితులు దాపురించాయి. రానురాను ఆ వర్గాల్లో అసంతృప్తి పెరుగుతున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరవాలి. ధరల నియంత్రణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా ఉద్యోగులకు జీతభత్యాలు ఏ రీతిలో పెంచినా ఆశించిన ఫలితాలు రాకపోగా పేదరికం మరింత పెరుగుతుంది.

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమయిన విమర్శ అవుతుంది.



చార్లెస్ బక్స్‌టన్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వందనగరాల్లో ఢిల్లీ, పూణె, అహ్మదాబాద్‌తోసహా అయిదు నగరాలుస్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూట గట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి. ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతు చిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయనవ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా, ప్రజల ఉసురు తీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి. పరిశ్రమలు కాలుష్యాన్ని బయటికి వదలకుండా ఈటిపిలను ఏర్పాటుచేసుకోవాలన్న నిబంధనలున్నా ఎక్కడా అమలు కావడంలేదు. రసాయన పరిశ్రమలను ఎక్కడ పెట్టాలనే నిబంధనలు గాలికి వదిలేయడంతో ప్రాణాంతకమైన పరిశ్రమలు ఎక్కడపడితేఅక్కడమనుషులప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రైతులకు న్యాయం జరగాలి!

కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చిన ఇప్పటం రైతులకు కోర్టు జరిమానా విధించిన నేపథ్యంలో సామాన్యుని ధర్మ సందేహాలు నివృతి కావాలి! అసలు ఆ గ్రామానికి 120 అడుగుల వెడల్పుగల రోడ్డు అవసరమా? అది ఎవరు నిర్ధారించారు? ఆ ప్రతిపాదిత రోడ్డుకు ఎంత ఖర్చు అవుతుంది? ఆ నిధులకు బడ్జెట్ ఉందా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అలాగే మరి ఇళ్లస్థలాలు కోల్పోయిన రైతులకు పరిహారం మాటేమిటి? కోర్టుసుమోటోగా ఈ అంశాలపై విచారణ చేసి పేద రైతులకు న్యాయం జరిగేలా చూడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## సైబర్ వల

ఈమధ్య కొందరు మోసగాళ్లు కేవైసి (నో యువర్ కస్టమర్) డిటేయిల్స్ ఆప్‌డేట్ చేసుకోవాలని లింకులు పంపిస్తూ, లేదంటే బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అవుతుందని భయపెడుతూ బురిడి కొట్టిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఆ లింకులు తెరచి తమ వివరాలు పొందుపరిచిన వెంటనే వారి ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి. ఆ మాయగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

## ఆత్మవిమర్శ చేసుకోవాలి

సుప్రీంకోర్టు ఆదేశాలకు అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి ఆదిమూలపు సురేష్ సెలవిచ్చారు. నిజమే. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టు ఆదేశాలను ధిక్కరించే హక్కు ఎవరికీ లేదు. మరి ఈ రోజు రాష్ట్రహైకోర్టు ఇచ్చినఆదేశాలను అమలు చేయక పోవడంతో రాష్ట్రప్రభుత్వంపై కోర్టుధిక్కరణ కేసులు నాలుగు వేలకు పైగా నమోదు అయ్యాయి. అలాగే పలు సందర్భాల్లో రాష్ట్ర పోలీసులు, ఇతర శాఖల అధికారులు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా తప్పుడు సెక్షన్లతో కేసులు నమోదు చేస్తూఅధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వైనాలు రోజూ పత్రికల్లో చూస్తున్నాం. తాజాగా సుప్రీంకోర్టు వివేకానందరెడ్డి హత్యకేసువిచారణ రాష్ట్రంలో సవ్యంగాజరగని పరిస్థితి ఉందని తెలంగాణ సి.బి.ఐకోర్టుకుబదిలీచేసింది. అంటే రాష్ట్రంలో పాలన నిష్పక్షపాతంగా జరగడంలేదన్నది సుప్రీంకోర్టుఆదేశాలతో మరోసారి స్పష్టమైనది. దీనిపై మంత్రి ఏమి వివరణ ఇవ్వగలరు?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కళకళలాడనున్న కల్యాణ మండపాలు

మూడు నెలల విరామం తర్వాత వివాహాలు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలకు ముహూర్తాలు రావడంతో ఊరూవాడసందడి మొదలైంది. కార్తీకమాసంలో మూఢాలు రావడంతో శుభకార్యాలు నిలిచిపోయాయి. డిసెంబర్‌లో మార్గశిరమాసం ప్రారంభం కావడంతో అన్నిప్రాంతాల్లో వివాహాశోభ సంతరించుకుంది. దీంతో రెండు తెలుగురాష్ట్రాల్లో లక్షలాదివివాహాలు జరగనున్నాయి. డిసెంబరు 12నుంచి 18 వరకు కల్యాణాలకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దివ్యమైన ముహూర్తాలు ఉండడంతో ఇప్పటికే ఊపందుకున్న వస్త్ర, బంగారు వ్యాపారానికి తోడు కళ్యాణ మండపాలు, పూజారులు, క్యాటరింగ్‌లు అద్దె వాహనాలు, ఫొటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లకు డిమాండ్ పెరిగింది. దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అతిథిగృహాలు నిర్మించాలి

ప్రతి మండల కేంద్రంలో అతిథిగృహాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషిచేయాలి. జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు మండల కేంద్రాలకు వస్తే వారు కాసేపు సేదతీరడానికి, విశ్రాంతితీసుకోవడానికి, అలాగే ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కలవడానికి తమ సమస్యలు విన్నవించుకోవడానికి ఈ అతిథిగృహాలు ఉపయోగపడతాయి. ప్రజలకు ఉపయోగపడే అతిథి గృహాల నిర్మాణం కోసం అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాలుష్యాన్ని అరికట్టడం సాధ్యమయ్యేనా?

**పర్యావరణ పరిరక్షణ ఒక మహోన్నతమైన బాధ్యతగా స్వీకరించాలి. ప్రజలకు అవగాహన కలిగించడం, నినాదాలతో హోరెత్తించడం వంటి ప్రచారాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వాలే కాలుష్యానికి కారణభూతమవుతున్న పరిశ్రమల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ వాడకంపై ప్రజలపై ఆంక్షలు విధించడం వలన ప్రయోజనం శూన్యం. ప్రభుత్వాలే ప్లాస్టిక్ తయారీ యూనిట్ల మూసివేతకు నడుంబిగించాలి. ఆచరణ లేని ఆర్భాటాలు, పొంతనలేని ప్రకటనల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఫలితం మాత్రం ఏమీ ఉండదు. ప్రభుత్వాల సంకల్పంతోనే కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం సుసాధ్యం కాగలదు.**



సుంకవల్లి సత్తిరాజు

మనం తినే తిండి, పీల్చే గాలి, తాగేనీరు, ఇలా ఒకటేమిటి సర్వత్రా కాలుష్యమే తాండవిస్తున్నది. కాలుష్య కారకాల మధ్య జీవిస్తూ తెలిసి తెలిసి అనారోగ్యాన్ని మన శరీరంలోకి ఆహ్వానిస్తున్నాం. కావలసిన వస్తువులను అంగడిలో కొనుక్కుని, తనవితీరా తిని ఆస్వాదించే రోజులు గతించాయి. అంగట్లో కాలుష్యాన్ని ఖరీదుపెట్టి మన ముంగిట్లో పెట్టుకుని ఆనందించే రోజులను ఆస్వాదించడం చూస్తున్నాం. మన చుట్టూ ఉన్న పరిసరాలు, నివసిస్తున్న వాతావరణం, మనం అనుభవిస్తున్న సుఖసౌఖ్యాల వెనుక కాలుష్య భూతం కోరలు చాపి మనల్ని మృత్యువు ఒడిలో చేర్చడానికి సంసిద్ధంగా ఉన్న విషయాన్ని గ్రహించలేకపోతున్నాం. సహజమైన జీవన పద్ధతులను త్యజించి, కృత్రిమ జీవన విధానంలో స్వర్గాన్ని అన్వేషిస్తున్నాం. భవిష్య తరాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాం. కాలుష్యాన్ని భరిస్తూనే కాలుష్యాన్ని, దాని వలన కలిగే దుష్పరిణామాలను నిరోధించడానికి, కనీసం కాలుష్య ప్రభావాన్ని కనీస స్థాయికి తగ్గించడానికి ప్రయత్నించకపోవడం కేవలం మానవ వైఫల్యమే. ప్రమాదాన్ని తెలిసి తెలిసి ఆహ్వానించడం దిగజారిన మానవ ఆలోచనలకు నిదర్శనం. 'ధరణికి గిరి భారమా, గిరికి తరువు భారమా?'అనే పాత సినిమా పాట నేటికీ జనం నోళ్లలో నానుతూనే ఉంది. ధరణిపై ఉన్న సకల జీవరాశులను, నిర్జీవ పదార్థాలను భూమి తన ఒడికి చేర్చుకుని ఈ అనంతమైన కాలవాహినిలో మనుగడ కొనసాగిస్తున్నది. అయితే ప్రకృతిలో పెరిగేకాలుష్యాన్ని మాత్రం భరించేశక్తి మాత్రం ఇక భూమికి లేదు. ఎన్నో జీవరాశులు కాలుష్యానికి బలైపోతూనే ఉన్నాయి. పెరిగిన జనాభా భూతలానికి బరువు కారాదు. మానవ అవసరాలు పర్యావరణానికి చేటు కారాదు. పెరుగుతున్న శాస్త్ర విజ్ఞానంమానవ మనుగడకు సోపానం కావాలి తప్ప కొండనాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. ప్రస్తుతం నాగరికత పెరిగింది. విజ్ఞానం వెల్లివిరిసింది. విజ్ఞానంతో పాటు స్వార్థచింతన పెరిగింది. స్వలాభాపేక్షతో స్వయం కృతాపరాధానికి పాల్పడి, ప్రకృతిని వికృతంగా మార్చే ప్రక్రియకు నాంది పలికిన ఫలితమే పెరిగిన కాలుష్యం. ప్రకృతి ప్రకోపం. కాలుష్యం మితిమీరి, జనజీవనాన్ని అధోగతిపాలు చేస్తున్నది. హాని కారకమైన పదార్థాలు పరిమితికి మించి పర్యావరణంలోకి ప్రవేశించే ప్రక్రియను స్థూలంగా కాలుష్యం అని నిర్వచించవచ్చు. కాలుష్యం అనేక రూపాల్లో మానవాళిని కబళిస్తున్నది. కాలుష్యం లేని చోటంటూ ధరాతలంలో మచ్చుకైనా కానరాదు. మనమంతా కాలుష్యానికి ఖరీదుకట్టి కొని తెచ్చుకుంటున్నాం. జలకాలుష్యం, వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం, కాంతి కాలుష్యం ఇత్యాది కాలుష్యాలన్నీ మానవ ఆయుఃప్రమాణాన్ని అమాంతం తగ్గించేస్తున్నాయి. ప్రకృతిని పరిహసించి, పర్యావరణాన్ని హరించి భూతలంపై జీవ సమతుల్యాన్ని దెబ్బతీసిన మానవుడు తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకోవడం విడ్డూరం. పారిశ్రామీకరణ ఫలాలు ఉపాధికి మార్గాలు. అదే సందర్భంలో పారిశ్రామిక కాలుష్యం పెరగడం అవాంఛనీయ పరిణామాలకు మూలం కావడం అవాంఛనీయం. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా ప్రగతి పథంలో దూసుకుపోతున్నది. దేశంలో జనాభా విపరీతంగా పెరిగింది. కాలుష్యం కూడా అదే నిష్పత్తిలో పెరుగుతున్నది. కాలుష్యాన్ని అరికట్టకపోతే సంభవించే పరిణామాలు ఊహాతీతం. పూర్వకాలంలో ఇప్పుడున్నజనాభా లేదు. జనసాంద్రత తక్కువగా ఉండేది. శాస్త్ర విజ్ఞానం పెరిగింది. వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. మరణాల సంఖ్య తగ్గింది. జనాభా విపరీతంగా పెరిగింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారోత్పత్తి జరగాలంటే వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు రావాలని శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు ఆలోచించాయి.



అందుకు తగ్గట్టుగానే అధిక దిగుబడుల కోసం ఎరువులు, రసాయనాలు కనిపెట్టబడ్డాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమలతోపాటుగా ప్రజలకుఉపాధి కల్పన కోసం అత్యంత వేగవంతంగా పారిశ్రామీకరణ జరిగింది. పారిశ్రామీకరణ వలన ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఇదే సందర్భంలో పరిశ్రమల వలన కాలుష్యం పెరిగింది. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు గాలికి వదిలేయడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతోమంది ప్రజలు మృత్యువాత పడుతున్నారు. 1984వ సంవత్సరం డిసెంబరు 2వ తేదీన భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ రసాయనిక సంస్థలో సంభవించిన ప్రమాదకరమైన 'మిక్ గ్యాస్ లీకేజీ వలన వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాదిమంది బాధితులుగా మిగిలిపోయారు. 'భోపాల్ ట్రాజెడీ, లేదా భోపాల్ ఇండస్ట్రియల్ డిజాస్టర్‌గా పిలవబడే ఈ మానవ తప్పిద పారిశ్రామిక విపత్తును గుర్తుచేస్తూ భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో ముందుండాలనే సంకల్పంతో భారత ప్రభుత్వం ప్రతీ యేటా జాతీయ కాలుష్య దినోత్సవం జరపాలని నిర్ణయించింది. కేవలం గ్యాస్ దుర్ఘటన మాత్రమే కాదు హానికారక పదార్థాలవలన కాలుష్యం పెరిగి ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్ననేపథ్యంలో కాలుష్యాన్ని అరికట్టవలసిన బాధ్యతను గుర్తుచేయడమే జాతీయ కాలుష్య దినోత్సవ ప్రధానోద్దేశ్యం. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యానికి గ్రీన్‌హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించాలి. క్లోరో ఫ్లోరో కార్బన్లు, హైడ్రో ఫ్లోరో కార్బన్లు కాలుష్యానికి కారకాలవుతున్నాయి. వాయుకాలుష్యం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది. బొగ్గు, సహజవాయువు, పెట్రోలియం మొదలైనవి హైడ్రోజన్, కార్బన్‌లతో కూడిన శిలాజ ఇంధనాలు. ఇవి తరిగిపోయే ఇంధన వనరులు. వీటివలన ఏర్పడే కాలుష్యాన్ని నివారించాలి. సౌరశక్తి వినియోగాన్ని పెంచాలి. అలాగే అణువ్యర్థాలను, రేడియో ధార్మికతను తగ్గించాలి. రేడియేషన్ అనేక జీవరాశుల అంతానికి నాందిపలికింది. జీవవైవిధ్య పరిరక్షణలో విఫలం కావడం, మానవ స్వార్థం వలన ఇతర జీవరాశులు అంతం కావడం, అడవులను నరకడం వలన వన్యప్రాణులు నశించడం, పచ్చదనాన్ని చంపేసి, ప్రకృతిని విచ్ఛిన్నం చేసి, పర్యావరణాన్ని కాలుష్యభరితం చేయడం క్షమార్హం కాదు. సమస్యలు ఎదురైనప్పుడల్లా ప్రపంచస్థాయి సంస్థలు, ప్రభుత్వాలు ఆయా సమస్యలపై ప్రజలను చైతన్యం చేయడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. సమస్యలను సృష్టించింది ప్రజలు కాదు. ముందూ వెనుకా ఆలోచించకుండా, రాబోయే పరిణామాలను లెక్క చేయకుండా నూతన ఆవిష్కరణల పేరుతో వ్యాపార దృక్పథంతో ప్రజలను ఆకర్షింపచేయడం, ఆధునికత్వం పేరుతో అడ్డమైన రసాయనిక ఉత్పత్తులను తయారు చేయడం, ఆహారపదార్థాలను, పాల ఉత్పత్తులను, పండ్లను ఆధునిక పద్ధతుల్లో హానికారక పదార్థాలతో మిళితం చేసి, ప్రజల ముంగిట్లోకి తీసుకురావడం వలన జరిగే అనర్థాలను ప్రభుత్వాలు ముందేగ్రహించి వాటికి అనుమతులు నిరాకరించాలి. ప్రజల్లో అవగాహన కలిగించడం కన్నా ప్రభుత్వాలే శీఘ్రగతిన స్పందించి అనర్థాలకు అడ్డుకట్ట వేయాలి. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నిలువరించాలి. వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసి, పునర్వినియోగం దిశగా చర్యలు చేపట్టాలి. వాయు, జల, శబ్దకాలుష్యాలతోపాటు ఇతర కాలుష్యాలను అరికట్టాలి. పచ్చదనం వైపు ప్రజలను ఆకర్షింపచేయాలి. మొక్కల పెంపకాన్ని నిత్యజీవితంలో ఒక భాగం చేయాలి. అప్పుడే కాలుష్యం అరికట్టడం సులభతరం అవుతుంది. అభివృద్ధి అంటే ఆకాశహర్మ్యాలు కాదు. ఆధునిక జీవనశైలి అసలే కాదు. ప్రజల పరిపూర్ణఆరోగ్యంతో, రసాయనాలు లేని ఆహారాన్ని తింటూ, పరిశుభ్రమైన తాగునీటితో, కాలుష్యం లేని వాతావరణంలో జీవించడమే నిజమైన అభివృద్ధి. కాలుష్యం ఏ రూపంలో ఉన్నా ప్రమాదమే. అందుచేత కాలుష్యరహితమైన భారతానికి నాంది పలకాలి. స్వచ్ఛభారత నిర్మాణానికి పునాదులు వేయాలి. ఈ ఆధునిక యుగంలో కూడా పెరిగిన కాలుష్యాన్ని అరికట్టలేకపోవడం మానవ తప్పిదం. ఇకనైనా ప్రజలు, ప్రభుత్వాలు యంత్రాంగాలు మేల్కొని భావితరాలకు కాలుష్యరహిత వాతావరణాన్ని కానుకగా అందివ్వాలి. పర్యావరణ పరిరక్షణ ఒక మహోన్నతమైన బాధ్యతగా స్వీకరించాలి. ప్రజలకు అవగాహన కలిగించడం, నినాదాలతో హోరెత్తించడం వంటి ప్రచారాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వాలే కాలుష్యానికి కారణభూతమవుతున్న పరిశ్రమల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ వాడకంపై ప్రజలపై ఆంక్షలు విధించడం వలన ప్రయోజనం శూన్యం. ప్రభుత్వాలే ప్లాస్టిక్ తయారీ యూనిట్ల మూసివేతకు నడుంబిగించాలి. ఆచరణ లేని ఆర్భాటాలు, పొంతనలేని ప్రకటనల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఫలితం మాత్రం ఏమీ ఉండదు. ప్రభుత్వాల సంకల్పంతోనే కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం సుసాధ్యం కాగలదు. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న యువత

కామిడి సతీష్‌రెడ్డి

నేడుయువత సామాజిక మాధ్యమాల బారిన పడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ ఉన్నారు. కొంత మందికి క్రికెట్ పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూఉన్నాయి. ఆరంభంలో నగదురావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేలనగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ ఉన్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగులు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రకపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగాఉండి అధ్యాపకులు చెప్పేపాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సిరావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు



నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండడంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగాచదువుపై దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తుపదార్థాలు, మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అలవాటుపడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడడంవల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటి చూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తు పదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడం చాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపిఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలోయువత భారీఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పుచేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలుఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. యోగ, ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేకదృష్టిపెట్టి దారితప్పకముందే వారు సన్మార్గంలో నడిచేలాచూడాలి. తల్లిదండ్రులు పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. ●

# ఒక్క చాన్స్, ఆఖరిచాన్స్ జనం ఎటువైపు?

కైలసాని శివప్రసాద్


ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాధారణ ఎన్నికలకు పదహారు నెలల సమయం ఉండగానే అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఎన్నికల సంగ్రామాన్ని తలదన్నే విధంగా ఉంది. తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలలో 98 శాతం ఇప్పటికే నెరవేర్చామని, అలాగే హామీ ఇవ్వని అనేక పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాను కనుక తనకు మరో అవకాశం కల్పించమని అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలను కోరుతున్నారు. తనకు ఇవే చివరి ఎన్నికలు కనుక 'లాస్ట్ చాన్స్' ఇవ్వమని, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వైఫల్యం చెందింది కనుక తనకు 'ఒక్క చాన్స్' ఇస్తే రాష్ట్రాన్ని బాగుచేస్తానని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడుల విజ్ఞప్తిలపై ఎప్పుడు, ఎలా స్పందించాలో ప్రజలకు సుస్పష్టంగా తెలుసు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేస్తున్న 'ఒక్క చాన్స్'పైనే ప్రజలలో అనేక సందేహాలు ఉన్నాయి. జనసేనాని తీసుకుంటున్న స్థిరత్వం లేని నిర్ణయాలు, అనుసరిస్తున్న పరిణితి చూపని వ్యూహాలు ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చే శక్తి జనసేనానికి లేకపోవచ్చు. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కేంద్ర బిందువుగా మారారు. అదే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల భవిష్యత్తు పవన్ కళ్యాణ్ రాజకీయంగా తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉన్నట్లు రాష్ట్ర రాజకీయాలు తేటతెల్లం చేస్తున్నాయి. అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీతో జనసేనాని పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదు. కానీ పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తుపెట్టుకుంటే అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ 2024 ఎన్నికల్లో ఇబ్బందులు ఎదుర్కోవడం తథ్యం అని, అదేవిధంగా జనసేన పార్టీ ఒంటరిగా కానీ, లేక బిజెపితో కలిసి పోటీచేసినా ముక్కోణపు పోటీలో తిరిగి జగన్ మోహన్ రెడ్డికి లబ్ధి చేకూరే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని ప్రజలలో రకరకాలుగా వార్తలు షికార్లు చేస్తున్నాయి. పవన్ కళ్యాణ్ వలన ఎవరు అధికారంలోకి వస్తారు? ఎవరు అధికారంలోకిరారు? అని ప్రజల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. కానీ జనసేనాని అధికారంలోకి వస్తారు అని ప్రజలలో చర్చలు జరుగుతున్న దాఖలాలు మచ్చుకైనా లేవు. ఇది ఒక విధంగా జనసేనాని స్వయంకృతార్థంగానే భావించవచ్చు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్వయంగా స్థాపించిన నాటి నుంచి పరిపూర్ణ రాజకీయ నేతగా పరిణతి ప్రదర్శించి ఉంటే 2024లో జరగబోయే ఎన్నికల్లో కచ్చితంగా అతనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ప్రత్యామ్నాయంగా కనిపించేవారు. 2014 ఎన్నికల నుంచి నేటివరకు తాను ముఖ్యమంత్రి అయి ప్రజలకు సేవచేయాలి అనేదానికన్నా జగన్‌మోహన్ రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయాలి అనే విధంగా జనసేనాని రాజకీయాలు చేస్తున్నారు. ఈ పరిణామం చంద్రబాబు నాయుడుకు లబ్ధి చేకూరే విధంగా తయారయింది. దీనితో చంద్రబాబునాయుడు బినామీగా పవన్ కళ్యాణ్ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పవన్ కళ్యాణ్ రాజకీయ ఎదుగుదలకు ఇదే శరాఘాతంగా మారింది అని కచ్చితంగా చెప్పవచ్చు. ఒక్క చాన్స్ అడిగే ముందు జనసేనాని ప్రజలకు అనేక విషయాలలో సుస్పష్టత ఇవ్వాల్సి ఉంది. 2024 ఎన్నికలో జనసేనాని ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఇతర పార్టీలతో కలిసి పోటీ చేస్తారా? ఇతర పార్టీలతోకలిసి పోటీచేస్తే ఏ పార్టీతో కలిసి పోటీ చేస్తారు? ఆ పార్టీ జనసేనాని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒప్పుకుంటారా? బిజెపితో కలిసి పోటీ చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీ పరిస్థితి దృష్ట్యా పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒప్పుకునే అవకాశం ఉంటుంది. గత నాలుగు దశాబ్దాలుగా గ్రామ గ్రామానా విస్తరించి భారతదేశంలోనే అత్యధిక కార్యకర్తల బలం కలిగిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ. అదే విధంగా భారతదేశంలో సుప్రసిద్ధ నేతగా పేరుగాంచి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి, 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా, మంత్రిగా వెరసి నాలుగు దశాబ్దాలకుపైగా సుదీర్ఘరాజకీయ, పాలనా అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీకి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పవన్ కళ్యాణ్‌కు ఏ ప్రాతిపదికన కొద్దికాలమైనా ముఖ్యమంత్రి పదవి ఇచ్చేందుకు ఒప్పుకుంటుంది. తనకు ముఖ్యమంత్రి పదవి రాకున్నా పర్వాలేదు జగన్ మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి రానీయకుండా తెలుగుదేశం పార్టీతో చేతులుకలపాలి అని పవన్ కళ్యాణ్ భావించవచ్చు. దానికి పవన్‌కళ్యాణ్‌ను ఆరాధ్యదైవంగా భావిస్తూ ముఖ్యమంత్రిగా చూడాలని భావిస్తున్న అభిమానులు, పవన్‌ను బలపరిచే స్వీయసామాజికవర్గం ఒప్పుకుంటుందా? 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు పాలనపై పవన్ కళ్యాణ్ ఘోరంగా విమర్శనాస్త్రాలు సంధించారు. ఒకవేళ చంద్రబాబుతో పొత్తుపెట్టుకుంటే ఇంతలోనే చంద్రబాబునాయుడు ఎలా సచ్ఛీలుడు అయ్యారో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత కూడా జనసేనానిపై ఉంటుంది. ప్రజల్లో ఉన్న ఇటువంటి అనేక సందేహాలపై సుస్పష్టత ఇచ్చిన తరువాత'ఒక్క చాన్స్' అడిగినప్పుడే పవన్ కళ్యాణ్ రాజకీయ పరిపక్వత ప్రజలకు తెలుస్తుంది. అదే సమయంలో ప్రజలను ఒక్క చాన్స్ అడగాలంటే కచ్చితంగా రాష్ట్రంలో ఉన్న 175నియోజకవర్గాల్లో పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరింపచేయవలసిన అవశ్యకత ప్రతి రాజకీయ పార్టీపై ఉంటుంది అనే విషయం జనసేనాని గ్రహించాలి. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ లాంటి బలమైన జాతీయ పార్టీ నామమాత్రం బలం కలిగిన జనసేన లాంటిప్రాంతీయ పార్టీలకు రోడ్‌మ్యాప్ ఇచ్చి ప్రోత్సహిస్తుందనుకోవడం కచ్చితంగా భ్రమే. కనుక ఇటువంటి విషయాలను గ్రహించి, ప్రజలకుసేవ చేయాలని తలంపు తగ్గట్టు ప్రణాళికాబద్ధంగా ప్రజామోదం పొందే రాజకీయాలు చేసినప్పుడే ఈ రాష్ట్రానికి తద్వారా జనసేనానికి మేలు జరిగే అవకాశం ఉంటుంది. ●

# ఎన్నికల వేళ గుజరాత్‌లో అందరినీ ఆకర్షిస్తున్న జంబో ఫ్యామిలీ

**గాంధీనగర్, డిసెంబరు 1:** దేశంలో గతంతో పోల్చితే ఇప్పుడు ఉమ్మడి కుటుంబాల సంఖ్య చాలా తగ్గిపోయింది. అన్నదమ్ముల మధ్య గొడవలు, తండ్రికొడుకుల మధ్య గొడవలు, ఇతర కుటుంబ సభ్యుల మధ్య గొడవలతో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. కానీ గుజరాత్‌లోని సోలంకి మహా కుటుంబం వాటన్నింటికి అతీతంగా నిలిచింది. ఈ ఉమ్మడి కుటుంబంలో 81 మంది ఉన్నారంటే నమ్మశక్యం కాదు. క్రమేజ్ ప్రాంతానికి చెందిన ఈ జంబో ఫ్యామిలీ ఐకమత్యానికి, అప్యాయతానురాగాలకు నిదర్శంగా నిలుస్తోంది. అంతేకాదు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అతి భారీ కుటుంబం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కుటుంబంలో 60 మంది ఓటర్లు ఉండటం విశేషం. అతిపెద్ద వయసు కలిగిన ఓటరు 82 ఏళ్ల శ్యామ్ జీ భాయ్ కాగా అందరిలో చిన్న వయసున్న ఓటరు 18 ఏళ్ల పార్థ్, వేదాంత్‌లే. నేడు గుజరాత్‌లో ఎన్నికల పోలింగ్ కావడంతో సోలంకి కుటుం సభ్యులు అనే వాహనాల్లో నవగ్రామ్‌లోని పోలింగ్ బూత్‌కు



వెళ్లారు. దీనిపై ఈ కుటుంబ సభ్యుల్లో ఒకరైన ఘనశ్యామ్ స్పందిస్తూ, తమ కుటుంబంలో పెళ్లికి అందరం ఎలా హాజరవుతామో, ఓటింగ్ ప్రక్రియలోనూ అంతే ఉత్సాహంతో పాల్గొంటామని చెప్పారు. ఈ కుటుంబం కమ్మరి పని చేస్తుంటుంది. వీరి స్వస్థలం బొటాద్ ప్రాంతంలోని లఃయాని గ్రామం కాగా 1985లో వీరు సూరత్‌లోని క్రమేజ్‌కు వలస వచ్చారు. ఇప్పటికీ ఈ కుటుంబంలోని వారి సంఖ్య 96 అని చెప్పుకోవాలి. ఈ జంబో ఫ్యామిలీ జ్యోతి బ్రాండ్ పేరిట వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తుంటుంది. ఇక ఈ కుటుంబంలో ఆరు పదుల ఓట్లు ఉండటంతో రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి పెట్టాయని వేరే చెప్పనక్కరలేదు. అయితే తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగబోమని, బలమైన దేశ నిర్మాణం కోసం తాము ఓటు వేస్తామని, అందరం కలసి చర్చించుకుని ఒకే పార్టీకి ఓటు వేస్తామని ఆ కుటుంబానికి చెందిన భవేశ్ తెలిపారు. కాగా ఈ కుటుంబంలోని వారు అత్యధికులు ఒకే ఇంట్లో ఉంటారు. కొందరు కుర్రాళ్లు మాత్రం పెళ్లిళ్లు అయ్యాక ఇంట్లో స్థలం చాలకపోవడంతో వేరే ఇళ్లలో నివసిస్తున్నారట.



## బిల్ క్లింటన్‌కు కరోనా పాజిటివ్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం తగ్గుముఖం పట్టినప్పటికీ పలు దేశాల్లో కొవిడ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కరోనా బారిన పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆయన ట్వీట్ చేశారు. అయితే కరోనా లక్షణాలు స్వల్పంగా ఉన్నాయని ప్రస్తుతం తాను బాగానే ఉన్నానని, ఇంటివద్ద తన పనులతో బిజీగానే ఉన్నానని చెప్పారు. వ్యాక్సిన్, బూస్టర్ డోస్ వేయించుకోవడం వల్ల కరోనా తీవ్రత తక్కువగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్, బూస్టర్ డోసులు వేయించుకోవాలని కోరారు. మనం శీతాకాలంలోకి ప్రవేశించిన నేపథ్యంలో ఇది చాలా ముఖ్యమని చెప్పారు.

## భార్య పేరుపై రూ.1.90 కోట్ల బీమా కారుతో తొక్కి చంపించిన భర్త


**జైపూర్, డిసెంబరు 1:** భార్య పేరున ఉన్న రూ.1.90 కోట్లను కొట్టేయాలని భావించిన భర్త, ఆమెను దారుణంగా హత్యచేయించాడు. రాజస్థాన్‌లో జరిగిన ఈ దారుణ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. భార్యను హత్య చేయించేందుకు ఓ రౌడీషీటర్‌తో నిందితుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అతడు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి బైక్‌పై వెళ్తున్న బాధితురాలిని కారుతో ఢీకొట్టి హత్య చేశాడు. భర్త మహేశ్ చంద్ ప్రోద్బలంతో అతని భార్య షాలు, ఆమె కజిన్ కలిసి ద్విచక్ర వాహనంపై సమీపంలోని ఆలయానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఓ ఎస్‌యువి వారిని ఢీకొట్టింది. షాలు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడిన ఆమె కజిన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. చూడ్డానికి ఇది రోడ్డు ప్రమాదంలా కనిపించినా ఆమె కుటుంబసభ్యులు మాత్రం అనుమానించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్సూరెన్స్ సొమ్ము కోసం భర్తే ఈ కుట్రకు ప్లాన్ చేసినట్లు తేలింది. భార్యది సహజ మరణం అయితే కోటి రూపాయలు మాత్రమే వస్తాయని, అదే ప్రమాదంలో మరణిస్తే రూ.1.90 కోట్లు వస్తాయన్న దుర్బుద్ధితోనే భర్త ఈ కిరాతకానికి పాల్పడినట్లు డిసిపి వందితా రాణా తెలిపారు. భార్యను హత్య చేసేందుకు హిస్టరీ షీటర్ అయిన ముఖేష్ సింగ్ రాథోడ్‌తో రూ.10 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా రూ.5.5లక్షలు చెల్లించినట్లు పేర్కొన్నారు. షాలును చంద్ 2015లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె కూడా ఉంది. రెండేళ్ల తర్వాత వారి మధ్య ముఖస్పర్థలు వచ్చాయి. దీంతో షాలు తన పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. 2019లో భర్తపై గృహహింస కేసు కూడా పెట్టింది. ఇటీవల షాలు పేరుపై ఇన్సూరెన్స్ చేయించిన చందు, తానో కోరిక కోరుకున్నానని, అది నెలవేరాలంటే 11 రోజులు పాటు ప్రతిరోజూ బైక్‌పై హనుమంతుడి గుడికి వెళ్లాలని భార్యకు చెప్పాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని కూడా హెచ్చరించాడు. తన కోరిక నెరవేరిన వెంటనే ఇంటికి తీసుకొస్తానని భార్యకు చెప్పాడు. భర్త మాటలు నమ్మిన ఆమె ప్రతి రోజూ బైక్‌పై ఆంజనేయుడి గుడికి వెళ్లి రావడం మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే ఆమె తన కజిన్‌తో కలిసి బైక్‌పై ఆలయానికి వెళ్తుండగా అప్పటికే మరో ముగ్గురితో కలిసి సిద్ధంగా ఉన్న రాథోడ్ ఎస్‌యువితో ఆమెను చేజ్ చేసి ఢీకొట్టాడు. ప్రమాద సమయంలో చంద్ బైక్‌పై ఎస్‌యువిని అనుసరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి రాథోడ్‌తో ఎస్‌యువి యజమాని, సోనులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

# నినాదానికే పరిమితమైన గరీబీ హఠావో



## కాంగ్రెస్ హయాంలో పెరిగిన పేదరికం: ప్రధాని మోడీ

**బొడెలి (గుజరాత్), డిసెంబరు 1:** కాంగ్రెస్ పార్టీ నినాదమైన గరీబీ హఠావో వల్ల ఆ పార్టీ పాలనలో దేశంలోని పేదరికం తగ్గకపోగా మరింతగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వట్టి నినాదాలతోనే పొద్దుపుచ్చింది తప్పితే ఆ పార్టీ పాలనలో ప్రజల బాగుకోసం స్థిరంగా చేసిందేమీ లేదని, పైగా ప్రజల్లో పేదరికం పెరిగిందని ఆయన అన్నారు. గుజరాత్‌లో ఛోటాదేపూర్ జిల్లాలోని బొడేలీ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.
ఈ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండో విడతలో ఈ నెల 5న పోలింగ్ నిర్వహిస్తారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా గరీబీ హఠావో నినాదాన్ని చెబుతూనే వస్తున్నదని ప్రధాని మోడీ ఆరోపించారు. పేదరికం నిర్మూలిస్తారని ప్రజలు మీకు అధికారం ఇస్తే మీరేమో ప్రజలనే పేదరికం తొలగించాలని అడుగుతున్నారన్నారు. ఆ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించడానికి గరీబీ హఠావో నినాదాలు ఇచ్చారే తప్ప వాస్తవంగా వారు చేసిందేమీ లేదన్ని ప్రధాని దుయ్యబట్టారు. ఆ కారణంగానే వారి పాలనలో పేదరికం పెరిగిందే తప్ప తగ్గలేదని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని పాలనలో అనుసరించిన విధానాల వల్ల పేదలకు ఆర్థికంగా ఒనగూడినదేమీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బ్యాంకుల జాతీయీకరణ జరిగినప్పటికీ పేదలు కనీసం వారి కోసం బ్యాంకు ఖాతాలు కూడా తెరుచుకోలేక పోయారని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో పేదలు, గిరిజనలు, ఒబిసి కేటగిరికి చెందిన వర్గాల వారికి ఎటువంటి ప్రాధాన్యత దక్కలేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇకపోతే.. ఈ యేడాది మొదట్లో జరిగిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎన్నికను ప్రస్తావిస్తూ విపక్షాలకు ఓ గిరిజిన మహిళ దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉండటాన్ని ఇష్టం లేకపోయిందని, అందుకే వారు రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని బరిలోకి దించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశంలోని ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా ప్రతి గిరిజన కుటుంబానికి ద్రౌపదీముర్ము ఎంతో గర్వకారణమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. అయితే ఆశ్చర్యకర విషమేమంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిందన్నారు. ఓ గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు కావడాన్ని వారు ఎంతమాత్రం ఇష్టపడలేదని, అందుకోసమే వారు విపక్షాల తరఫున రాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థిని బరిలోకి దించారని ఆయన అన్నారు. లేకుంటే ద్రౌపదీముర్ము రాష్ట్రపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేవారని ప్రధాని మోడీ అన్నారు. మొదటి విడత పోలింగ్‌లో రాష్ట్రంలోని మొత్తం 182 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 93 స్థానాలకు గురువారం పోలింగ్ నిర్వహించారు. కలోల్ నియోజవర్గం సహా మిగతా 93 స్థానాలకు రెండో విడతగా ఈ నెల 5న పోలింగ్ జరగనున్నది.



## చైనా జిబౌతీ మిలటరీ బేస్‌తో భారత్‌కు ముప్పు : అమెరికా

**వాషింగ్టన్, డిసెంబరు 1:** జిబౌతీలో చైనా ఏర్పాటు చేసిన మిలిటరీ బేస్‌తో భారత్‌కు ముప్పు ఉందని అమెరికా రక్షణశాఖ తెలిపింది. ఈ మిలిటరీ బేస్‌లో ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లను, భారీ యుద్ధ నౌకలను చైనా మోహరించే అవకాశం ఉందని తన వార్షిక నివేదికలో యూఎస్ రక్షణ శాఖ వెల్లడించింది. ఈ మిలిటరీ బేస్ భారత్‌కు పెను సవాలుగా మారుతుందని అంచనావేసింది. ఈ బేస్‌లో అదనపు మిలిటరీ లాజిస్టిక్స్ వసతుల ఏర్పాటును కూడా చైనా పరిశీలిస్తోందని చెప్పింది. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఇప్పటికే అక్రమంగా కృత్రిమ దీవులను నిర్మిస్తోందని దీనికి తోడు ఇండియా పసిఫిక్ ప్రాంతంలో తన మిలిటరీ సామర్థ్యాన్ని మరింత విస్తరించే పనిలో ఉందని చెప్పింది. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో యూఎస్ రక్షణశాఖ వెల్లడించింది.

## క్యూబా ట్రేడ్ కమిషనర్‌గా తెలుగు యువతి


**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** తెలుగు యువతి అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. విదేశంలో ఉన్నతస్థాయి హోదాను దక్కించుకుని భారతదేశ గౌరవాన్ని ఎగురవేశారు. విజయవాడకు చెందిన యువతి షిరిన్ మొహమ్మద్ క్యూబా దేశానికి ట్రేడ్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈమె అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం. షిరిన్ మొహమ్మద్ స్వగ్రామం పూర్వపు ఖమ్మం జిల్లా డోర్నకల్. ఆమె తల్లిదండ్రులు అల్మాస్ ఫాతిమా, సాదత్ మొహమ్మద్. ఈ ఫ్యామిలీ విజయవాడలో సెటిల్ కావడంతో షిరిన్ పాఠశాల విద్యను గౌతమ్ స్కూల్‌లో, ఉన్నత విద్య అన్నామలై యూనివర్సిటీలో అభ్యసించారు. షిరిన్ మొహమ్మద్ లాటిన్ అమెరికన్ కరేబియన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా, క్యూబా ట్రేడ్ కాన్ఫరెన్స్‌కు దక్షిణ భారత వ్యాపార ప్రతినిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను క్యూబా ట్రేడ్ కమిషనర్‌గా నియమించింది అక్కడి ప్రభుత్వం.



ఆమె నియామకాన్ని భారతీయ ఆర్థిక, వ్యాపార సంస్థ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఇక్బాల్, భారత్‌లో క్యూబా రాయబారి హెచ్ ఈ అలెజాండ్రో సిమాన్ కాస్, క్యూబా ఎంబసీ డిప్యూటీ చీఫ్ అబెల్ డెస్పగ్నే స్వాగతించారు. షిరిన్ చిన్న వయసులోనే ట్రేడ్ కమిషనర్‌గా నియమితులై, ఆ దేశానికి సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండియా క్యూబా దేశాల మధ్య వ్యాపార సంబంధాలను, అవకాశాలను గుర్తించి, ఇరు దేశాల మధ్య పెట్టుబడుల బలోపేతానికి కృషి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. రెండు దేశాల మధ్య బలమైన మద్దతుకు నిబద్ధతతో కృషి చేస్తామని పేర్కొన్నారు. కాగా షిరిన్ అమెరికాలోని కోల్ మన్ యూనివర్సిటీలో మాస్టర్స్ చదివారు. ఐటి రంగంలో దశాబ్ద కాలంగా ఎంటర్‌ప్రెన్యూరర్‌గా సేవలందిస్తున్నారు. ఐటి రంగంలో ఐటి ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డబ్ల్యుయు యూనివర్సిటీలో పిహెచ్‌డి పూర్తిచేశారు. ప్రణాళికలో ప్రత్యేక శిక్షణ కింద భవిష్యత్ పనిదినాలు-నమూనాలు రూపొందించారు. టిసిఎస్ కంపెనీతో పాటు వివిధ అంతర్జాతీయ కంపెనీలకు ప్రాజెక్ట కన్సల్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మేనేజ్‌మెంట్ నిర్వహణలో విజయవంతం పని రోజులను అమలు చేశారు. షిరనో ఎమిస్ బ్రెయిన్ అండ్ బ్యూటీ మిస్ కాకతీయగా సన్మానాలు పొందారు. ఆమె విద్య, మహిళలు, పిల్లల హక్కుల సమస్యలపై పోరాడడమే కాకుండా పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కృషి చేస్తున్నారు.

## సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తులతో ప్రత్యేక బెంచ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మహిళా న్యాయమూర్తులకు అరుదైన అవకాశం



కల్పించారు. జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ బేల ఎం.త్రివేదిలతో కూడిన ఇద్దరు మహిళా న్యాయమూర్తుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. ఇలా కేవలం మహిళా న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పాటు చేయడం సుప్రీంకోర్టు చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. న్యాయమూర్తులు హిమాకోహ్లి, బేల త్రివేదీల ధర్మాసనం కేసుల బదిలీకి సంబంధించిన కేసులతో పాటు మ్యాట్రిమోనియల్ కేసులను కూడా విచారిస్తుంది. ఇందులో వివాహ వివాదాలకు సంబంధించిన 10 బదిలీ పిటిషన్లు, 10 బెయిల్ అంశాలు ఉన్నాయి. చివరగా 2013లో న్యాయమూర్తులు జ్ఞాన్ సుధా మిశ్రా, రంజనా ప్రకాష్ దేశాయ్‌లతో సర్వోన్నత న్యాయస్థానం మహిళా ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. కాగా ప్రస్తుతం సుప్రీంకోర్టులో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. జస్టిస్ హిమాకోహ్లి, బేల త్రివేది, బివి నాగరత్న ఉన్నారు. జస్టిస్ బివి నాగరత్న 2027లో 36 రోజుల పాటు భారత ప్రధాన న్యాయమూర్తిగా పని చేయనున్నారు. ఇక సుప్రీంకోర్టులో 34 మంది న్యాయమూర్తులు అవసరం ఉండగా ప్రస్తుతం 27 మంది న్యాయమూర్తులు పని చేస్తున్నారు. కాగా 2020లో మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అమరేశ్వర్ ప్రతాప్ సాహి డివిజన్ బెంచ్ చేసిన సూచనకు సమాధానం ఇవ్వటానికి మొట్టమొదటిసారిగా పూర్తిస్థాయి మహిళా బెంచ్‌ను ఏర్పాటు చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 289, దేశంలో కరోనా బాధితులు 4,46,72,638

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 289 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,638కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,37,249 మంది కోలుకోగా 4767మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,622కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

## సుప్రీం తీర్పు అమలులో కేంద్రం స్పష్టత ఇవ్వాలి ఇపిఎఫ్ఒ సమాఖ్య కేంద్రానికి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఎక్కువ మొత్తం పింఛన్ ఇవ్వాలన్న ఇటీవలిసుప్రీంకోర్టు ఉత్తర్వులను ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా ఎలా అమలుచేయాలని ఇపిఎఫ్ఒలోని పలుకార్యాలయాల్లోని సిబ్బంది ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇందుకోసం కేంద్రం ఒక మార్గదర్శకాలను జారీచేస్తే వేలాదిగా ఉన్న పిఎఫ్ చందాదారులకు మేలుజరుగుతుందని అన్నారు. అంతేకాకుండా కేంద్రంనుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడంవల్ల వేలాదిగా చందాదారులు నిత్యం పిఎఫ్ ఆఫీసుల్లో సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అఃలభారత ఇపిఎఫ్ ఫెడరేషన్ ఇందుకు సంబంధించి కేంద్ర పిఎఫ్ కమిషనర్ నీలమ్ సామిరావును వివరణ ఇవ్వాలని లేఖరాసింది. అంతేకాకుండా పనిభారం తగ్గేందుకు మరింతగా సిబ్బందిని కూడా నియమించాలనికోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలుకు అనుగుణంగా మార్గదర్శకాలు కూడా రావాలనిసూచించారు. సమాఖ్య లేఖలో సంస్థ సెక్రటరీ జనరల్ ఆర్.కృపాకరన్ మాట్లాడుతూ రపస్తుత సిబ్బంది ఈ కొత్త విధులను అమలుచేయలేరని, ఇప్పటికే వారికి పనిభారం అధికం అయిందని అన్నారు. తీర్పుతర్వాత అనేకమంది సభ్యులు, పింఛన్‌దార్లు కార్యాలయాలకు వస్తున్నారని, ఎక్కువ పింఛన్ ఎప్పటినుంచి వస్తుందని ప్రశ్నలతో వేధిస్తున్నట్లు ఆయన చెప్పారు. తీర్పుపరంగాకూడా అనేక సందేహాలు నివృత్తిచేయాలనికోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఎక్కువ మొత్తం పింఛన్‌కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుపై మార్గదర్శకాలు అమలుచేయాలనికోరారు. కొత్తపింఛన్ మంజూరుపరంగా ఉన్న షరతులపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయని, ప్రతి అధికారి కూడా ఈ ఉత్తర్వును తనకు అర్థమయిన రీతిలో అమలుచేసేందుకు నిర్ణయిస్తున్నారన్నారు. ఈ వ్యవస్థను వెంటనే నిలిపివేసి ఏకీకృత విధానంతో అన్ని ఆఫీసులకు ఒకే విధానం అమలుచేయాలనికోరారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం ఇపుడు పింఛన్‌చెల్లింపు ఉత్తర్వులు 60 నెలల సగటు పింఛనుపూరిత జీతంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## 65 కోట్లకు పెరుగుతున్న మహమ్మారి వైరస్ 66.41 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, డిసెంబరు 1:** మహమ్మారి వైరస్ ప్రపంచంలోని పలుదేశాలకు విస్తరిస్తోంది. చిన్న దేశాలను అయితే మరింతగా కలవరపెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 64.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.41 లక్షలమంది చనిపోయారు. మరో 36,648 మందికి విషమంగా మారింది. రికవరీలు 62.60 కోట్లమందివరకూ కోలుకోగా మరో 1.55 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.86 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.61 లక్షల మంది చనిపోయారు. మరో 7624 మంది పరిస్థితి విషమంగా ఉంది.

## ఉజ్జయినిలో రాహుల్ గాంధీ జోడోయాత్ర ప్రముఖులతోపాల్గొన్న నటి స్వరభాస్కర్

**ఉజ్జయిని, డిసెంబరు 1:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర మధ్యప్రదేశ్‌లో తన చివరిజిల్లాలో పర్యటిస్తోంది. అగర్‌మాల్వా జిల్లాలో ఈ యాత్ర ప్రవేశించింది. భారత్‌జోటో యాత్రలో చలనచిత్రనటి స్వరభాస్కర్‌కూడా పాల్గొన్నారు. ఉత్తరాఖండ్ మాజీ సిఎం హరీష్ రావత్, రాజ్యసభ సభ్యుడు దిగ్విజయ్‌సింగ్; మాజీ ఎంపి ప్రేమ్‌చంద్ గుడ్డు, అఃలభారత మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శోభా ఓఝా ఇతర ప్రముఖులు రాహుల్ వెంట జోడోయాత్రలోపాల్గొన్నారు. ఉజ్జయినిలోని ఆర్‌డి గర్డి వైద్యకళాశాలవద్దనుంచి ఈ పాదయాత్ర ఉదయం ఆరుగంటలకే ప్రారంభం అయింది. ఉజ్జయిని సరిహద్దుల్లోనుంచి ప్రారంభం అయిన ఈ యాత్ర తదనంతరం రాజస్థాన్ చేరుతుంది. మాల్వా నిమార్ ప్రాంతంలో సుమారు 380 కిలోమీటర్లమేర పాదయాత్ర కొనసాగుతుంది. 12రోజులపాటు మధ్యప్రదేశ్‌లో ఈ యాత్రను నిర్వహించారు. వచ్చే ఏడాది అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలపరంగాచూస్తే ఈ యాత్ర మధ్యప్రదేశ్‌కు కీలకంగా మారింది. మధ్యప్రదేశ్‌నుంచి ఈ యాత్ర రాజస్థాన్‌లోకి ఈనెల 4వ తేదీ ప్రవేశిస్తుందని కాంగ్రెస్ పథకనిర్వహణ విభాగం ప్రకటించింది. ఉజ్జయినిలో తన యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ మహంకాళి దేవాలయాన్ని సందర్శించారు. దేశంలోని 12 జ్యోతిర్లింగాల్లో ఒకటిగా ఉజ్జయిని కూడా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అంతకుముందు ఓంకారేశ్వర్ దేవాలయంలోప్రార్థనలుచేసారు. ఖాండ్వాజిల్లాలో ఈ జ్యోతిర్లింగప్రదేశం ఉంది.





## సునందా పుష్కర్ కేసుపై శశిథరూర్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 1:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరువనంతపురం లోక్ సభ సభ్యుడు శశిథరూర్ చిక్కుల్లో పడ్డాడు. తన భార్య సునందా పుష్కర్ మృతి కేసు నుంచి కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్‌కు ఊరట కల్పించడంపై ఢిల్లీ పోలీసులు హైకోర్టుకు వెళ్లారు. ఈ కేసులో థరూర్‌పై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ గతేడాది పాటియాలా హౌస్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ పోలీసులు సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు, కాంగ్రెస్ ఎంపి థరూర్‌కు నోటీసులు జారీచేసింది. ఈ కేసు విచారణను 2023, ఫిబ్రవరి 7వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. 2014, జనవరి 17న ఢిల్లీలోని ఓ లగ్జరీ హోటల్‌లో సునందా పుష్కర్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన విషయం విదితమే. అప్పట్లో ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. తొలుత ఇది హత్య అన్న కోణంలో విస్తృతంగా దర్యాప్తు జరిగింది. ఈ ఉదంతంలో ఆయనను ప్రధాన నిందితుడిగా చేర్చారు. శశిథరూర్‌ను ప్రధాన నిందితుడిగా నిర్ధారించేలా ఢిల్లీ పోలీసులు ఎలాంటి సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టలేకపోయారు. దీంతో ఢిల్లీ పటియాలా చివరకు ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. అయితే సునందా ఆత్మహత్య చేసుకునేలా థరూర్ ప్రేపేపించాలన్నవి ఆయనపై అభియోగాలు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు.

## వారంరోజులుగా జోడోయాత్రతో చచ్చిపోతున్నాం మధ్యప్రదేశ్ మాజీ సిఎం కమల్‌నాథ్ విడియో సంచలనం

**భోపాల్, డిసెంబరు 1:** వారం రోజులుగా ఈ యాత్రతో చచ్చిపోతున్నాం. భారత్‌జోడో యాత్రపరంగామానాయకుడు రాహుల్‌గాంధీ రెండు నిబంధనలు పెట్టారు. ఉదయం ఆరుగంటలకే లేచి ఈ యాత్రలో పాల్గొనాలి. రోజూ కనీసం 24 గంటలు నడవాలి. మధ్యప్రదేశ్ యాత్రకోసం రాహుల్ మూడు ముందస్తు నిబంధనలు పెట్టారు. ఆదివాసీ వీరుడు తాంత్యబిల్ జన్మస్థలం, ఓంకారేశ్వరం, మహంకాళి ఆలయాలను దర్శించాలని చెప్పారని మాజీ సిఎం కమల్‌నాథ్‌చేసిన వ్యాఖ్యల విడియో ఇపుడు వైరల్ కావడంతో కాంగ్రెస్‌నేతల్లోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విడియోప్రకారం కమల్‌నాథ్ ప్రదీప్‌మిశ్రా అనే పండితునితో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలుచేసారని తెలుస్తోంది. 76 ఏళ్ల నాయకుడు ఈ కఠిన నిబంధనలపై తన బాధను పండితునివద్ద వాపోయారు. మధ్యప్రదేశ్‌లోని జోడోయాత్రలో రాహుల్‌తోప్రతిచోటా కమల్‌నాథ్ ఉన్నారు. ఓంకారేశ్వర్‌నుంచి ఉజ్జయిని మహంకాళి టెంపుల్‌వరకూ కూడా ఆయన పక్కనే నడిచారు. రాహుల్ శారీరక దారుఢ్యంపై అందరూ నోరెళ్లబెడుతున్నారు. జోడోయాత్రతో కొనసాగడమే కాకుండా అత్యంత ఎత్తయిన వాటర్‌ట్యాంకులు కూడా సులువుగా ఎక్కేస్తున్నారు. రోడ్లపైనే పుషప్స్ తీస్తున్నారు. కొన్నిసమయాల్లో సీనియర్లతోకూడా పుషప్స్‌తీయిస్తున్నారు. సిద్దరామయ్యను రోడ్లపై పరుగులు తీయించారు. ఖర్గోన్ జిల్లాలో సీనియర్‌నేత మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ అయితే స్పృహతప్పి పడిపోయారు. కమల్‌నాథ్ వ్యాఖ్యలతో ఉన్న విడియోపై బిజెపి మంత్రి నరోత్తమ్‌మిశ్రా సానుభూతి వచనాలు చెప్పారు.



కమల్‌జీ మీ బాధను అర్థంచేసుకున్నా. రాహుల్‌జీ ఈ మూడు ప్రాంతాల్లోను చురుకుగా ఉన్నారు. యాత్రలో సీనియర్లను ఒత్తిడిచేయవద్దని రాహుల్‌ను ప్రార్థిస్తున్నా. ఇలాంటి యాత్రల్లో వయోవృద్ధనేతలు పాల్గొంటే దురదృష్టవశాత్తూ చనిపోయినా చనిపోవచ్చు కదా అందుకే మీలాంటివయోవృద్ధులను ఒత్తిడిచేయవద్దనే రాహుల్‌ను కోరుతున్నానని వ్యాఖ్యానించారు.



## సర్వర్లు మొరాయించి చెకిన్‌లలో క్యూలు ముంబయి ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల నిరసన

**ముంబయి, డిసెంబరు 1:** ముంబయి ఎయిర్‌పోర్టులో సిస్టమ్స్ సక్రమంగాపనిచేయకపోవడంతోప్రయాణీకులు బారులు తీరి నిలుచుండిపోయారు. చెకిన్‌లలో విపరీత జాప్యం జరిగింది. విమానాలు బయలుదేరే వ్యవధి సమీపిస్తున్నా చెకిన్‌కౌంటర్లవద్ద క్యూలు మాత్రం తగ్గలేదు. ఛత్రపతిశివాజీ మహరాజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు టి2లో ఎక్కువశాతం ఈ క్యూలుకనిపించాయి. కేవలం కౌంటర్లలో నిర్వహిస్తున్న సిస్టమ్స్ స్తంభించిపోవడంవల్లనే సర్వర్లు పనిచేయక మొరాయించడంతో ఈ సమస్యలు తలెత్తాయి. సుమారు గంటకుపైగా ప్రయాణీకులు తమ బ్యాగేజిని వదిలివెళ్లడంకోసం వేచి ఉండాల్సి వచ్చింది. అన్ని సిస్టమ్స్‌లోని సర్వర్లు డౌన్ కావడంతో ముంబయి ఎయిర్‌ఫోర్టులో ఎక్కువ జాప్యం జరిగిందని చెపుతున్నారు. రెండో టెర్మినల్‌నుంచే ఎక్కువ అంతర్జాతీయ విమానప్రయాణాలు జరుగుతాయి ఇక్కటే అంతర్జాతీయ సర్వీసులప్రయాణీకులు కూడా ఎక్కువమంది ఉంటారు. అటువంటిది ఈ టెర్మినల్:2లోనే సర్వర్లు మొరాయించాయని కౌంటర్లలోని సిబ్బంది సమాధానం ఇచ్చారు.

# అణగారిన వర్గాల ఆకాంక్షల మేరకు పాలన

## ఈశ్వరీబాయి జయంతి సందర్భంగా సిఎం కెసిఆర్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా జీవి తాంతం కృషి చేసిన ధీశాలి ఈశ్వరీబాయి అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఈశ్వరీబాయి జయంతిని (డిసెంబర్ 11) పురస్కరించుకుని సిఎం కెసిఆర్‌కు ఆమెకు నివాళులర్పించారు. రాజకీయ నాయకు రాలిగా, సామాజికవేత్తగా, తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారిణిగా ఆమె సాగించిన సాహస పోరాటాన్ని ఈ సందర్భంగా సిఎం స్మరించుకున్నారు. స్త్రీకి స్వేచ్ఛ కరువైన నాటి కాలంలో ఈశ్వరీబాయి ఒక దళిత మహిళగా పోరాట స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, అత్యున్నత శిఖరాలను అధిరోహించిన తీరు నేటి మహిళా లోకానికి స్ఫూర్తి దాయకమని సిఎం కొనియాడారు. తెలంగాణ గర్వించే బిడ్డగా ఈశ్వరీబాయి అనుసరించిన విలువలు స్ఫూర్తిని రేపటి తరానికి అందించాలనే లక్ష్యంతో, గత పాలనలో విస్మరించబడిన ఈశ్వరీబాయి జయంతిని రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని సిఎం స్పష్టం చేశారు. ఈశ్వరీబాయి వంటి ప్రజాస్వామిక వాదుల ఆశయాల ప్రేరణతో, తెలంగాణ ప్రభుత్వం దళిత సాధికారతను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు. ఈశ్వరీబాయి వంటి దళిత ప్రజాస్వామిక వాదుల స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని సిఎం అన్నారు. దళితుల ఆర్థిక సామాజిక ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసే దిశగా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించే దిశగా, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 'దళితబంధు' పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దళిత బహుజన, మహిళలు, పేదలు, అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలనను కొనసాగించలానే స్ఫృహను యావత్ దేశంలోని పాలక వ్యవస్థకు కలిగించేందుకు తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని, 125 అడుగులతో, దేశంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామని సిఎం అన్నారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం దేశానికి ప్రేరణగా నిలుస్తున్నదన్నారు.



## సిఎస్ సోమేష్‌కుమార్‌తో గోవింద్‌సింగ్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్ బాధ్యతలు స్వీకరించిన సిఐడి రిటైర్డ్ డిజి గోవింద్‌సింగ్ గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. నవంబరు 30వ తేదిన సిఐడి డిజిపిగా ఉన్న గోవింద్ సింగ్ పదవి విరమణ చేశారు. ఎంక్వయిరీస్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం సిఎస్‌ను సోమేష్‌కుమార్‌ను బిఆర్‌కెఆర్ భవన్‌లో గోవింద్ సింగ్ కలిసారు.

# విపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్రం




సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి ప్రతిపక్షాలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. గురువారం హుస్నాబాద్‌లోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎమ్మెల్యేలె,ఎంపిలు,ఎమ్మెల్సీలు ప్రజా సేవలను పక్కన పెట్టి డబ్బుల సంపాదనే ధ్యేయంగా పని చేస్తుందని విమర్శించారు. దేశంలో ఉన్న నేర పూరిత ప్రజా ప్రతినిధుల కేసులను సుప్రీంకోర్టు సత్వరమే పరిష్కరించాలని, న్యాయవ్యవస్థ కళ్ల తెరిస్తేగానీ అప్పుడే దోషులకు సరైన శిక్షపడుతుందని తద్వారనే నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. బిజెపి ప్రభుత్వం ఇలాంటి విధానాలు మానుకోవాలని హితవు పలికారు. బిజెపి పాలనలో స్కీంలు పోయి, స్కాంలే ఎక్కువ జరుగు తున్నాయని ఎద్దేవా చేశారు. చట్టం పని చట్టం చేసుకుంటూ పోతే అప్పుడే న్యాయం జరుగడంతో పాటు ప్రజలకు చట్ట వ్యవస్థపై గౌరవం పెరుగుతుం దన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పక్షాలపై కుట్రలు చేస్తూ ఈడి, ఐటి దాడులు చేపిస్తోందని, బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సైతం ఈడి, ఐటి దాడులు నిర్వహించినప్పుడే అసలు దొంగలు బయటపడతారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, కోయ్యడ సృజనకుమార్, ఎడల వనేష్, కనుకుంట్ల శంకర్, ఆయా మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి, సరోజన, జిల్లా మహిళా అధ్యక్షు రాలు పద్మ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్దన్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, శ్రీనివాస్, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసిలో సంక్షేమ మండళ్లను రద్దు చేయాలి

ఆర్టీసిలో సంక్షేమ మండళ్లను రద్దు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్టీసిలో ట్రేడ్ యూనియన్ల కార్యకలాపాలకు అనుమతించాల న్నారు. ఆర్టీసి కార్మిక సంఘాలను రద్దు చేయడం సమంజసం కాదన్నారు. వాటిని వెంటనే కొనసాగించాలని చాడ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసిలో కార్మికులు చాలీచాలని వేతనాలతో అధికపని ఒత్తిడితో పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు .. రాష్ట్రంలో కూడా ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఫిట్‌మెంట్‌తో కూడిన వేతనసవరణ అమలుపరచాలని డిమాండ్ చేశారు. జనవరి 2020 నుంచి రావలసిన 6 డిఎలను, రిటైర్డ్ అయిన, చనిపోయిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబసభ్యులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నగదు, 2013 వేతన సవరణ ఏరియర్స్, బాండ్స్‌కు సంబంధించిన డబ్బులు, సహకార సంఘాలకు ఉన్న బకాయి డబ్బులు చెల్లించాలని చాడ కోరారు. తక్షణమే ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరించి, గుర్తింపు సంఘ ఎన్నికలను నిర్వహించాలని చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్కాలర్‌షిప్ రద్దు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి 8వ తరగతిలోపు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఐబిసి, పేద విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను ఇవ్వబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రక టించడం సరైంది కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తక్షణమే ఈ ప్రకటనను వెనక్కి తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌లు వారి చదువుకు ఎంతోకొంత ఉపశమనంగా ఉంటుందన్నారు. కానీ ప్రస్తుతం ఉచిత నిర్బంధ విద్యను సాకుగా చూపి కేవలం 9, 10 తరగతుల విద్యార్థులకే ఈ స్కాలంషిప్‌లను పరిమితంచేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని తమ్మినేని మండిపడ్డారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఐబిసి విద్యార్థులు చదువులకు దూరమై డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. దేశం 100 శాతం అక్షరాస్యత సాధించాలని ఒకవైపు చెబుతూనే ఇలాంటి ప్రమాదకర నిబంధనలు తేవడంతో లక్ష్యం నెరవేరదన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

## సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** నగరంలో ప్రజల జీవన ప్రమాణాలపై ఈజీ ఆఫ్ లివింగ్, సిటిజన్ పర్సెప్షన్ సర్వే-2022లో నగర పౌరులు ప్రతి ఒక్కరు పాల్గొని గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని ర్యాంకులో ముందంజలో ఉంచాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. విద్యా, వైద్యం, రిక్రియేషన్, ఇంటి అద్దె ప్రజా రవాణా, ఇతరత్రా అంశాలపై మొత్తం 17 ముఖ్య పౌర సేవల సదుపాయాలు గురించి కేంద్ర హౌజింగ్, పట్టణాభివృద్ధి శాఖ స్మార్ట్ కార్యక్రమంలో భాగంగా రూపొందించిన పౌరుల సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. జీవన ప్రమణాలపై సర్వే ఇప్పటికే ప్రారంభం అయిందని, నగర ప్రజలు నగరానికి మంచి ర్యాంకు ఇచ్చే విధంగా సర్వేలో పాల్గొనాలన్నారు. సంబంధించి క్యూర్ కోడ్ ద్వారా గానీ, యుఆర్‌ఎల్ ద్వారా గానీ సర్వేలో పాల్గొనవచ్చునన్నారు. రాష్ట్రం పేరు, తెలంగాణ, హైదరాబాద్ నగరం పేరు తప్పని సరిగా ఎంచుకోవాలన్నారు. ఈజీ ఆఫ్ లివింగ్ పర్సెప్షన్ సర్వేలో పాల్గొని ఉత్తమ ర్యాంకు వచ్చే విధంగా కృషి చేయాలని కమిషనర్ తెలిపారు.

## అదృశ్యమైన యువకుడి ఆచూకీ లభ్యం

### ఊపిరి పీల్చుకున్న కుటుంబసభ్యులు, తండా వాసులు

**చిన్నశంకరంపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మూడురోజుల నుండి అటు కుటుంబసభ్యులకు, ఇటు పోలీసులకు కంటిమీద కునుకులేకుండా చేసిన యువకుని అదృశ్యం మిస్టరీని గురువారం ఎట్టకెలకు పోలీసులు చేదించారు. మంగళవారం కొర్విపల్లి తండాకు చెందిన సురేష్(20), అర్ధరాత్రి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. చెప్పులు, చరవాణి, దుస్తులు, ద్విచక్ర వాహనం చందంపేట గ్రామంలో ఉండటంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.




చిన్నశంకరంపేటలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ యాదగిరి రెడ్డి, సిఐ చంద్రశేఖర్‌రెడ్డి

సురేష్ బ్రతికున్నాడా, చంపేశారా అనే విషయం అందరికి తీవ్రఉత్కంఠ రేగింది. రంగంలోకి దిగిన పోలీసులు జాగిలంతో, అటు పోలీసులు 5 బృందాలుగా ఏర్పడి గ్రామాన్ని జల్లెడ పట్టారు. కొండ, కాలువ అనే తేడా లేకుండా బావుల్లో, రేవుల్లో, గజ ఈతగాళ్లతో వెతికిన యువకుని ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబసభ్యులు చందంపేట గ్రామంలో ఎక్కడ దాడికి పాల్పడుతారని స్థానిక ఎస్ఐ సుభాష్ గౌడ్ ఆద్వర్యంలో గ్రామంలో రెండు రోజుల పాటు పోలీస్ పికెట్ నిర్వహించారు. ఎట్టకేలకు గురువారం సాయంత్రం యువకుడు సురెష్ పోలీస్ స్టెషన్‌లో కనిపించడంతో అందరు ఊపిరి పిల్చుకున్నారు. తూప్రాన్ డీఎస్పి యాదగిరి రెడ్డి మిడియా సమావేశంలో మాట్లాడుతూ చందంపేట గ్రామానికి చెందిన ఓ యువతితో గత కొంత కాలంగా ప్రేమ వ్యవహారం ఉందని, మంగళవారం అర్ధరాత్రి ఆ యువతిని కలువడానికి సురేష్ వెళ్లాడు. అక్కడ వారిద్దరిని చూసి యవతి తండ్రి కర్రతో సురెష్‌పై దాడికి పాల్పడగా తప్పించుకోని చెరువు కట్టపై నుండి పారిపోయాడు. జాగిలం కూడ చెరువు కట్టవరకు వెళ్లి ఆగిపోయింది. గత రెండు రోజులుగా చేగుంట, తూప్రాన్ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ, దొరికింది తినుకుంటూ పంటపొలాల వద్ద పడుకోని ఉన్నాడు. బుధవారం అర్ధరాత్రి తన స్వగ్రామం కొర్విపల్లి తండాలోని తన పొలం వద్ద పడుకున్నట్లు సురెష్ పోలీసులకు తెలిపారు. అతని కోసం పోలీసులు, కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేస్తున్నారని తెలుసుకోని చిన్నశంకరంపేటకు వెళ్తుండగా రుద్రారం గ్రామ శివారులో సురేష్ ఎస్ఐ సుభాష్ గౌడ్ కంటపడగా, అతడిని పోలీస్ స్టెషన్‌కు తరించి విచారణ చేపట్టారు. యువతిని అతని కుటుంబ సభ్యులను విచారణ చేపట్టి దాడికి పాల్పడ్డ కారణాలను తెలుసుకోని తదుపరి చర్యలు తిసుకుంటామని డీఎస్పీ యాదగిరి రెడ్డి తెలిపారు. ప్రస్తుతం యువకుడు సురేష్ పోలీసుల అదుపులోనే ఉన్నాడు. రామాయంపేట సిఐ చంద్రశేఖర్ రెడ్డి, చిన్నశంకరంపేట ఎస్ఐ సుభాష్‌గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు. చిన్నశంకరంపేట ఎస్ఐ సుభాష్‌గౌడ్‌కు కొన్నిరోజుల క్రితం చెవికి సంబంధించిన శస్త్ర చికిత్స జరిగినా విధినిర్వహణలో పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ సూచించారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాడి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నారు. ఇందుకు జెఐసిఏ ద్వారా పాటి పెంపం పథకాన్ని తెలంగాణలో కూడా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాడి పశువుల కొనుగోలు, బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్లు, పాల ఉత్పత్తి పెంచడం, గ్రామ స్థాయిలో నాణ్యత పరికరాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, డెయిరీ ప్లార్లర్‌ల ఏర్పాటు తదితర వాటిపై కార్యాచరణ రూపొందించాలన్నారు. అంతేకాకుండా పాల శీతలీకరణ కేంద్రాల ఏర్పాటు, మౌలిక సదుపాయల కల్పన, నాణ్యమైన దాణా ఉత్పత్తి వంటి కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. రైతులకు తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కల్పించాలన్నారు. పాడి పశువుల కొనుగోలు, కొట్టాల నిర్మాణం, పశువులకు బీమా కోసం అధిక రుణ సదుపాయం కల్పించాలని చెప్పారు. పాల ఉత్పత్తిదారుల సంఘాలు, బ్యాంకులు, పాల ఉత్పత్తిదారుల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డెయిరీ చైర్మన్ భరత్‌కుమార్, పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్‌సిన్హా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు తలసాని, మల్లారెడ్డికి నార్కోటిక్ పరీక్షలు నిర్వహించాలి

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్



**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మంత్రులు తలసాని, మల్లారెడ్డిలకు నార్కోటిక్ పరీక్షలు నిర్వహించాలని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేల కొనుగోలులో కమిషనర్ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన విచారణ సిట్ ఆధీనంలోకి ఇంకా కొన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. 2014, 2019లో గెలిచిన కాంగ్రెస్ ఇతర పార్టీ ఎమ్మెల్యేలకి ఏం ఎర వేశారన్నది ప్రజలకు తెలియాలన్నారు. 2014 డిసెంబరులో తలసాని శ్రీనివాస్ యాదవ్ టిడిపి మెంబర్‌గా ఉండి మంత్రి పదవి చేపట్టారన్నారు. మల్లారెడ్డి కూడా 2016లో టిడిపి ఎంపిగా ఉండి, టిఆర్‌ఎస్‌లో చేరారన్నారు. సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో గెలిచి కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరినప్పుడు వీళ్లకు ఏం ఎరవేశారన్నారు. మర్రి రాజశేఖరరెడ్డికి మేడ్చేల్ నుంచి పార్లమెంట్ టికెట్ ఇవ్వడం, తలసాని సాయికిరణ్‌కి సికింద్రాబాద్ ఎంపి టికెట్ ఇచ్చారంటే ప్రలోబాలు నిజమే అన్నారు. సిట్ రిమాండ్ రిపోర్టు పిటిషనర్‌కి అందించాం. మేము బయటపెట్టలేదని చెబుతున్నారు. కోర్టు బయటపెట్టింది అని చెబుతారా? అంటూ ప్రశ్నించారు. కవితకి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రశ్న ఒక్కటే లిక్కర్ స్కాంలో ఉన్నారా? లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు సుప్రింకోర్టు అమూల్యమైన సమయం ఈడి సిబిఐ కేసులను కేటాయించాల్సి ఉందన్నారు. ఈడి సిబిఐ కేసులు పెట్టి జైల్లో పెట్టుకోవాలన్నారు. కానీ నాకు సంబంధం లేదు అని కవిత చెప్పడం లేదన్నారు.

## వాణిజ్య నల్లా కనెక్షన్ బకాయిలపై మరింత కఠినం

### వాటిని చెల్లించకపోతే కనెక్షన్‌లను తొలగించండి: జలమండలి ఎండి దానకిషోర్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** జలమండలి పరిధిలో వాణిజ్య (కమర్షియల్) నల్లా కనెక్షన్‌ల బకాయిల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, ఆరు నెలలు, ఆపై నుంచి బిల్లు చెల్లించని వాణిజ్య కనెక్షన్‌ల బకాయిలను వసూలు చేయాలని, చెల్లించకపోతే కనెక్షన్స్ తొలగించాలని జలమండలి ఎండి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. గురువారం జలమండలి ప్రధాన కార్యాలయంలో రెవెనూనయ తదితర అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి దానకిషోర్ మాట్లాడుతూ వాణిజ్య కనెక్షన్‌ల బకాయిలపైన దృష్టి సారించాలని సూచించారు. ఆరు నెలలు, ఆపై నుంచి బిల్లులు చెల్లించని వాణిజ్య కనెక్షన్‌ల నుంచి బకాయిలు వసూలు చేయాలని, బకాయిలు చెల్లించడానికి వాణిజ్య వినియోగదారులు సిద్ధపడకపోతే కనెక్షన్ తొలగించాలని స్పష్టం చేశారు. అయితే డొమెస్టిక్ స్లమ్ వినియోగదారులను బిల్లు చెల్లింపు కోసం ఒత్తిడి చేయకూడదని సూచించారు. అదేవిధంగా నాన్ ఫ్రీ వాటర్ స్కీం పరిధిలో ఉన్న కనెక్షన్ల బకాయిలపై దృష్టి సారించాలన్నారు. ఈ బకాయిలను సైతం వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే వీరికి 13నెలల బిల్లులను ప్రభుత్వం రద్దు చేసిందని, ఉచిత తాగునీటి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అనేక అవకాశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు.

# నేను అలంపూర్ బిడ్డనే..

● నడిగడ్డ నీళ్లు తాగిన, తుంగభద్రలో ఈత కొట్టినా..

● 17 వేల కి.మీ. పాదయాత్ర చేశా: బిఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



బహుజన రాజ్యాధికార సభలో ప్రసంగిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఢిల్లీకి రాజైనా తాను అలంపూర్ బిడ్డనేనని, నడిగడ్డ నీళ్లు తాగి, తుంగభద్ర నదిలో ఈత కొట్టానని బహుజనుల రాజ్యాధికారం కోసమే తన ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టినట్లు బిఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం అలంపూర్ పట్టణంలో బహుజనుల రాజ్యాధికార సభ కార్య క్రమం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మార్చి 6న సర్దార్ పాపన్నగౌడ్ పుట్టిన శిలాషాపూర్ నుండి పాదయాత్రను ప్రారంభించి 1300లగ్రామాల్లో పర్య టించి 17 వేల కి.మీ. పాదయాత్ర చేశానని లక్షల మంది ప్రజలను కలిసి వారి జీవితాలను ప్రత్యక్షంగా చూశారనని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దొరల పాలనకు చరమగీతం పాడి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కట్టబెట్టడం కోసమే తాను ఈ దీక్షకు పూనుకున్నానని బలహీన వర్గాల ప్రజలు బహుజన సమాజ్ పార్టీకి అండగా నిలబడి రాజ్యాధికారం కోసం బీఎస్పీని బలపర్చాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కేశవరావు, మహేష్, రాములమ్మ, రవిచందర్, దుగ్గన్నబాబు తదితరులు పాల్గొన్నారు.


# ఏజెన్సీలో మావోయిస్టుల కరపత్రాల కలకలం!

● టిఆర్ఎస్, కాంగ్రెస్, మరోప్రతిపక్ష పార్టీ నాయకులకు ప్రజల చేతిలో శిక్ష తప్పదు : మావోయిస్టు పార్టీ

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో మావోయిస్టుల పేరుతో కరపత్రాలు వెలయడం కలకలం సృష్టించింది. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న తరుణంలో మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ వారోత్సవాలను నిర్వహించాలని రెండు రోజుల క్రితమే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాన రోడ్డు వెంబడి కరపత్రాలు వెదజల్లడం సంచలనం అయింది. ఆ కరపత్రాలలో రాష్ట్ర కమిటీ పేరుతో టిఆర్ఎస్, కాంగ్రెస్, మరో ప్రతిపక్ష పార్టీకి చెందిన రాజకీయ నాయకులను హెచ్చరిస్తూ పద్ధతులు మార్చుకోవడం లేదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. అదే విధంగా ప్రజాసమస్యలను పక్కన పెట్టి లంపెండ్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా కాలానికి మావోయిస్టు పార్టీ పేరున కరపత్రాలు పడడం, పలు రాజకీయ పార్టీల్లో గుబులు రేపింది. అంతే కాకుండా గత ఏడాది క్రితం ఇదే డిసెంబర్ నెలలో రోడ్డు వెంబడి కరపత్రాలు వేశారు. మరుసటి ఏడాదికి రాజ కీయ నాయకుల పేర్లతో కరపత్రాలు వెలువడడం చెమటలు పట్టిస్తున్నది.

### ప్రజాకోర్టులో వారికి శిక్ష తప్పదు

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని పలు మండలాలకు చెందిన రాజకీయ నాయకులకు ప్రజాకోర్టులో శిక్ష తప్పదని మావోయిస్టు పార్టీ హెచ్చరించింది. ఈ క్రమంలో తాడ్వాయికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొల్లు దేవేందర్, అరెం లచ్చుపటేల్, తెరాసకు చెందిన ఆత్మచైర్మన్ దుర్గం రమణయ్య, ఏటూరునాగారానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇర్సావట్ల వెంకన్న, బోదెబోయిన బుచ్చయ్య, రామకృష్ణారెడ్డి, కావిరి అర్జున్, దారుణాలకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇసుక క్వారీల పేరుతో దందాలు చేస్తున్నారని మండిపడ్డారు. క్వారీ కమిటీల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, పలు దఫాలుగా హెచ్చరించాం .. అయినా పద్ధతులు మార్చు కోలేదు. ఇప్పటికైనా ఈ వ్యవహారాలు మానుకుని ప్రజాసమస్యలను పరిష్కరించాలని అన్నారు.



నాయకులను హెచ్చరిస్తూ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన కరపత్రం

### డిసిఒ అవినీతి బాగోతాన్ని ఆటకట్టిస్తాం

డీసీవో రాజకీయ నాయకులతో చేతులు కలిపి కోట్లకు పడగలెత్తాడని, ఆయన వ్యవహరిస్తున్న అవినీతి బాగోతాన్ని ఆటకట్టిస్తామని మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. అవినీతి పరులను అందలమెక్కిస్తూ న్యాయంగా పనిచేసే వాళ్ళకు అణగతొక్కుతున్నారని ఆరోపించారు. ములుగు జిల్లాల్లో ఆయన వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటికి తనకేమి కాదంటూ చెలాయిస్తున్నాడని ఆరోపించారు. తన కింద పనిచేస్తున్న వాళ్ళను తొలగిస్తూ అక్రమ పద్ధతిలో అడ్డదారుల్లో వ్యవహరించే వారితో చేతులు కలపడం పరిపాటిగా మారిందని అన్నారు. ఇప్పటికైనా లంచ గొండి వ్యవహారాన్ని మానుకుని ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడితే బాగుంటుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు వేసిన కరపత్రాలు సవాల్‌గా మారాయి. ఏడాది కాలానికి కరపత్రాలు పడడం వివిధపార్టీల నేతల్లో చెమటలు పడుతున్నాయి.

## 15 యేళ్లున్నా పెళ్లికి హైకోర్టు అనుమతి

**రాంచి, డిసెంబరు 1:** 15యేళ్ల అమ్మాయి పెళ్లికి అనుమతి ఇచ్చిన ఝార్ఖండ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 15యేళ్ల ఆ అమ్మాయి ముస్లిం అయినందున వారి మతాచారాల ప్రకారం పెళ్లి చేసుకునేందుకు అర్హురాలేనని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆ బాలిక పెళ్లికి అనుమతి ఇచ్చింది. ముస్లిం పర్సనల్ లా బోర్డు సూత్రాల ప్రకారం 15యేళ్ళు, అంతకుపైబడిన వయసు ఉన్న అమ్మాయిలకు పెళ్లి చేసుకునే స్వేచ్ఛ ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. ఇందులో వారి సంరక్షకుల జోక్యంతో పనిలేదని పేర్కొంది. ఓ ముస్లిం యువకుడు తన మతానికే చెందిన 15యేళ్ల అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడంటూ దాఖలైన క్వాష్ పిటిషన్‌ను ఝార్ఖండ్ హైకోర్టు విచారించింది. ఆ యువకుడి పేరు మహ్మద్ సోను. వయసు 24సంవత్సరాలు. బీహార్‌లోని నవాదా పట్టణ నివాసి. అయితే ఝార్ఖండ్‌లోని జుగ్ సలాయ్ ప్రాంతానికి చెందిన 15యేళ్ల బాలికను మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకున్నాడని ఆతడిపై కేసు నమోదైంది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు మహ్మద్ సోనుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ మహ్మద్ సోను ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించాడు. అయితే విచారణ సందర్భంగా అమ్మాయి తండ్రి మాట మార్చేశాడు. తాను ఈ పెళ్లిని వ్యతిరేకించడంలేదని, తన కుమార్తెకు తగిన వరుడ్ని కుదిర్చినందుకు అల్లాకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని కోర్టుకు వెల్లడించాడు. కొంత అవగాహనలేమి కారణంగా సోనుపై ఫిర్యాదు చేయాల్సివచ్చిందని వివరించాడు. అమ్మాయి కుటుంబం తరపు న్యాయవాది కూడా దీనిపై స్పందిస్తూ, ఈ పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించాయని కోర్టుకు విన్నవించారు. అనంతరం, న్యాయమూర్తి జస్టిస్ ద్వివేది ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. ముస్లిం అమ్మాయిల వివాహాలకు సంబంధించిన విషయాలు ముస్లిం పర్సనల్ లా బోర్డుకు సంబంధించిన వ్యవహారం అని తెలిపారు.

# గుజరాత్ కంటే తెలంగాణలో మెరుగైన పాలన

### హోంమంత్రి మహమూద్‌అలీ స్పష్టీకరణ

**హైదరాబాద్ (స్టేట్‌బ్యూరో), డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో లౌకికవాదం కొనసాగుతున్నదని, ఇందుకోసం సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని హోం శాఖ మంత్రి ఎండి.మహమూద్‌అలీ చెప్పారు. రాష్ట్రం బంగారు తెలంగాణగా మారిందని, గుజరాత్ రాష్ట్రం కంటే చాలా మెరుగుగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అనేక అవార్డు లభించాయని ఆయన గుర్తు చేశారు. ఈశ్వరీబాయి 104వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రవీంద్రభారతిలో ప్రముఖ సామాజిక కార్యకర్త కె.కె.రాజాకు ఈశ్వరీబాయి స్మారక పురస్కారాన్ని ప్రదానం చేసిన సందర్భంగా మంత్రి ప్రసంగించారు. ఈశ్వరీబాయి పేద, దళిత వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని, నాడు అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రం కోసం గళం విప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈశ్వరీబాయి ఆశయాలను సిఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని, ముఖ్యంగా దళితుల సంక్షేమానికి అనేక పథకాలు చేపట్టారని, దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారని మరో రెండు నెలల్లో ఆ విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. గొప్ప సామాజిక కార్యకర్త అయిన కె.కె.రాజా ఈశ్వరీబాయి స్మారక పురస్కారాన్ని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి ప్రసంగిస్తూ ఈశ్వరీబాయి ధీరవనిత అని ఆమె ఆశయాలను గీతారెడ్డి కొనసాగిస్తున్నారని అమలు చేస్తున్నారని చెప్పారు. రాజా జీవితం ఆదర్శప్రాయమైనదన్నారు. ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ జె.గీతారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులు, అభిమానులందరికి అభినందనలు తెలియజేశారు. సభలో బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, పద్మశ్రీ నర్ర రవి, దళిత సేన జాతీయ అధ్యక్షుడు జె.బి.రాజు, డాక్టర్ రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కె.కె.రాజాకు ఈశ్వరీబాయి స్మారక పురస్కారాన్ని అందజేస్తున్న మహమూద్‌ఆలీ. చిత్రంలో డాక్టర్ జె.గీతారెడ్డి, డా.కె.వి.రమణాచారి తదితరులు

## ఐసిస్ చీఫ్ అబూహాసన్ అల్ ఖురేషి హతం

### కొత్త చీఫ్‌గా అల్ హుస్సేన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కరడుగట్టిన ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ చీఫ్ అబు హాసన్ అల్ హాషిమి అల్ ఖురేషి హతమయ్యాడు. ఈ మేరకు ఉగ్రవాద సంస్థ ఓ ఆడియో ద్వారా ప్రకటించింది. ఇరాక్‌కు చెందిన హాషిమి దేవుడి వ్యతిరేకులతో జరిగిన యుద్ధంలో మరణించినట్లు ఐసిస్ పేర్కొంది. అయితే ఎప్పుడు? ఎక్కడ? అన్న వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఖురేషి హతమవడంతో అతడి స్థానంలో కొత్త చీఫ్‌గా అబు అల్ హుస్సేన్ అల్ హుస్సేని అల్ ఖురేషిని నియమించింది. ఐసిస్ చీఫ్ హతమైనట్లు ఆడియో ద్వారా వెల్లడించిన వ్యక్తే కొత్త చీఫ్ అని తెలుస్తోంది. ఖురేషి అనేది మహ్మద్ ప్రవక్త తెగను సూచిస్తుంది. ఖురేషి గురించి ఎలాంటి వివరాలు వెల్లడించకున్నా ఐసిస్ సీనియర్ లీడర్ అని మాత్రం తెలుస్తోంది. అబూ అల్ హాసన్‌కు ముందు ఐసిస్ చీఫ్‌గా వ్యవహరించిన అబూ ఇబ్రహీం అల్ హాషిమి అల్ ఖురేషి అమెరికా బలగాల దాడి నుంచి తప్పించుకునేందుకు తనను తాను పేల్చేసుకున్నాడు. ఫిబ్రవరిలో సిరియాలోని ఇడ్లిబ్ ప్రావిన్స్‌లో అమెరికా బలగాలు ఆయన ఉంటున్న ఇంటిని చుట్టుముట్టాయి. దీంతో మరో మార్గం లేక తనను తాను పేల్చేసుకున్నాడు.

## దివ్యాంగులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు హర్షణీయం

### ఉద్దేశపూర్వక ధర్నాలు, నిరసనలను ఖండిస్తున్నాం

#### దివ్యాంగుల ఐక్యవేదిక

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** వికలాంగుల సంక్షేమశాఖ స్వతంత్ర్యంగా నిర్వహించుటకు ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకున్నట్లు సంబంధింత మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రకటించడం హర్షణీయమని వికాలాంగుల ఐక్యవేదిక ప్రతినిధులు అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక ప్రతినిధులు శ్రీనివాసులు,రాజేందర్, రాజ్యలక్ష్మీ, మున్నా, కిరణ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మహిళా శిశు సంక్షేమశాఖలో ఉన్న తమను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించడాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు. 1983 నుంచి వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకశాఖ ఉండేదని 2016 జిల్లాల పునర్విభజనలో వికలాంగులశాఖను మహిళాశాఖలో కలిపారన్నారు. అప్పటి నుంచి జిల్లాల్లో వికలాంగులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. దీంతో ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా సానుకూల నిర్ణయం వచ్చిందన్నారు. వికలాంగుల విజ్ఞప్తిని గౌరవించిన సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, సహకార సంస్థ చైర్మన్ కె.వాసుదేవరెడ్డికి శాఖ ఉన్నతాధికారులకు ఐక్యవేదిక తరపున ధన్యవాదాలు తెలపుతున్నామన్నారు.

## రాజ్యాంగాన్ని సవరించైనా ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయాలి

### హక్కుల కోసమే యువత పోరాటం సాగాలి

#### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**ఎల్.బి.నగర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** లక్షలాదిమంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని రాజ్యాంగాన్ని సవరించి ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ జాబ్ చైర్మన్ నీలం వెంకటేష్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జా కృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో గురువారం జరిగిన నిరుద్యోగుల సమ్మేళనం కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలో 12వేల టీచర్ పోస్టులు, ప్రభుత్వ పాఠశాలలో 32వేల టీచర్ పోస్టులు, కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విద్యాలయాలలో పోస్టులను భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల యువత భవిష్యత్తును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని మండిపడ్డారు.

# నాణ్యమైన నల్లగొండ

>> ఫలితాలు సాధించినందుకు 26 మున్సిపాలిటీలు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకున్నాయని, దీనిని బట్టి దేశంలోనే మన మున్సిపాలిటీల పని విధానం తెలుసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మున్సిపాలిటీలో ఒక్కటైనా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఉండాలని, వచ్చే మార్చి 31లోగా పూర్తి చేయాలని తెలిపారు. హైద్రాబాద్‌తో సహా రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలలో 1700లకు పైగా అర్బన్ నర్సరీలు పెట్టుకున్నామని, ఇందుకు 10 శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగించుకుంటున్నామని, అవసరం ఉన్న చోట ఇంకా కొత్త నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని పనులు మంజూరయ్యాయి, ఎన్ని పనులు పూర్తి అయ్యాయి. పూర్తి కాని పనులను ప్రజాప్రతినిధులు, అధికారుల సమన వ్యయంతో ఎప్పటిలోగా పూర్తి చేసుకోవాలో నిర్ణయించడానికి ఉమ్మడి జిల్లా అభివృద్ధి సంక్షేమ సమావేశం మునుగోడులో జరుపుకుంటున్నట్లు తెలిపారు. పల్లె సీమలు ప్రగతిలో పోటీపడుతున్నాయని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా చేసిన పనులను ప్రజలకు వివరంగా తెలిసేలా చర్యలు తీసుకోవాలని, చేసిన ప్రగతిని ప్రజలకు వివరించాలని తెలిపారు. దేశంలో ఉపాధి పనుల కింద ఎక్కువ పనిదినాలను నిర్వహించింది తెలంగాణ రాష్ట్రమేనని, నిధుల విడుదలలో కేంద్రం ఎన్నో అవాంతరాలను సృష్టిస్తుందన్నారు. 2014 నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధి ప్రారంభమైందని మంచినీటి, సాగు నీటి సమస్యలు తీర్చుకున్నామన్నారు. ఎనిమిదేళ్లలో ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేశామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మీద ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఎంతో ప్రేమ ఉందని, ఇంటింటికి మంచినీరు అందించి ఫ్లోరోసిస్ అనేక బ్రహ్మరాక్షసిని కూకటి వేళ్లతో తొలగించారని, ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 907 కిలోమీటర్ల వెడల్పు గల సింగిల్ రోడ్డు పనులను డబుల్ రోడ్లుగా మార్చడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో రూ. 69.9 కోట్ల విలువ గల 70 రోడ్ల పనులు టెండర్ స్టేజిలో ఉన్నాయని, మునుగోడు నియోజకవర్గంలో 136 కిలోమీటర్లు సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా చేయడం జరిగిందని తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో 40 బ్రిడ్జి పనులు పూర్తి అయ్యాయని, 8 ఏళ్ల కాలంలో రాష్ట్రం మొత్తం మీద రోడ్ల మీద రూ. 20 వేల కోట్ల, భవనాలకు రూ. 5 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. చిట్యాల నుండి రామన్నపేట నుండి రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి బిటి రోడ్డు, మండలం కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు, జిల్లా కేంద్రం నుండి స్టేట్ లెవల్‌లో నాలుగు వరుసల రహదారి నిర్మాణం తప్పనిసరిగా ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. అందుకు అనుగుణంగా అభివృద్ధి కోసం, ఇతర పనులకు గత ఎనిమిదేళ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పంచాయితీరాజ్ పనులలో భాగంగా పిఎంజిఎస్‌వై కింద సిసి రోడ్ల పనులకు రూ. 209 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, సిఆర్ఆర్ కింద రూ. 19 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్ల పనులు, మరమ్మత్తులు, పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. రోడ్లను నష్టపరిచే కేజీ వీల్స్‌ను కట్టడి చేస్తూ గ్రామపంచాయితీ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకునేలా జిల్లా పంచాయితీ అధికారులు చర్య తీసుకోవాలని తెలిపారు. తండా అయినా, గ్రామపంచాయితీ అయినా తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తండాల నుండి గ్రామపంచాయితీలకు వెళ్లే లింకు రోడ్లను కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామపంచాయితీ ట్రాక్టర్ల ద్వారా పనులు చేపట్టి గ్రామపంచాయితీలకు ఆదాయం పెరిగేలా, ట్రాక్టర్ బకాయిలు తీర్చుకునేలా పనులు చేపట్టాలని, తడి, పొడి చెత్త సేకరణ ద్వారా డంపింగ్ యార్డులలో ఎరువుల తయారీతో పాటు గ్రామపంచాయితీల ఆదాయం పెంచుకోవాలన్నారు. మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో మైదాన ప్రాంతంలో ఎక్కువ మంది గిరిజనులు నివసిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయితీలు, తండాలు గ్రామపంచాయితీలుగా ఏర్పాటైన చోట రోడ్లు వేయడానికి ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఐటిడిఎ పరిధిలో రూ. 476 కోట్లతో అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు ఇస్తే మంజూరు చేస్తామన్నారు. గత 75 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత జరిగిందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మూడు గిరిజన భవన్‌లకు రూ. 1.20 కోట్లతో మంజూరు చేసినట్లు తెలిపారు.

86 ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, మినీ గురుకులాలు, పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో 25 వేల మంది విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 3146 కొత్త గ్రామపంచాయితీలు గిరిజనులకు రిజర్వు చేసినట్లు తెలిపారు. 207 తండాలు గ్రామపంచాయితీలుగా మార్చినట్లు తెలిపారు. రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ ద్వారా గ్రామపంచాయితీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిలు ప్రసంగించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల జడ్పీ చైర్మన్లు బండా నరేందర్‌రెడ్డి, గుజ్జ దీపిక యుగంధర్‌రావు, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, రవీంద్రకుమార్, నోముల భగత్, భాస్కర్‌రావు, బొల్లం మల్లయ్యయాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్లు వినయ్ కృష్ణారెడ్డి, పమేలా సత్పతి, హేమంత్ కేశవ్ పాటిల్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యుపిలో కార్పెట్ ఫ్యాక్టరీ నుంచి ఏడుగురు బాల కార్మికులకు విముక్తి

### ఫ్యాక్టరీ యజమాని సునీల్‌కుమార్‌పై కేసు నమోదు

**భదోహి, డిసెంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లో మీర్జాపూర్ జిల్లాలోని ఓ కార్పెట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఏడుగురు బాల కార్మికులను మానవ అక్రమ రవాణా వ్యతిరేక బృందం (ఎహెచ్‌టియు), ఓ పోలీసు బృందం కలిసి రక్షించినట్లు గురువారం అధికారులు తెలిపారు. ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఏడుగురు బాల కార్మికులు అరారియా, బిహార్ ప్రాంతాలకు చెందిన వారని ఆ అధికారులు తెలిపారు. తమకు విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు సునీల్‌కుమార్ మౌర్యకు చెందిన కార్పెట్ ఫ్యాక్టరీపై ఎహెచ్‌టియు బృందం బుధవారం దాడి నిర్వహించి ఆ బాలకార్మికులను కాపాడిందని లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి జైప్రకాశ్‌సింగ్ తెలిపారు. ఎహెచ్‌టియు బృందం కార్పెట్ ఫ్యాక్టరీపై దాడి చేసినప్పుడు మిగతా వారితో కలిసి సునీల్‌కుమార్ మౌర్య పారిపోయాడని, అయితే ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఏడుగురు బాల కార్మికులను పోలీసు, ఎహెచ్‌టియు బృందాలు కాపాడాయని, వీరంతా 9 నుంచి 15 యేళ్ల వయసు వారని ఆయన అన్నారు. కార్పెట్ ఫ్యాక్టరీ నుంచి కాపాడి తీసుకువచ్చిన ఆ ఏడుగురు బాల కార్మికులను శిశు సంక్షేమ కమిటీ ముందు హాజరు పరిచి అనంతరం వారిని బాలల సంరక్షణ కేంద్రానికి పంపినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా.. అక్రమంగా బాలలతో పనిచేయిస్తున్నందుకు గాను కార్పెట్ ఫ్యాకర్టీ యజమాని సునీల్‌కుమార్ మౌర్యపై బాల కార్మిక వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేశారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పాలన, ప్రజాసేవ మరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### పిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు పాలన, ప్రజా సేవ చేయడం లేదని టిపిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు.గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమస్యలను పట్టించుకోకుండా ఎవరిని ఎప్పుడు అరెస్టు చేయాలని, ఎప్పుడు దాడులు చేయాలని చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలులో బిఎల్ సంతోష్ తుషార్‌లను అరెస్టు చేయలేదన్నారు. కేవలం పొలిటికల్ డ్రామా ఆడుతున్నారన్నారు. గతంలో ఆరోపణలు వస్తే అరెస్టు చేసింది. కానీ ఇప్పుడు ఎఫ్ఐఆర్‌లో పేర్లు ఉన్న అరెస్టు చేయరన్నారు. ఈడి ఐటి, సిబిఐ, సిట్ దాడులు తప్ప ఏం జరలేదన్నారు. టిఆర్‌ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్ రూం, నిరుద్యోగ భృతి అమలు చేయలేదన్నారు. సిఎం ఎప్పుడైనా సమస్యల మీద మీడియా సమావేశం పెట్టారా? అంటూ ప్రశ్నించారు. ధరణి సమస్యల మీద పోరాటం చస్తే దాని పక్కదారి పట్టించేందుకు షర్మిల వ్యవహారం ముందుకు తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ ఎక్కడ పోరాటం మొదలు పెడుతుందో అన్ని పార్టీలు కలిసి డ్రామా ఆడుతున్నారు. నిల్లధనం నిల్వాలు పెరుగుతున్నా సమాధానం చెప్పారన్నారు. రాందేవ్ బాబా మహిళలకు కించపరిచే విధంగా మాట్లాడితే బిజెపి నోరు మెదపడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఉక్కు కర్మాగారం, ఐటిఐఆర్ పోరాటం చేయాలన్నారు.

## రాష్ట్రంలో అక్రమ భూకబ్జాలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం

### పర్యావరణ జలవనరుల భూపరిరక్షణ కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న అక్రమ మైనింగ్‌లు అందుకోసం జరుగుతున్న భూకబ్జాలపై త్వరలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు పర్యావరణ జల వనరుల భూ పరిరక్షణ కమిటీ తెలిపింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో అక్రమ మైనింగ్, భూకబ్జాలను అరికట్టడమే లక్ష్యంగా కమిటీని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు ప్రసన్నరెడ్డి, ప్రధాన కార్యదర్శి కార్తీక్ రాజు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ మైనింగ్ వల్ల ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని అన్నారు. ఓవైపు పర్యావరణాన్ని పరిరక్షిస్తున్నాం అంటూనే కొందరు రాజకీయ నాయకులు పర్యావరణానికి తీరని హాని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జిల్లా మండల స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి భూకబ్జాలు అక్రమ మైనింగ్‌లపై న్యాయపోరాటంతోపాటు ప్రజా పోరు చేస్తామని చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రాం ప్రసాద్, డి.శ్రీనివాస్‌రావు, సిహెచ్ మహేష్, ఇ. మహేందర్ యాదవ్, యం.డి పతూర్ రెహ్మాన్, సిహెచ్ దాసు, అదిత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 9 కొత్త మెడికల్ కాలేజీలకు 3,897 పోస్టులు మంజూరు

### ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరగడానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా రాష్ట్రంలో వచ్చే ఏడాది కొత్తగా ఏర్పాటు చేయనున్న మెడికల్ కాలేజీల్లో బోధన, బోధనేతర సిబ్బంది భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 9 మెడికల్ కాలేజీల్లో 3,897 పోస్టులను భర్తీ చేసుకోవడానికి అనుమతిస్తూ ఆర్థిక శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాకొక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తూ వైద్యం, వైద్య విద్యను పటిష్టం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేయబోయే మరో 9 మెడికల్ కాలేజీల్లో 3897 పోస్టులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో మెడికల్ కాలేజీకి వివిధ కేటగిరీల్లో కలిపి 433 పోస్టులను మంజూరు చేసింది. రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, కొమురం భీమ్ ఆసిఫాబాద్, జనగాం, నిర్మల్ జిల్లాల్లో మెడికల్ కాలేజీలకు, వాటి అనుబంధ ఆసుపత్రుల కోసం ప్రభుత్వం పోస్టులను మంజూరు చేసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రారంభించిన 12 మెడికల్ కాలేజీలు సహా, కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీల కోసం ఇప్పటి వరకు డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో మొత్తం 15,476 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యంతోపాటు వైద్య విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే.. రాష్ట్రం ఏర్పడిన వెంటనే సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్, సిద్దిపేట, నల్గొండ, సూర్యాపేటలో 4 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. తరువాత మరో 8 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది మరో 9 మెడికల్ కాలేజీలను ప్రారంభించాలని నిర్ణయించినందున.. వాటిల్లో పోస్టుల భర్తీ కోసం 3897 పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

**ఆరోగ్య తెలంగాణ దిశగా అడుగులు: మంత్రి హరీశ్‌రావు**

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం, వైద్య విద్యను అందించే లక్ష్యంలో 9 కొత్త మెడికల్ కాలేజీలకు పోస్టులను మంజూరు చేయడం ఒక ముందడుగు అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఆరోగ్య తెలంగాణ దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్నారు.

## భారత్‌లో డిజిటల్ రూపీని ఆవిష్కరించిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** భవిష్యత్‌లో కరెన్సీ నోట్లు కనిపించకపోవచ్చన్న నిపుణుల మాటలు నిజమే అనిపిస్తున్నాయి. అనేక దేశాలు డిజిటల్ కరెన్సీలను అమల్లోకి తెస్తుండడమే అందుకు కారణం. ఇప్పటికే ఆన్‌లైన్ చెల్లింపులతో కరెన్సీ నోట్ల వినియోగం చాలా వరకు తగ్గింది. డిజిటల్ కరెన్సీ రాకతో కరెన్సీ నోట్లు చరిత్రగా మారనున్నాయి. తాజాగా భారత్‌లోనూ డిజిటల్ కరెన్సీ రంగప్రవేశం చేసింది. రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నేడు దేశంలో డిజిటల్ రూపీని ఆవిష్కరించింది. డిజిటల్ రూపీ కోసం ఆర్‌బిఐ 8 బ్యాంకులతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఈ భాగస్వామ్యం కార్యరూపం దాల్చనుంది. డిజిటల్ రూపీని దేశ ప్రజలకు పరిచయం చేసే తొలిదశలో ఆర్‌బిఐ ఎస్బీఐ, ఐసిఐసిఐసిఐ బ్యాంక్, యెస్ బ్యాంక్, ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్‌లతో కలసి పనిచేయనుంది. ప్రస్తుతానికి ఇది పైలెట్ ప్రాజెక్టు కింద ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, భువనేశ్వర్ నగరాల్లో అమల్లోకి తెస్తున్నారు. తదుపరి దశలో డిజిటల్ కరెన్సీని అహ్మదాబాద్, గాంగ్‌టక్, గువాహటి, హైదరాబాద్, ఇండోర్, కొచ్చి, లక్నో, పాట్నా, సిమ్లా నగరాలకు విస్తరించనున్నారు.

## చెక్కులను రీవాలిడేట్ చేయాలని బ్యాంకులకు ప్రభుత్వం ఆదేశం: సిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటంలో అసువులు బాసిన పంజాబ్,హర్యానాకు చెందిన 709 మంది రైతులకు సిఎం కెసిఆర్ చెక్కులు పంపిణీ చేశారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ తెలిపారు. 22మే, 2022 రోజున 1010 చెక్కులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అయితే, చెక్కులు నగదు రూపంలోకి మారడం లేదని తప్పుడు ప్రచారం జరిగిందని, ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం తక్షణం స్పందించి విచారణ చేసిందని, మొత్తం 1010 చెక్కుల్లో 814 చెక్కులను నగదు చెల్లింపు ఇప్పటికే జరిగాయన్నారు. బ్యాంకు నిబంధనల మేరకు నిర్దేశిత మూడు నెలల సమయం లోపల ఆయా చెక్కులను బ్యాంకుల్లో డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, అలా చేయకపోవడం వల్ల మిగతా కొన్ని చెక్కులను నగదు చెల్లింపులు నిలిపివేసినట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. అయితే, చెక్కులు నిర్ణీత సమయంలో డిపాజిట్ చేయక పోవడం వల్ల జరిగిన సాంకేతిక పొరపాటే తప్ప మరొకటి కాదన్నారు. ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే మిగతా చెక్కులకు మరికొంత సమయం ఇచ్చి... నగదు చెల్లింపులు జరిగేలా అనుమతి ఇవ్వాలని(రీవాలిడేట్ చేయాలని) ప్రభుత్వం ఆయా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇంకా ఈ విషయానికి సంబంధించి మరింత సహాయం కోసం ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ(రెవెన్యూ డిపార్ట్‌మెంట్) రాంసింగ్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## కాంగ్రెస్, బిజెపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం

### 7న జగిత్యాలకు సిఎం రాక: మంత్రి హరీశ్‌రావు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఈనెల 7న జగిత్యాల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మొదట టిఆర్ఎస్ 100 కోట్లతో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసి, నూతనంగా నిర్మించిన జగిత్యాల కలెక్టర్ సముదాయాన్ని ప్రారంభించనున్నారని వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. అనంతరం అధికారులతో ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మోతె బహిరంగ సభలో పాల్గొంటారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగిత్యాల పర్యటన దృష్ట్యా ఐడిఓసిలో ఏర్పాట్లను మంత్రులు తన్నీరు హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ కవిత, స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్‌లు, జిల్లా కలెక్టర్ జి.రవి, ఎస్పీ సింధూ శర్మలతో కలిసి పరిశీలించారు. అనంతరం మోతెలో బహిరంగ సభాస్థలాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. సభ సజావుగా జరిగేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచనలు చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్,బిజెపి హయాంలో రాష్ట్రాలు ఏమాత్రం అభివృద్ధి చెందలేదని,తెలంగాణ రాష్ట్రంలో నేడు 33 జిల్లాలలో 33 మెడికల్ కాలేజి ఏర్పాటు చేస్తున్నామని సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టితో విద్య వైద్యరంగంపై ఎంతో ఖర్చు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బాధ్యతలను చేపట్టడం వల్లే జగిత్యాల ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం జగిత్యాల జిల్లాను సాకారం చేసుకున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.

# టార్గెట్ నేతలు జరభద్రం

### అడుగడుగున నిఘా.. అంతా అప్రమత్తం

### నేటి నుండి పిఎల్‌జిఎ వారోత్సవాలు

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో అంతా అలజడి నెలకొంది. ఇటీవల జరిగిన వరుస హత్యాఘటనలు మరువకముందే వచ్చిపడిన వార్షికోత్సవాలతో ఏజెన్సీ ప్రాంత ప్రజల్లో గుబులు పట్టుకుంది. ఎప్పుడు ఎటు నుండి ఏ ప్రమాదం వచ్చి పడుతుందో అన్న ఆందోళన సర్వత్రా వ్యక్తం అవుతుంది. పోలీసులు భద్రత బలగాలు నిత్యం నిఘా నీడలో మన్యం ప్రాంతాన్ని కట్టుదిట్టమైన భద్రత నడుమ పహారా కాస్తున్నా .. ఇటీవల చోటుచేసుకున్న వరుస సంఘటనలు పోలీసులకు మింగుడి పడని విషయంగా మారింది. ఈ వరుస సంఘటనల నుండి తేరుకునేలోపే పిఎల్‌జీఏ వార్షికోత్సవాలు మొదలవుతుండడంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి ఆదిశగా అడుగులు వేస్తున్నారు.

నేటి నుండి వారం రోజుల పాటు జరగనున్న మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) 22వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని గడిచిన వారం రోజులుగా మావోయిస్టులు విస్తృత ప్రచారం చేపట్టారు. వారోత్సవాల విజయవంతానికి కేంద్ర, రాష్ట్ర జిల్లా, డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో పత్రికలకు లేఖలు విడుదల చేసి వాడవాడలా ఘనంగా జరుపుకోవలని పిలుపునిచ్చారు. మన్యం ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని నిఘా కట్టుదిట్టం చేసి ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా పోలీసులు చర్యలు చేపట్టినప్పటికి వరుస హత్యలు చోటుచేసుకోవడం ఒక్కసారి నిఘా వ్యవస్థే నివ్వెరపోయింది అంటే మావోయిస్టుల అడుగులు (చర్యలు) అంతు చిక్కని విషయంగా మారింది. దీంతో తస్మాత్ జాగ్రత్త అన్న సంకేతాలు వ్యక్తం అవుతున్నాయి.

**అడుగడుగునా అంతా నిఘా**

పీఎల్‌జీఏ వార్షికోత్సవాల నేపథ్యంలో పోలీసులు నిఘాను కట్టుదిట్టం చేశారు.



**తన స్టామినా ఏంటో , తనకు ఏ పాత్రలు సెట్ అవుతాయో తెలుసుకుని, ఆ దిశగా సాగిపోతున్న హీరో .. మిగిలినవారికి దొరకని ఛాన్స్ ఒకటి అడివి శేష్‌కు దొరికింది.. హీరోలు నిర్మాతలుగా మారితే ఆ సినిమాకు హీరోగా అడివి శేష్‌నే తీసుకోవటం, మహేష్‌బాబు తీసిన మేజర్‌కు శేష్‌నే హీరో.. నాని తీసిన హిట్2కు కూడ డిటో.. త్వరలో నాగ్ తీయబోతున్న సినిమాలోనూ శేష్ హీరో.. హిట్ 2 సినిమా విడుదల నేపథ్యంలో అడివి శేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..**

## నాకు సినిమా తప్ప మరోటి పట్టదు..

**హిట్2 విషయంలో కొంచెం టెన్షన్‌గా కన్పిస్తున్నారు?**

ఏ సినిమా టైమ్‌లో అయినా ఇలాగే ఉంటాను. కావాలంటే మేజర్ ప్రమోషన్ వీడియోలు చూడండి.. అది బై డిఫాల్ట్ నాలో ఉంది. విడుదల కు ముందు టెన్షన్ పడటం, ఎంతకూ చేస్తున్నదే చేస్తూ ఉండటం,, నిర్మాత వదిలేస్తే ఆ సినిమా అలా చేస్తూనే ఉంటాను.. ఒకటికి పది వేల వెర్షన్లు ..

**ఎందుకు అలా? మీ వర్క్ మీద మీకు నమ్మకం లేకనా? సంతృప్తి పాయింట్ అన్నది లేకనా?**

నమ్మకం అని కాదు. ఇంకా బెటర్, ఇంకా బెటర్ అని అనుకుంటూనే ఉంటాను. అదే సమస్య.. ఎక్కడో విన్నాను. నిరంతరం ప్రాక్టీస్ చేస్తేనే సచిన్ కాగలం అని.. సచిన్‌ను కావాల నుకుంటున్నాను.

**అంతేనా హిట్2ను హిట్ చేసి తీరాల్సిన బాధ్యత మీద ఉందను కుంటున్నారా?**

అదేం లేదు.. ఏ సినిమా చేసినా హం డ్రెడ్ పర్సంట్ ఇవ్వటానికి చూస్తాను.

**థ్రిల్లర్ అంటేనే ఓ సెట్ ఆఫ్ ఆడియెన్స్‌కు పరిమితం అవుతాయి.. హిట్2 ఆ విషయంలో మరీ లిమి టెడ్ అవుతుందని ఏమైనా అన్పి స్తోందా?**

థ్రిల్లర్లకు ఆ సమస్య ఎపుడూ ఉం టుంది.. సాధారణంగా థ్రిల్లర్ సినిమాల్లో కిల్లర్‌కు కూడ ఒక ఫ్లాష్‌బ్యాక్ , మోటివ్ సెట్ చేస్తూ ఉంటారు. అలాంటిది ఏమీ లేకుండా హిట్2 డిజైన్‌చేశాను. ఎవరుచంపారు. అన్నది కాకుం డా ఎందుకు చంపారు అన్నది కీలకంగా ఉంటుంది.. అందు వల్ల రెగ్యులర్ యూత్ ఆడియెన్స్ టికెట్‌లతో పాటు అదనపు టికెట్లు కూడ తెగుతాయనే అనుకుంటున్నాను..

**మీకంటూ మీకు నప్పే పాత్రలు , సినిమాలు సెట్ చేసుకున్నారు.. మొత్తానికి ఓ లైన్‌లోకి ఒదిగిపోయారు. మరి దీనిని విస్తరించుకుంటూ ముందుకు వెళ్లే ఆలోచనలు ఉన్నాయా?**

కచ్చితంగా కొంచెం కొంచెంగా పెంచుకోవాలనే చూస్తున్నాను.. మేజర్ అలాంటి ప్రయత్నమే. త్వరలో ఓ ఆస్కార్ అవార్డు సినిమాను తెలుగులో చేస్తున్నాను. పాన్‌ఇండియా లెవల్‌లో ఉంటుంది.. అన్నపూర్ణ సంస్థతో పాటు ఓ హాలీవుడ్ సంస్థ కూడా ఈసినిమాతో ఇక్కడ పరిచయం అవుతోంది. చాలా రఫ్ క్యారెక్టర్ అందులో నాది.

**హీరోలు సినిమా నిర్మించాలంటే మీరే గుర్తుకొస్తారు?**

అదేదో అలా సెట్ అవుతోంది. నా వర్క్‌మీద నమ్మకం అని అనుకుంటాను. అది నా అదృష్టం

**హిట్2 అయిన తర్వాత కూడ ఇంకా సినిమాలేనా? పెళ్లికి గ్యాప్ ఏమైనా తీసుకుంటారా?**

పెళ్లి ఆలోచన అంతగా లేదు.. ఎందుకంటే ఇంట్లో అమ్మ నాన్నకే సమయం ఇవ్వలేకపోతున్నాను.. నాకు సినిమా తప్ప మరోటి పట్టదు..



పార్టీలకు కూడ దూరం.. అందువల్ల ఇపుడైతే పెళ్లి గురించి ఆలోచన లేదు.. చేసుకోవాలి. ఇక తర్వాత పెళ్లే అని ఎప్పడయినా అన్పిస్తే అపుడు ఉంటుంది.

**సినిమాలో మీరు ఉంటే స్క్రిప్టు కెలికేస్తారనే భయం దర్శకులకు ఉంటుందా?**

నేను కెలకను.. నేను రైటర్‌గా ఉన్న సిని మాలకు ఎలాగూ అలా అనుకునే అవ కాశం ఉంటుంది.. రైటింగ్ చేయని హిట్ 2 లాంటి సినిమాల విషయంలో అనేక సందేహాలు వ్యక్తం చేస్తాను.. వాటికి సమాధానాలు వస్తే చేయి కాదు వేలు కూడ పెట్టనక్కర్లేదు. హిట్ 2 సినిమా విషయంలో నా సందేహాలకు దర్శకుడు స్క్రిప్టులోనే సమా ధానాలు ఇచ్చేశారు. అందువల్ల ఈసినిమాకు నేను హీరోను మాత్రమే.

**ఇంకా ఎన్నాళ్లు ఇలా సటిల్ట్ పెర్ఫామెన్స్, ఫ్లర్టింగ్, లిప్ లాక్స్. .బోర్ కొట్టేస్తే..?**

అలా అని కాదు. అమెరికాలో పుట్టి పెరగటం వల్ల సటిల్డ్ పెర్ఫామెన్స్ అలవాటు.. ఈసినిమాలో కాస్త దాన్ని దాటి చేశాను.. మిగిలినవన్నీ కథకు అనుగుణంగానే తప్ప కావాలని కాదు.

# రష్యాలో ఐకాన్‌స్టార్!



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం తన 'పుష్ప' మూవీ ప్రమోషన్స్ కోసం రష్యాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే.. ఆయనతో పాటు యూనిట్ . చిత్ర దర్శకుడు సుకుమార్, హీరోయిన్‌రష్మిక మందన్నా నిర్మాతలు కూడ ఉన్నారు. అక్కడ ఈచిత్రం టీం మీడియా సమావేశాలు, ఇతర కార్యక్రమాలు అన్నీ సోషల్ మీడియా ద్వారా వైరల్ అవుతున్నాయి.. తాజాగా బన్నీ ఫొటో ఒకటి వైరల్ అవుతోంది.. ఐకాన్‌స్టార్ అనే పేరుకు తగ్గట్టుగా ఈ ఫొటోలోఆయన కన్పిస్తున్నారంటూ అక్కడి మీడియా పేర్కొం టోంది.. రష్యాలో ఈ రేంజ్ స్టైల్, బాడీ లాంగ్వేజ్ తో అక్కడి వారిని కూడ ఆయన ఆశ్చర్య పరుస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అక్కడ పదలు కొద్దీ ప్రీమియర్ షోలకు, ప్రమోషనల్ మీడియా సమావేశాలకు అల్లు అర్జున్‌తోపాటు యూనిట్ సభ్యులు హాజరుకాబోతున్నారు.

# 'రిపీట్' మూవీ ఓ సరికొత్త థ్రిల్లర్: హీరో నవీన్‌చంద్ర

హీరో నవీన్ చంద్ర నటించిన కొత్త చిత్రం 'రిపీట్'. మధుబాల కీలకపాత్రలో నటిస్తున్నారు, సత్యం రాజేస్, మైమ్ గోపి, స్మృతి వెంకట్, అచ్యుత్‌కుమార్ తదితరులు ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.. ఫీజీ ముత్తయ్య, విజయ్ పాండే నిర్మించిన ఈచిత్రానికి అరవింద్ శ్రీనివాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. గురువారం ఈచిత్రం డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.. ఈసందర్భంగా చిత్రంలో నటించిన అనుభవనాలను హీరో నవీన్ చంద్ర తెలిపారు. ఆయన మాటల్లోనే.. ఈసినిమాను దెజావు పేరుతో తమిళంలో రూపొం దించారు. దాన్నుంచి తెలుగులోకి రిపీట్ మూవీగా చేశారు. రియల్ ఇన్ సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కించిన చిత్ర మిది.. గురు వారం నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవు తోంది. ఈసినిమా చూస్తున్న వాళ్లు నాకు రాత్రి నుంచే స్క్రీన్ షాట్స్ పంపుతున్నారు. స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు ఎంగేజింగ్‌గా ఉందని చెబుతున్నారు. ఈ సినిమాలో విక్రమ్ అనే క్యారెక్టర్ లో నటించాను.. ఒక మూడ్‌లో సెటిల్డ్‌గా పెర్ఫార్మ్ చేయాల్సి న క్యారెక్టర్ ఇది. ఇలాంటి కథల్లో నటించేటపుడు ఏకబిగిగా షూటింగ్ చేసేయాలి. కొద్దిరోజులు మరో సినిమాకు పనిచేసి ఇక్కడి కొస్తే ఆ ఫీల్ ఉండదు.. అందుకే డే అండ్ నైట్ షూటింగ్ చేసి ఈసినిమాను కంప్లీట్ చేశాం.. రిపీట్ మూవీలో మధుబాల గారితో కలిసి పనిచే యటం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నేను ఆవిడకు అభిమానిని... ఒక ఫ్యాన్‌బాయ్ లాగా ఆమెతో కలిసి నటించాను.. నవీన్ జీ అని పిలిచేది.. నేను రాత్రిళ్లు షూటింగ్ చేయటం చూసి ఆమె ఇన్‌స్పైర్ అయి తను రెండు రోజులు నైట్ షూట్స్ చేశారు. కెరీర్ బిగినింగ్‌లో ఇలా రెస్ట్ లేకుండా షూటింగ్స్ చేశామని, మళ్లీ ఈసినిమాకు అలా పనిచేశామని ఆమె చెప్పింది.. అందరితో చాలా గౌరవంగా సరదాగా ఉంటారు మధుబాల గారు. ఈసినిమా తెలుగు వెర్షన్ చేస్తున్నపుడు నా సీన్స్, డైలాగులు తెలుగులో షూట్ చేశాం. సత్యం రాజేష్ కీరోల్ చేశాడు.. మా దర్శకుడు చాలా సింపుల్.. ఈ కథకు ఉన్నంత బడ్జెట్‌లో కాంపాక్ట్‌గా రూపొందించారు. నేను డైరెక్టర్, కెమెరామెన్ కలిసి మంచి అండర్ స్టాండింగ్‌తో వర్క్‌చేశాం.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో నా మూవీస్, వెబ్‌సిరీస్‌లు బ్యాకటు బ్యాక్ వస్తున్నాయి.. హాట్‌స్టార్ చూసేవాళ్లంతా నా మూవీస్ ఫాలో అవుతున్నారు. ఇటీవల పరంపర రిలీజైంది.. దాంతో నాకు మంచి గుర్తింపు వచ్చింది.. ప్రస్తుతం వీరసింహారెడ్డి, రామ్‌చరణ్-శంకర్ చిత్రాలతోపాటు మరిన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు చేస్తున్నాను. ఓటిటి, మూవీ ఏదైనా నటుడిగా బాగా పెర్ఫార్మ్ చేయటమే నా బాధ్యత.



# 'తిరగబడరా సామి' ప్రారంభం

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరా సామి'.. సురక్ష ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా పతాకంపై నిర్మాత మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం పూజా కార్య క్రమాలు గ్రాండ్‌గా ప్రారంభమయ్యాయి.. నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్ క్లాప్ ఇవ్వగా,



ప్రముఖ నిర్మాత కెఎస్ రామారావు కెమెరా స్విచ్చాన్ చేశ్శారు.. మరో ప్రముఖ నిర్మాత పోకూరి బాబూరావు స్క్రిప్టును అందించారు. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడ కాశీ విశ్వనాద్, దర్శకుడు వీరశంకర్, గోనంగి సుబ్బారావు, నర్రాశివాసు, రాజా వన్నెంరెడ్డి, బెక్కం వేణుగోపాల్, నిర్మాతల సంఘం కార్యదర్శి టి. ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాత డి.ఎస్‌రావు, జీవిత రాజశేఖర్ పాల్గొన్నారు. ఈచిత్రానికి జెబి సంగీతం అందిస్తున్నారు. జవహర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తు న్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా బెక్కం రవీందర్ వ్యవహరిస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రం త్వరలోనే చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

# 'ముఖచిత్రం' ట్రైలర్

వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్, అయేష్ ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు.. దర్శకుడు సందీప్ రాజ్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే మాటలు అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని నిర్మాత ఎస్.కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్ , మోహన్ యల్ల నిర్మిస్తున్నారు. ఈసినిమాతో గంగాధర్ దర్శకుడిగా టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు. ఈసినిమా ఈనెల 9న



విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు సాయిరాజేష్ మాట్లాడుతూ, నేను తప్ప కలర్‌ఫొటో చిత్రానికి పనిచేసిన వాళ్లందరూ ఈసినిమాలో ఉన్నారని అన్నారు. సందీప్ రాజ్ మరోసారి ఓక్లాసిక్ మూవీ చేశాడని ఆశిస్తున్నా అన్నారు. చిత్ర దర్శకుడు గంగాధర్ మాట్లాడూత, ముఖ చిత్రం చిన్న చిత్రంగా మొదలైంది కానీ విశ్వక్‌సేన్ మా టీంలోకి వచ్చాక పెద్దసినిమా అయ్యిందన్నారు టీజర్ కట్ చేసి ఆయనకు చూపించినపుడు నా పాత్ర ఏంటి అని కూడ అడగకుండా ఈసినిమా నేను చేస్తాన మీరు షూటింగ్ డేట్ ఫిక్స్ చేసుకోండి అని అన్నారని తెలిపారు. సంగీత దర్శకుడు కాలభైరవ, హీరోయిన్లు అయేషా ఖాన్, ప్రియా వడ్లమాని, వికాస్ వశిష్ట, సందీప్ రాజ్, ఎస్కేఎన్, విశ్వక్‌సేన్ తదితరులు మాట్లాడారు.




# జిన్నా: ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్



లేటెస్ట్‌గా ఈ దీపావళి కానుకగా టాలీవుడ్‌లో వచ్చినటువంటి చిత్రాల్లో మంచు వారి డైనమిక్ హీరో మంచు విష్ణు హీరోగా పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా అలాగే సన్నీలియోన్ మరో కీలకపాత్రలో నటించిన చిత్రం జిన్నా.. దర్శకుడు హత్యా తెరకెక్కించిన ఈ చిత్రం హారర్ అండ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా అయితే వచ్చింది. మరి ఆడియెన్స్‌ను థియేటర్లలో థ్రిల్ చేసిన ఈ చిత్రం ఇపుడు ఓటిటి వీక్షకులను అలరించేందుకు రెడీ అయ్యింది. మరి చిత్ర స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడి యోలో డిసెంబర్2 నుంచే అందుబాటులోకి రానున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. అపుడు మిస్ అయ్యి ఇపుడు చూడాలి అనుకుంటున్నవారికి శుభవార్తే ఇది.

# విజయ్ మూవీ తెలుగులో రీరిలీజ్



గత కొన్నాళ్ల నుంచిటాలీవుడ్ కొత్త ట్రెండ్‌స్టార్ట్ అయిన సంగతి తెలిసిందే.. కొత్త పాత చిత్రాలు కొన్ని స్పెషల్‌షోలు రీరిలీజ్‌లతో అభిమానులు అయితే ప్రదర్శించుకుం టున్నారు. అయితే ఇది మన టాలీవుడ్ సినిమాల నుంచి ఎక్కువగా కన్పిస్తుండగా లేటెస్ట్‌గా అయితే తెలుగులో తమిళ హీరో విజయ్ నటించిన భారీ హిట్ చిత్రం అదిరింది ..రిలీజ్‌కు రెడీ అయ్యిం ది... దళపతి విజయ్ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అయితే హైదరాబాద్ సుదర్శన్‌లో ఈ నెల 4న సాయంత్రం 6గంటలకు స్పెషల్ షో ప్లాన్‌చేశారు.. ఈచిత్రాన్ని దర్శకులు అట్లీ తెరకెక్కించారు. సమంత, కాజల్ హీరో యిన్లుగా నటించారు. ఏఆర్‌రెహమాన్ సంగీతం అందించారు.

# 'తునివు' డేట్‌పై ఆసక్తి



కోలీవుడ్ సినిమా వద్ద భారీ బాక్సాఫీసు క్లాష్ వచ్చే ఏడాది సంక్రాంతిలో ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అక్కడి స్టార్‌హీరోలు దళపతి విజయ్, హీరో అజిత్‌కుమార్ హీరోలుగా నటిం చిన చిత్రాలు 'వారిసు', 'తునివు' సంక్రాంతి బరికి అనౌన్స్‌కావ టంతో అంతటా ఆసక్తి నెల కొంది.. ఈ ఎపిక్ క్లాష్ సౌత్ ఇండియా సినిమా వద్ద చాలాక్రేజీగా మారింది.. కొన్ని రోజులు వరకు కూడ ఈచిత్రాలు డేట్స్ రెండు కూడ బయటకు రాకుండా మేకర్స్ సస్పెన్స్‌గా ఉంచారు. ఇపుడు విజయ్ సినిమా జనవరి 12కి డేట్ లాక్ చేసుకోగా, నెక్ట్స్ అయితే ఇపుడు అందరూ అజిత్ సినిమా వైపు చూస్తున్నారు.. రీసెంట్‌గా అయితే రెండు సినిమాలు ఒకరోజు వచ్చే ఛాన్స్ ఉందని బజ్ విన్పిస్తోంది. తునివు డేట్‌తో అయితే క్లారిటీ కానుంది.. ఈచిత్రం ఓ రోజు ముందు వస్తుందా? వెనుక వస్తుందా? అనేది తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.



# చుండ్రును తగ్గించే హెయిర్ ప్యాక్స్ !



సీజన్ ఏదైనా సరే.. సౌందర్యపరంగా చిన్న చిన్న సమస్యలు తలెత్తడం సహజమే! అవి కేవలం చర్మ సంబంధితమైనవే కాదు.. కేశాలకు చెందినవి కూడా కావచ్చు. ఈ తరహా సమస్యలన్నింట్లోనూ చుండ్రు బాగా ముఖ్యమైంది. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, కేశాలకు చెందినవి. వాతావరణంలో కలిగే మార్పులు. మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, కేశాలు పూర్తిగా ఆరకముందే ముడివేసుకోవడం.. ఇలా కారణం ఏదైన చుండ్రు ఏర్పడి దానివల్ల జుట్టు విపరీతంగా రాలిపోయి, నిర్జీవంగా మారిపోవడం మామూలేః ప్రత్యేకించి కొంతమందిలో శీతాకాలంలో చుండ్రు సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. మరి, ఈ సమస్యకు హెన్నా పొడి ఉపయోగించి చక్కటి ఉపశమనం పొందచ్చని మీకు తెలుసా? ఇందుకోసం మనం చేయాల్సిందల్లా దీన్ని ఇట్లో దొరకే సహజసిద్ధమైన పదార్థాలతో కలిపి హెయిర్ ప్యాక్స్‌లు తయారుచేసి వేసుకోవడమే..! ఇంతకీ ఆ హెయిర్‌ప్యాక్స్ ఎలా తయారుచేసుకోవాలి? అవి చుండ్రును తగ్గించి జుట్టును మెరిపించడంలో ఎలా దోహదం చేస్తాయి? తెలుసుకుందాం..



**పెరుగు, నిమ్మరసంతో...** చుండ్రు సమస్యను తగ్గించడంలో పెరుగు, నిమ్మరసం పాత్ర కూడా కీలకమే. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను వారం లేదా పదిహేను రోజులకోసారి పాటించడం వల్ల క్రమంగా చుండ్రు తగ్గుముఖం పడుతుంది.

**మందారంతో...** మందార ఆకులు, పువ్వులలో ఉండే గుణాలు జుట్టు సమస్యల్ని తగ్గించడంలో చక్కగా ఉపయోగపడ తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో ఎండబెట్టి పొడి చేసిన మందార ఆకులు, పువ్వుల పొడిని కొద్దిగా వేసి, ఈ మిశ్రమానికి కాస్త ఉసిరి పొడి, మెంతుల పొడి కలపాలి. ఇప్పుడు ఇందులో కొద్దికొద్దిగా పెరుగు వేసుకుంటూ మృదువైన పేస్ట్‌లా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి పూర్తిగా ఆరనివ్వాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు సమస్య ఇట్టే పరిష్కారమవుతుంది. అలాగే ఈ హెయిర్‌ప్యాక్ జుట్టు రాలడాన్నితగ్గించడంలోనూ దోహదం చేస్తుంది.



**మెంతులతో...** జుట్టు ఆరోగ్యానికి మెంతులు ఎంత మంచివో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందుకే వీటిని కొన్ని హెయిర్ ప్యాక్‌లలో కూడ ఉపయోగిస్తుంటారు. చుండ్రును తగ్గించడానికి తయారుచేసుకొనే ప్యాక్‌లలో భాగంగా కూడా మెంతుల్ని వాడతారు. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పెరుగుతో పాటు ఒక్కో టేబుల్‌స్పూన్ చొప్పున ఆలివ్ నూనె, వెనిగర్, **మెంతిపొడి..** వీటన్నింటినీ బాగా కలుపుకొని రాత్రంతా అలాగే ఉంచాలి.



మరుసటి రోజు ఉదయాన్నే ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని రెండుమూడు గంటలపాటు ఆరనివ్వాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు సమస్య నుంచి త్వరలోనే బయటపడే అవకాశం ఉంటుంది. ❑

# వివక్షపై ఆమె పోరాటం



పని ఒక్కటే. కానీ గుర్తింపు కొచ్చేసరికి 'ఆడ', 'మగ' తేడా ! ప్రభుత్వమూ ఇదే ధోరణి ప్రదర్శిస్తే సమానత్వానికి తావేది? దీన్నే నిలదీశారు వినయ. దాని కోసం 23 ఏళ్ల నుంచి పోరాడుతున్నారు. ఎట్టకేలకు హైకోర్టు నుంచి స్పందన దొరకడమే కాదు.. వ్యవస్థలో మార్పుకీ కారణమయ్యారు. ఇలా ఎన్నో రకాల వివక్షల మీద ఆవిడ యుద్ధం చేస్తున్నారు.

వినయ ఎన్ఎ.. కేరళలోని త్రిశూర్‌లో కానిస్టేబుల్‌గా కెరియర్ ప్రారంభించారు. ప్రభుత్వ దరఖాస్తులు, ఎఫ్ఐఆర్ లాంటి వాటిలో మహిళలకు స్థానం లేకపోవడాన్ని గమనించారావిడ. ఎక్కడైనా వివరాలు రాయాల్సి వస్తే 'సంరక్షుడి'గా నాన్న పేరు, అమ్మాయి పెళ్లైతే భర్త పేరుంటుంది. ఇద్దరూ లేనప్పుడే అమ్మ ప్రస్తావన.. ఇది లింగ వివక్షే కదా? అంటూ 1999లో ఆవిడ కోర్టులో కేసు వేశారు. తన వాదనను సమర్థిస్తూ 2001లో తీర్పు వెలువడింది. అప్పటి నుంచి వెంటాడుతుంటే దీన్ని అమల్లోకి తీసుకొస్తున్నట్టుగా అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ తాజాగా సర్క్యులర్ విడుదల చేసింది. భర్తకు బదులుగా భాగస్వామి. తండ్రితోపాటు తల్లి పేరు చేర్చడం వంటి ఎన్నో మార్పులకు అందులో చోటిచ్చారు. 'ఇప్పటికైనా మార్పు మొదలైనందుకు సంతోషం నేనీ పిటిషన్ వేసేప్పుడు నువ్వు చేసేది పిచ్చి పని. ఆ దరఖాస్తు నేరుగా చెత్తబుట్టలోకే వెళ్తుంది అని గేలి చేశారంతా. రిట్ పిటిషన్ సిద్ధం చేయడంలో సాయంచేసిన హైకోర్టు క్లర్క్ ఒక్కరే అభినందించారు. ఒక్కరైనా తోడు నిలిచారన్న బావన నాలో మరింత విశ్వాసాన్ని పెంచింది' అని చెబుతారీమె.

**గ్రౌండ్‌లు అబ్బాయిలకేనా ?** పోలీసులకు ఏటా ఆటల పోటీలుంటాయి. అయితే అవి మగవారికే! మేమెందుకు అర్హులం కాదంటూ వినయ ప్రశ్నించారు. మహిళా కానిస్టేబుళ్లపై పై అధికారుల చెడు ప్రవర్తననీ బయటపెట్టారు. మగ, ఆడ కానిస్టేబుళ్లంటూ తేడాలుండకూడదని పోరాడారు. ఈ 33 ఏళ్లలో ఇలాంటి పోరాటాలెన్నో! కొన్నిసార్లు సస్పెండ్ అయినా గౌరవంగా తిరిగొచ్చారు. జీవితంలో ఆటల పరిచయం లేని గ్రామీణ మహిళల్ని మైదానాల్లో దింపారు. 2014లో విమెన్ ఇంటిగ్రేషన్ అండ్ గ్రోత్ త్రూ స్పోర్ట్స (వింగ్స్) అనే సంస్థని ప్రారంభించి ఫుట్‌బాల్, వాలీబాల్ ఆటల్లో శిక్షణివ్వడమే కాదు.. మగవారితో కలిపి పోటీలూ నిర్వహిస్తున్నారు. వీరిలో 35 ఏళ్లకు పైబడినవారే ఎక్కువ. కేరళలో ఒనమ్ సమయంలో 'పులికలి' నిర్వహిస్తారు. మగవాళ్లు శరీరంపై పులిలా పెయింటింగ్ చేసుకొని డప్పుల చప్పుళ్లకు నృత్యం చేస్తారు. 2016లో ఆసక్తి ఉన్న మహిళలకి 'వింగ్స్' ద్వారా పులికలి శిక్షణ నిచ్చి. పాల్గొనేలా చూడటంతోపాటు ఆవిడా పాదం కదిపారు. అప్పట్నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలూ ఇందులో పాల్గొనడం ప్రారంభమైంది. 55 ఏళ్ల వయసులో ఆవిడ కేరళ సంప్రదాయ నృత్యం ఒట్టంతుల్లల్ నేర్చుకున్నారు. నవరాత్రుల్లో మగవాళ్లు చేసే ఈ నృత్యాన్ని ఈ ఏడాది వేడుకల్లో ప్రదర్శించారు కూడా. 'ఇవేవీ ఎవరికో వ్యతిరేకంగా చేసినవి కాదు. మహిళ అన్న కారణంలో ఆంక్షలు ఎందుకు ఉండాలి? అందరికీ సంతోషంగా ఉండే హక్కు ఉంది. దాన్ని కాపాడేందుకు ఇది నా వంతు ప్రయత్న'మంటున్న వినయ ఇప్పుడు ఇరింజల్‌కూడా గ్రామీణ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ. తన అనుభవాలను ఓ పుస్తక రూపంలోనూ తీసుకొస్తున్నారట. ❑

# ఫ్రెండ్‌తో బ్రేకప్ ..

'స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం..' అన్నాడో సినీ కవి. శాశ్వతమనుకున్న స్నేహబంధం కూడా అప్పుడప్పుడూ చిక్కుల్లో పడచ్చు. చినికి చినికి గాలి వానలా మారి ఇద్దరూ విడిపోయేదాకా రావచ్చు. మరి, అప్పటిదాకా మన అనుకున్న వాళ్లే మన నుంచి దూరమైతే ఆ బాధను తట్టుకోగలమా? ఆళ్ల జ్ఞాపకాల నుంచి బయటపడగలమా? అంటే.. అది మా వల్ల కాదనే సమాధానమే వస్తుంది చాలా మంది దగ్గర్నుంచి! అలాగని దాన్నే తలచుకుంటూ ఎన్నాళ్లని అక్కడే ఆగిపోతాం..? అందుకే ఆ ఆలోచనల్లోంచి సాధ్యమైనంత త్వరగా బయటపడి



కొత్త జీవితాన్ని ప్రారంభిచంమంటున్నారు నిపుణులు. **కారణాలివేనా?** కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అనుబంధం విడిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నాయంటున్నారు. నిపుణులు.

- **అసూయ..** ఎలాంటి బంధంలోనైనా చిచ్చుపెడుతుందిది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైందంటే.. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టడి.
- ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ ఇవి వస్తుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రెండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటినే పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుంపట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు.
- స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు.. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరకపోవచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయేవారూ లేకపోలేదు.
- స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే! ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనం మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకుముందు లాగా గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు.
- చాడీలు ఏ అనుంధాన్నైనా నాశనం చేస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అను బంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి, వారి గురించి మీకు చెడుగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకున్న ఆరిని ఎంతమందిని చూడలేదు మనం.
- నమ్మకం లేని చోట ప్రేమే కాదు.. స్నేహమూ ఉండదు. కారణమైదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచే ఇద్దరి మధ్య దూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు. ❑

# కాఫీ మిల్క్ షేక్

ఇన్‌స్టంట్ కాఫీ-ఒకటిన్నర స్పూను, చల్లని పాలు-రెండున్నర కప్పులు, నీల్లు -పావు కప్పు, చక్కెర-నాలుగు స్పూన్లు, వెనీలా ఐస్‌క్రీమ్-ఆరు స్కూప్స్, ఐస్ క్యూబ్స్-5.



**కావలసిన పదార్థాలు :** ఇన్‌స్టంట్ కాఫీ-ఒకటిన్నర స్పూను, చల్లని పాలు-రెండున్నర కప్పులు, నీల్లు-పావుకప్పు, చక్కెర-నాలుగు స్పూన్లు, వెనీలా ఐస్‌క్రీమ్-ఆరు స్కూప్స్, ఐస్ క్యూబ్స్-5


**తయారీ విధానం :** బ్లెండర్ జార్‌లో ఇన్‌స్టంట్ కాఫీ, నీళ్లు, చక్కెర వేసి తిప్పాలి. ఇందులోనే ఐస్‌క్యూబ్స్, రెండు వెనీలా ఐస్ స్కూప్స్, చల్లని పాలు వేసి ఇంకొసారి తిప్పాలి. దీన్ని గాజు గ్లాసులోకి వేసి పైన ఐస్ క్రీమ్ స్కూప్ వేస్తే కాఫీ మిల్క్ షేక్ రెడీ. ❑

# వికారంగా అనిపిస్తోందా ?

గర్భం దాల్చిన మొదటి నెల నుంచే 'అమ్మ'కు కష్టాలు మొదలు. హార్మోనుల్లో మార్పులు చికాకు కలిగిస్తోంటే.. వాంతులు, వికారం నీరసం పరుస్తాయి. ప్రతి చిన్న వాసనా కడుపులో తిప్పేస్తు న్నట్లు చేస్తుంది. ఈ సమస్య తొలి నెలల్లో మరీ ఎక్కువ. దీన్నుంచి తప్పించుకోవాలా.. చిట్కాలివిగో!

ఉదయాన్నే చిన్నగ్లాసు నీటిలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తీసుకోండి.. ఉపశమనంగా ఉంటుంది. ఎక్కడికి వెళుతున్నా నిమ్మకాయనో, దాంతో చేసిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కర్చీఫ్‌పై వేసుకొనో తీసుకెళ్లండి. వికారంగా అనిపించినప్పుడల్లా వాసన చూస్తే సరి. సమస్య దూరమవుతుంది.

- ఇలాంటి సమయాల్లో బిస్కెట్లు దగ్గర ఉంచుకోవాలట. కడుపులో తిప్పినట్లుగా అనిపించినప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి. నీళ్లా చేదుగా అనిపిస్తున్నాయి కదూ! బలవంగా అనిపించిన ప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి.
- నీళ్లా చేదుగా అనిపిస్తున్నాయి కదూ ! బలవంతంగా తాగితేనేమో వెంటనే బయటికి వచ్చేస్తుంటాయి. అలాంట ప్పుడు. ఒకేసారి తాగొద్దు. గుర్తుంచు కొని మరీ కొద్దికొద్దిగా తాగాలి. అప్పుడే శరీరం డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. నీటిలో పండ్ల ముక్కలు వేసుకుని తాగొచ్చు. మజ్జిగ, జ్యూసులు తీసుకున్నా మంచిదే.



- విటమిన్ బి6 ఈ సమస్యను దూరం చేయగలదు. అరటి పండ్లు, చేప, అవకాడో, బ్రౌన్ రైస్, మొక్కజొన్న, నట్స్‌లో ఇది సమృద్ధిగా దొరుకుతుంది. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే సరి. చిన్న అల్లం ముక్కను బుగ్గన ఉంచుకోండి. లేదూ ఉదయాన్నే స్పూను అల్లం రసంలో తేనె కలిపి తీసుకున్నా, అల్లం టీ తాగినా ప్రయోజనం ఉంటుంది.
- ఎక్కువ నూనె, కారం ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. మూడు పూటల లెక్కన కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు తింటే ఆహారం సులువుగా జీర్ణమవుతుంది. ❑

## చెలి చిట్కా

కేకు ఇష్టమైనా గుడ్డువాసన పడదు కొందరికి. అటువటివారు ఏం చేయాలంటే కేకు విశ్రమానికి రెండు ఎంఎంల నిమ్మరసం చేర్చితే చలు. గుడ్డు వాసన రాదు.



# తులసీపత్ర వ్రతం

వస్తు సేకరణ ప్రమాదకరమని చెబుతుండే వారు రమణ మహర్షి. అనేక సందర్భాల్లో ఆచరించి చూపారు. కూడా ఒకసారి ఓ భక్తుడు వెండి కప్పులు, కంచాలు ఇస్తే, ఆయన వెనక్కి పంపించేసి నొచ్చుకోవద్దని చెప్పారు. పక్కనున్న శిష్యుడితో 'మన కప్పులున్నాయి కదా'! అంటూ నవ్వి, కొద్ది దూరంలో ఉన్న కొబ్బరి చిప్పల్ని చూసి తల పంకించారు. అవే వారి కప్పులు. ఖరీదైన సామాన్లను ఆశ్రమంలో పోగుచేస్తే వాటిని కాపలా కాయడానికి శిష్యుల సమయం వృథమవుతుంది అన్నారోసారి. మరో భక్తుడు రమణులకు వెండి పాదుకల పైన బంగారు పువ్వులు తాపడం చేయించి బహుకానంగా ఇవ్వబోతే 'దేవడిచ్చిన కాళ్ల కన్నా ఇవేం ఎక్కువ కాలం పనిచేవు కదా' అన్నారు. రమణ మహర్షి సహజ సామగ్రితోనే అనేక వస్తువులు రూపొందించేవారు. ఉన్నవ ఇవిరిగిపోతే మరమ్మతులు చేసేవారు. ఒకసారి ఆయన ధరించే గోచీకి చిరుగులు పడ్డాయి. దాన్ని చూస్తూ ఇంద్రికి వెయ్యి కళ్లన్నట్టుగా నా కౌపీనానికి ఎన్ని కళ్లో' అంటు నవ్వి, తుమ్మ ముల్లును సూదిగా చేసి రంధ్రాలను కట్టేశరు. ఒక బక్తుడు పంఖా ఇవ్వబోతే తన చేతులనూ పక్కనే ఉన్న విసనకర్రనూ చూపేపి.. ఇవి చావా? అన్నారు. మరోసరి ఒక భక్తురాలు తాను లక్ష తులసీ పత్ర వ్రతం చేయబోతున్నట్టు చెప్పింది. ఆయన ఆందోలనగా వద్దు .. వద్దు తులసీపత్ర వ్రతం చేసే బదులు లక్షసార్లు నీ చేతిని నువ్వుగిల్లుకో న్నారు. లక్ష తులసి ఆకులకు సేకరించేం దుకు లక్ష సార్లు తులసి మొక్కలను గాయపరచొద్దనేది భావం. ఏ రూపంలోనూ ఎవరినీ హింసించకూడదన్నది రమణుల హితబోధ. ❑




ఆధ్యాత్మికం

# కొన్ని అలవాట్లు కొంపముంచేస్తాయ్ !

కెరియర్‌లో ఉన్నతస్థాయికి వెళ్లాలని ఎవరికుండదు? దానికోసం కష్టపడుతుం టాంకూడా. అయితే ఈ ప్రక్రియలో ప్రవర్తనదీ ప్రధాన పాత్రే ! దాన్నీ గమనించుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే ప్రమాదమంటున్నారు.

- ఏమరుపాటో, తొందరపాటులో చూసుకోకపోవడమో.. కారణమైదైతేనేం తప్పులు సాధారణమే. కావాలని ఎవరూ చేయరు నిజమే. అయినా బాధ్యత తీసుకోక తప్పదు. పని చేస్తేనే పొరపాట్లు వస్తాయి. వాటిని అంగీకరించినప్పుడే పాఠాన్నీ నేర్చుకోగలుగుతారు. కాబట్టి, దాన్నో అవమానంగా తీసుకొని ఇతరులపై నెట్టే ప్రయత్నం చేయకండి.
- పని చేసేచోట నిరూపించుకోవాలి. అనుకోవడం మంచిదే. ఇంట్లో చేస్తున్నాంగా. ఆఫీసూ అలాగే అనుకొని అన్నీ సొంతంగా చేసేయాలన్న తాపత్రయమొద్దు. పనిభారం పంచుకుంటే ఎంత సులువవుతుందో.. ఒక్కరే మీద వేసుకుంటే అంత ఒత్తిడికి కారణమవుతుంది. దాని ఫలితమే పనిలో తప్పిదాలు, నాణ్యతా లోపాలు, నమ్మకస్తులను చుట్టూ ఉండేలా చూసుకోండి. వాళ్లతో పంచుకోండి. పనీ సులువవుతుంది. విజయా లూ త్వరగా దక్కు తాయి.
- రోజూ సమయం కంటే ముందొచ్చి కూర్చోమని ఎవరూ అడ గరు. కానీ తరచూ ఆలస్యాన్ని మాత్రం ఎవరూ సహించలేరు. ఇల్లు, పిల్లల బాధ్యతలు ముగించుకొని రావడానికి సమయం పడుతుంది. నిజమే.. ఎప్పుడైనా అంటే సరే ! కానీ తరచూ జరుగుతోంటే ఇతరులకీ ఇబ్బంది సమయపాలనని నియమంగా పెట్టుకోవాలి.
- . ఆరోగ్యం బాలేదనో, ప్రతిదీ పద్ధతిగా జరగట్లేదనో తరచూ చెబుతోంటే ఎలా అనిపిస్తుంది. విసుగొస్తుంది కదా! మీరూఅలాచేయకండి. తరచూ ప్రతికూలంగా, ఫిర్యాదు చేస్తూ మాట్లాడేవాళ్లని ఎవరూ భరించలేరు. దీంతో దూరం పెడుతుంటారు. ఇక ఎదిగేదెలా?



- నలుగురూ పనిచేసే చోట అభిప్రాయ భేదాలు రాకుండా ఉంటాయా? అలాగని మీకు వ్యతిరేకంగా ఆట్లాడిన వాళ్లందరూ శత్రువులనుకోవద్దు. ఆ కోపాన్ని మనసులో ఉంచుకొని వాళ్లేం చెప్పినా. వ్యతిరేకించడం, ప్రతి విషయానికి ఫిర్యాదు చేయడం లాంటివీ చేయొద్దు. బాస్‌సహా ప్రతి ఒక్కరితోనూ సత్సంబంధాలు నెరపండి. ఏ విషయంలోనైనా వాదించుకున్నా తిరిగి మాట్లాడే ప్రయత్నం చేయాలి. అప్పుడే ముందుకు సాగగలరు. ❑

ఆట



# ఫ్రాన్స్‌పై ట్యునీసియా గెలుపు

**అల్‌రయాన్(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్ నాకౌట్‌ముందు మరో సంచలనం నమోదయింది. ఇప్పటికే ప్రీక్వార్టర్స్ బెర్త్ దక్కించుకున్న డిఫెండింగ్ ఛాంపియన్‌ఫ్రాన్స్ తమ చివరిలీగ్‌లో అనూహ్యంగా ఓడింది. ఆ జట్టుజోరుకు అనామక ట్యునీషియా బ్రేక్‌వేసి మెగా టోర్నీలో సంచలనం రేపింది. బుధవారం జరిగిన గ్రూప్‌డి పోరులో ట్యునీషియా 1:0తో ఫ్రాన్స్‌ను ఓడించింది. మరో మ్యాచ్‌లో డెన్మార్క్‌ను ఆస్ట్రేలియా ఓడించడంతో ట్యునీషియాకు నాకౌట్ బెర్త్ దూరం అయింది. అయినా తమ చరిత్రలో చిరకాలం గుర్తుండిపోయే విజయం సాధించింది. 65శాతం బంతిని తన కబ్జలోనే ఉంచుకున్నా ట్యునీషియాపోటీతో ఫ్రాన్స్ ఆటగాళ్లు రెట్టింపుసాహసం అందించినా గోల్‌కొట్టడంలో విఫలం అయ్యారు. ఎంబాపే సహా కొందరుఫ్రాన్స్ ఆటగాళ్లు మంచి ఛాన్స్‌లను వృధాచేసారు. ప్రథమార్థంలోఫ్రాన్స్ స్పష్టమైన పైచేయి సాధించినా జట్టుగోల్‌చేయకుండా ట్యునీషియా రక్షణ వ్యూహం పనిచేసింది. సెకండాఫ్‌లో కొంచెం దూకుడుగా కదిలిన ట్యునీషియా ఆటగాళ్లు 58వ నిమిషంలో మంచి అవకాశం సృష్టించుకున్నారు. నిర్ణీత సమయం 90 నిమిషాలు పూర్తి అయి ఇంజురీ టైమ్ మొదలయ్యాక ఇంకోనిమిషం ఆట మిగిలి ఉండగా ఫ్రాన్స్ స్టార్‌గ్రీజ్‌మన్ ట్యునీషియా బాక్స్‌లో బంతి అందుకుని మెరుపుషాట్‌తోనెట్‌లోకి పంపించేశాడు. దీనితో ట్యునీషియా ఆటగాళ్లు షాక్‌తిన్నారు. కానీ రిఫరీ రీప్లేకోరితే అది ఆఫ్‌సైడ్ అని తేలడంతోఫ్రాన్స్‌కు గోల్ దక్కలేదు. మ్యాచ్ ట్యునీషియా సొంతం అయింది. ప్రపంచకప్‌లో ఆరుసార్లు తలపడిన ఆస్ట్రేలియా రెండోసారి నాకౌట్‌కు చేరింది. గ్రూప్‌డి మరోమ్యాచ్‌లో ఆసీస్ 1:0తో డెన్మార్క్‌పై విజయం సాధించింది. 60వ నిమిషంలో మాథ్యూ లెకీ విన్నింగ్ గోల్‌చేసి 2006 తర్వాత ఆసీస్‌ను ప్రీక్వార్టర్స్‌కు చేర్చాడు. ఈగ్రూప్‌లో తొలిరెండు మ్యాచ్‌ల్లో విజయాలు, చివరిమ్యాచ్‌లో ఓటమితోఫ్రాన్స్, ఆరుపాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా కూడా అవే పాయింట్లతోఉన్నా గోల్ డిఫరెన్స్‌తో రెండోస్థానంలో ఉంది. ఒకగెలుపు, ఓటమి డ్రాతో ట్యునీషియా నాలుగుపాయింట్లతోమూడోస్థానంలో ఉంది. డెన్మార్క్ ఒక డ్రా, రెండు ఓటములతో ఒక పాయింట్‌తోనాలుగోస్థానం దక్కించుకుంది.

# ముగ్గురుసభ్యులతో కొత్త క్రికెట్‌సలహాకమిటీ!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ కొత్తక్రికెట్ సలహాకమిటీనిప్రకటించింది. ముగ్గురుసభ్యులతోకూడిన ఈ కమిటీ వివరాలు వెల్లడించింది. మాజీ క్రికెటర్లు అశోక్ మల్హోత్రా, జతిన్ పరంజపే, సులక్షణ నాయక్‌లతో తాజాగా భర్తీచేసింది. ఈ సిఎసి తక్షణమే తమ బాధ్యతలను స్వీకరించింది. టి20 ప్రపంచకప్ వైఫల్యంతో వేటుకు గురైన చేతన్‌శర్మ సారథ్యంలోని సెలక్షన్‌కమిటీస్థానంలో కొత్త సెలక్షన్‌ప్యానెల్ ఏర్పాటవుతుంది. ఈనెల 15వరకూ గడువున్న ఈప్రక్రియలో ఇప్పటికే 100మందికిపైగా దరఖాస్తులుచేసుకున్నారు. వడపోసినంతరం కొత్త సిఎసి ఐదుగురిని ఎంపికచేయనుంది. కొత్త సిఎసికి ఎంపికైన మల్హోత్రా భారత తరఫున ఏడు టెస్టులు, 20 వన్డేలు ఆడారు. జతిన్ టీమిండియాకు నాలుగు వన్డేల్లోప్రాతినిధ్యం వహించాడు. ఇక సులక్షణభారత మహిళాక్రికెట్‌జట్టులో చాలాకాలం సేవలందించింది. ఆమె తన 11 ఏళ్లక్రికెట్‌కెరీర్‌లో రెండుటెస్టులు,46 వన్డేలు, 31 టి20లు ఆడింది. సెలక్షన్‌కమిటీతోపాటు జట్టుకోచ్‌లను కూడా సిఎసియే ఎంపికచేస్తుంది. బిసిసిఐ అనుసరించాలనిభావిస్తున్న స్ప్లిట్‌కోచింగ్‌తోపాటు వేర్వేరు కెప్టెన్లప్రతిపాదనలపైనా చర్చించాల్సి ఉంటుంది. ప్రస్తుత కోచ్‌లపనితీరుతోపాటు సెలక్షన్‌కమిటీతో రొటేషన్‌పాలసీ వంటి అంశాలు చర్చించి వాటిపై బిసిసిఐకి క్రికెట్ సలహా కమిటీ నివేదిక అందచేస్తుంది.

# ఫిఫా టోర్నీనుంచి ఇరాన్, వేల్స్ నిష్క్రమణం

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ టైటిల్‌ఫేవరేట్లలో ఒకటైన ఇంగ్లండ్ అంచనాలను నిలబెట్టుకుంటూ నాకౌట్‌కు చేరింది. ఎలాంటి నాటకీయతకు తావులేకుండా వేల్స్‌పై గెలిచి అగ్రస్థానంతో ముందంజవేసింది. ఇరాన్ మరోవైపు పోటీ ఎదుర్కొని నిలబడ్డ అమెడిరాగ్రూప్‌లో రెండోస్థానంతో ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టింది టోర్నీనుంచి ఇరాన్, వేల్స్ నిష్క్రమించాయి. అర్థరాత్రి దాటినతర్వాతజరిగిన గ్రూప్బిఇ పోరులో ఇంగ్లండ్ 3:0తేడాతో వేల్స్‌ను చిత్తుచేసింది. రెండు గోల్స్‌తో మార్కస్ రష్‌ఫోర్డ్ 50వ, 68వ నిమిషాల్లో సత్తా చాటాడు. ఫిల్‌ఫోడెన్ 51వనిమిషంలో గోల్‌కగొట్టాడు. 2020 యూరోఫైనల్‌లో ఇటలీతో పెనాల్టీ షూటౌట్‌లో గోల్‌చేయడంలో విఫలం అయి జాతి వివక్ష దూషణలకు గురైన రష్‌ఫోర్డ్ ఇపుడు ఆదేశానికి హీరోగా నిలిచాడు.



ఆట పదోనిమిషంలోనే గోల్‌చేసేందుకు రష్‌ఫోర్డ్‌కు మంచి అవకాశం వచ్చింది. కానీ ప్రత్యర్థి గోల్‌కీపర్‌ను ఆతడు దాటలేకపోయాడు. 38వ నిమిషంలో ఫోడెన్ కిక్‌గోల్ పోస్టుపైనుంచి వెళ్లిపోయింది. రెస్ట్ తర్వాత ఇంగ్లండ్ ఉధృతంచేసింది. ఫ్రీకిక్‌సాయంతో పెనాల్టీప్రదేశం బయటినుంచి బంతిని నేరుగా గోల్‌పోస్టులోకి పంపించి రష్‌ఫోర్డ్ ఖాతాతెరిచాడు. వెంటనే కెప్టెన్ హ్యారికేన్ బంతి అందుకున్న ఫోడెన్ ఎలాంటి తప్పుచేయకుండా గోల్ సాధించాడు. ప్రత్యర్థిని అందుకునేందుకు వేల్స్‌కూడా గట్టిగానే ప్రయత్నించింది. కానీ గోల్ పోస్టుముందు అడ్డుగోడలా నిలిచిన ఇంగ్లండ్ గోల్‌కీపర్ ఫిక్‌ఫోర్డ్ ముందు ఆజట్టు ఆటలుసాగలేదు. అంతలోనే ఇద్దరు డిఫెండర్లను, గోల్‌కీపర్‌ను తప్పిస్తూ రష్‌ఫోర్డ్ చక్కటిగోల్‌చేసాడు. బంతి గోల్‌కీపర్ కాళ్లమధ్యనుంచి లోపలికి వెళ్లింది. తర్వాత ఆధిక్యాన్ని ఇంగ్లండ్ నిలబెట్టుకుంది. మూడుమ్యాచ్‌ల్లో రెండు విజయాలు ఒడ్రాతో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఇంగ్లండ్‌నిలిచింది. 64 ఏళ్లతర్వాతప్రపంచకప్‌లో ఆడిన వేల్స్‌జట్టు ఒడ్రా, రెండు ఓటములతో చివరిస్థానంతో నిష్క్రమించింది. ప్రీక్వార్టర్స్‌లో సెనెగల్‌లో ఇంగ్లండ్ తలపడుతుంది.

# లబుషేన్, స్టీవ్‌స్మిత్‌ల డబుల్‌సెంచరీ



**పెర్త్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్‌స్మిత్ 311 బంతుల్లో 17 ఫోర్లతో 200 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మార్నస్ లబుషేన్ 350 బంతుల్లో 20ఫోర్లు సిక్స్‌తో 204 పరుగులుచేసి డబుల్‌సెంచరీలతో చెలరేగారు. తమకు కలిసొచ్చిన ఫార్మాట్‌లో చెలరేగిపోయారు. దాంతో 293/2 ఓవర్‌నైట్‌స్కోర్‌తో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌ను 598/4తో డిక్లేర్‌చేసింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఐదు విఫలం అయినా ఉస్మాన్ ఖ్వాజా 65, ట్రావిస్ హెడ్ 99 తో రాణించారు. విండీస్ బౌలర్లలో క్రైగ్‌బ్రాత్‌వైత్ రెండు వికెట్లు, జైడెన్‌సీల్స్, కైల్‌మేయర్స్ తలోవికెట్ పడగొట్టారు. టెస్టుల్లో 29వ సెంచరీచేసిన స్టీవ్‌స్మిత్ ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్‌బ్రాడ్‌మాన్‌రికార్డును సమంచేసాడు. స్మిత్ 155 ఇన్నింగ్స్‌లో 29 సెంచరీలుచేయగా బ్రాడ్‌మాన్ 79 ఇన్నింగ్స్‌లో ఈఘనతసాధించాడు. భారత క్రికెటర్ సచిన్‌టెండూల్కర్ 148వ ఇన్నింగ్స్‌లో 29 శతకాలుపూర్తిచేసాడు. ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అత్యధికశతకాలు చేసిన క్రికెటర్లలో రిక్కీపాంటింగ్ 41, స్టీవ్‌వా 32, మాథ్యూ హెడెన్30 తర్వాతస్థానాల్లోనిలిచారు. 293/2 ఓవర్‌నైట్‌స్కోరుతో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆసీస్ దూకుడుగా ఆడింది. బుధవారంసెంచరీపూర్తిచేసిన లబుషేన్‌రెండోరోజు డబుల్‌సెంచరీపూర్తిచేసాడు. ఇక స్మిత్ కూడా 59 పరుగులవద్ద రెండోరోజు ఇన్నింగ్స్‌ప్రారంభించి సెంచరీతోపాటు డబుల్‌సెంచరీ అందుకున్నాడు. లబుషేన్‌తోకలిసి 251 పరుగులజోడించిన స్మిత్‌తర్వాత ట్రావిస్‌హెడ్ 99 పరుగులుచేసాడు ఆతడితోకలిసి 196 రుగులజోడించాడు. స్మిత్ డబుల్‌సెంచరీ పూర్తయ్యాక ట్రావిస్‌హెడ్‌సెంచరీ ముంగిట ఔట్‌కావడంతోకెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఆసీస్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 23 ఓవర్లలో 66 పరుగులుచేసింది.



# వన్డేసిరీస్‌కు ముందు బంగ్లాకు షాక్

## వెన్నునొప్పితో స్టార్‌ఫేసర్ దూరం

**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడు వన్డేలసిరీస్‌ప్రారంభానికిముందు బంగ్లాదేశ్ జట్టుకు గట్టిషాక్ తగిలింది. జట్టు స్టార్‌పేసర్ అహ్మద్ వెన్నునొప్పితో ఆదివారంజరిగే తొలి వన్డేకు తూరం అయ్యాడు. కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ ఆడటంపైకూడా సందేహాలునెలకొన్నాయి. వామప్‌గేమ్‌లో ఆతను గజ్జగాయానికి లోనయ్యాడు. టస్కిన్ అహ్మద్ తొలివన్డే ఆడటంలేదని బంగ్లా క్రికెట్‌బోర్డు చీఫ్ సెలక్టర్ మిన్‌హాజుల్ అబెదిన్ తెలిపాడు. వెన్నునొప్పితో భారత్‌తోజరిగే తొలి వన్డేకు టస్కిన్ అహ్మద్ దూరం అయ్యాడు. ఆతని గాయం పురోగతినిబట్టి మిగతా మ్యాచ్‌లు ఆడటంపై తుదినిర్ణయం తీసుకుంటామని వెల్లడించాడు. తమీమ్ ఇక్బాల్ స్కాన్‌రిపోర్టు కోసం చూస్తున్నట్లు అబెదిన్ తెలిపాడు. ఫిజియోస్కాన్‌రిపోర్టు కావాలన్నాడు. ఆది వచ్చాకే ఆడేదీ లేనిదీ తెలుస్తుందన్నాడు. ఆతడు జట్టులో లేకుంటే బౌలింగ్ బలహీనం అవుతుంది. ఆతనిస్థానంలో షోర్‌ఫిఫుల్ ఇస్లామ్ ఆడే అవకాశం ఉంది. మూడు వన్డేల సిరీస్‌తోపాటు టెస్ట్‌సిరీస్‌కోసం బంగ్లాదేశ్‌కు టీమిండియా వెళుతోంది. న్యూజిలాండ్‌పర్యటనకు దూరంగ ఆఉన్న కోహ్లీ, రోహిత్, రాహుల్‌లు ఈసిరీస్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఈపర్యటనతో టీమిండియా వన్డేప్రపంచకప్ సన్నాహాలుప్రారంభం అవుతుంది. డిసెంబరునాలుగునుంచి పదివరకూ మూడువన్డేలసిరీస్‌జరుగుతుంటే ఈనెల 14నుంచి 26వరకూ రెండు టెస్ట్‌లసిరీస్‌జరుగుతుంది. ఈ రెండుసిరీస్‌లకు 15 మందిసభ్యులతో ఉన్న జట్లను బిసిసిఐ వెల్లడించింది. వన్డేజట్టులో రోహిత్‌వర్మ, శుభ్‌మన్‌గిల్, కోహ్లీ, రజత్‌పటీదార్, శ్రేయస్ అయ్యర్; రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, షెహబాజ్ అహ్మద్, కెఎల్‌రాహుల్; రిషబ్‌పంత్, ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, దీపక్ చాహర్; కుల్దీప్‌సేన్‌లు ఉంటారు. ఇక టెస్ట్ టీమ్‌లో రోహిత్‌తోపాటు గిల్, పుజారా, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కెఎల్‌రాహుల్; రిషబ్‌పంత్, శ్రీకర్‌భరత్, కుల్దీప్‌యాదవ్, శార్థూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్‌లుంటారు.

# పోలండ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌కు అర్జెంటీనా



**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022లో నాకౌట్‌చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అర్జంటీనా అదరగొట్టింది. బుధవారం గ్రూప్‌సీలో భాగంగాజరిగిన మ్యాచ్‌లో అర్జంటీనా 2:0తో పోలండ్‌ను ఓడించి ప్రీక్వార్టర్స్‌కు దూసుకువెళ్లింది. 46వ నిమిషంలో అర్జంటీనా ఆటగాడు అలెక్స్‌మాక్ ఆలిస్టర్‌గోల్‌చేసి 1:0 ఆధిక్యం సాధిస్తే 67వ నిమిషంలో జులియన్ అల్వరెజ్ మరోగోల్‌కొట్టి 2:0తో ఆధిక్యం డబుల్‌చేసాడు. చివరివరకూ అర్జంటీనా ఆధిక్యం కాపాడుకుని విజయంతో నాకౌట్‌చేరింది. చివరి ప్రపంచకప్ ఆడుతున్న అర్జంటీనా స్టార్ లియోనల్ మెస్సీ టైటిల్ గెలవాలన్న ఆశలు సజీవంగా నిలిచాయి. గ్రూప్‌సిలో జరిగిన మరో మ్యాచ్‌లో మెక్సికో 2:1తో సౌదీ అరేబియానోడించింది. ఈఫలితంతో అర్జంటీనాతో పోలండ్‌కు మార్గం సులువుచేసింది.సౌదీ అరేబియాతోమ్యాచ్‌లో 2:1తేడాతోఓడిన అర్జంటీనా తర్వాత 2:0తో మెక్సికోపై గెలిచింది. అయితే సౌదీ మెక్సికోమధ్య మ్యాచ్‌ఫలితంమీద అర్జంటీనా ప్లేఆఫ్స్ ఆశలుఆధారపడి ఉన్నాయి. లియోనెల్‌మెస్సీకి పోలండ్‌తోజరిగే మ్యాచ్‌చివరి వరల్డ్‌కప్‌మ్యాచ్ అవుతుందని భావించారు. అయితే మెక్సికో, సౌదీని ఓడించి అర్జంటీనాకు లైన్‌క్లియర్‌చేసింది. లియోనెల్ మెస్సీకి ఇది 999వ మ్యాచ్‌కాగా 22వ ఫిఫా వరల్డ్‌కప్ మ్యాచ్‌కావడం గమనార్హం.


# జొమాటో షేర్ల ర్యాలీ



**ముంబై, డిసెంబరు 1:** ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటో పేరు మార్కెట్లో మరోసారి చర్చల్లోకి వచ్చింది. చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ తన జొమాటో పెట్టుబడుల్లో 3.5శాతాన్ని విక్రయిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ బ్లాక్ డీల్ నేపథ్యంలో స్టాక్ దాదాపుగా 5శాతం పెరిగింది. ఓపెన్ మార్కెట్ పద్ధతిలో చైనా కంపెనీ అలీబాబా రూ.1,630 కోట్ల విలువైన షేర్లను విక్రయించింది. షేర్ల విక్రయం వల్ల ఒత్తిడి పెరుగుతుందని అందరూ భావించినప్పటికీ, సింగపూర్ ప్రభుత్వం జొమాటోలో వాటాలు కొనుగోలుచేయడం ఇన్వెస్టర్లలో భారీ ఊరటనిచ్చింది. నవంబరు 30న సింగపూర్ ప్రభుత్వ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి చెందిన సంస్థ దేశీయ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో 9.80కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఇది అతిపెద్ద పెట్టుబడిగా చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇలో రూ.65.55 వద్ద ట్రేడవుతోంది. కామాస్ ఇన్వెస్ట్‌మెంట్స్ జొమాటోకు చెందిన 9.80 కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. దీంతో జొమాటోలో 1.14 శాతం వాటాను సొంతం చేసుకుంది. ఈ డీల్ తర్వాత కామాస్ మొత్తం పెట్టుబడులు 4శాతానికి చేరుకుంటుంది. ఒక్కో షేరును రూ.62 చొప్పున రూ.607 కోట్లను వెచ్చించి కొనుగోలు చేసింది. ఇదే క్రమంలో అలిపే సింగపూర్ 26,28,73,507 జొమాటో షేర్లను 62.06 రూపాయల వద్ద విక్రయించింది.

# వారం మొత్తం స్టాక్ సూచీలకు లాభాలే

**ముంబై, డిసెంబరు 1:** అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజూ దూసుకెళ్లింది. గురువారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. గత కొన్ని రోజుల తరహాలోనే సూచీలు గురువారం కూడా సరికొత్త గరిష్టానికి చేరాయి. అమెరికాలో వడ్డీరేట్ల పెంపు విషయంలో వేగాన్ని తగ్గిస్తామన్న ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ సంకేతాలు సూచీల పరుగుకు




దోహదం చేశాయి. మరోవైపు చమురు ధరలు దిగువ శ్రేణుల్లో ట్రేడవుతుండడం, రూపాయి బలపడడం కూడా ర్యాలీకి కలిసొచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 63,357.99 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇంట్రాడేలో 63,583 వద్ద సరికొత్త జీవనకాల గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 184.54 పాయింట్లు పెరిగి 63,284.19 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 54.15 పాయింట్లు పెరిగి 18,812.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, టిసిఎస్, టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. వొడాఫోన్ ఐడియా షేరు గురువారం ఒకశాతానికిపైగా క్షీణించింది. క్యామాస్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.608 కోట్లలో 98 మిలియన్ల జొమాటో షేర్లను కొనుగోలు చేసింది. మరోవైపు అలీబాబా గ్రూప్ 263 మిలియన్ల షేర్లను విక్రయించిన విషయం విదితమే. దీంతో జొమాటో స్టాక్ ధర గత రెండు రోజుల్లో 5శాతానికిపైగా పెరిగి రూ.66.65 వద్ద నిలిచింది.

# రూ.98వేల కోట్లు పీనోట్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశీయ కేపిటల్ మార్కెట్లో పార్టిసిపేటరీ నోట్ల ద్వారా పెట్టుబడులు అక్టోబర్ చివరికి రూ.97,784 కోట్లకు చేరాయి. ఈ యేడాది ఇవి గరిష్టస్థాయి పెట్టుబడులు కావడం గమనించాలి. సెబి వద్ద నమోదైన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు విదేశీ ఇన్వెస్టర్లకు పీనోట్స్‌ను జారీచేస్తుంటారు. ఈ నోట్స్ ద్వారా విదేశీ ఇన్వెస్టర్లు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టుకోవచ్చు. సెబి వద్ద ఉన్న డేటా ప్రకారం, సెప్టెంబరు చివరికి పీనోట్స్ పెట్టుబడులు ఈక్విటీ, డెట్, హైబ్రిడ్ సెక్యూరిటీల్లో కలిపి రూ.88,813 కోట్లుగా ఉంటే, అక్టోబరు చివరికి రూ.97,784 కోట్లకు చేరాయి. సాధారణంగా ఎఫ్‌పిఐ పెట్టుబడుల ధోరణిని పీ నోట్ల పెట్టుబడులు అనుసరిస్తుంటాయి. అక్టోబరు నాటికి వచ్చిన పీనోట్ల మొత్తం పెట్టుబడుల్లో రూ.88,490 కోట్లు ఈక్విటీల్లో, రూ.9,105 కోట్లు డెట్‌లో, రూ.190కోట్లు హైబ్రిడ్ సెక్యూరిటీల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నిదానించినప్పటికీ, భారత్ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. ఇది విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. రూపాయి స్థిరంగా ఉండడం విదేశీ ఇన్వెస్టర్లలో నమ్మకం కలిగిస్తోంది అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయ్‌కుమార్ తెలిపారు.




# ఆపిల్ విషయంలో మాట మార్చిన మస్క్



**వాషింగ్టన్, డిసెంబరు 1:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ మాట మార్చారు. టెక్ దిగ్గజం ఆపిల్‌పై యుద్ధాన్ని ప్రకటించిన ఆయన వెనక్కి తగ్గారు. కొన్ని రోజుల కిందట ఆపిల్‌పై మస్క్ పలు ఆరోపణలు చేశారు. ట్విట్టర్‌లో ఆపిల్ తమ ప్రకటనల్ని నిలిపివేసిందన్నారు. అలాగే తమ యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగిస్తామని ఆపిల్ సంస్థ బెదిరిస్తోందని ఆరోపించారు. అసలేం జరుగుతోందని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్‌ను ప్రశ్నిస్తూ ట్వీట్లు చేశారు. యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగిస్తే, తానే మొబైల్ ఫోన్ల రంగంలోకి దిగుతానని కూడా ప్రకటించారు. ఈ క్రమంలో మస్క్ ఆపిల్ సిఇఒ టిమ్ కుక్‌తో భేటీ అయ్యారు. ఆపిల్ ప్రధాన కార్యాలయంలో కుక్‌ను కలిసి తర్వాత మస్క్ మాట మార్చేశారు. అసలు ఆపిల్ తమ యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగించాలని ఎప్పుడూ అనుకోలేదని చెప్పారు. టిమ్‌కుక్‌తో సమావేశమైన తర్వాత మస్క్ ట్విట్టర్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. మా ఇద్దరి మధ్య మంచి సంభాషణ జరిగింది. ఇతర విషయాలతోపాటు యాప్ స్టోర్ నుంచి తొలగించే అవకాశం ఉన్న ట్విట్టర్ గురించిన అపార్థాన్ని మేము పరిష్కరించాము. ఆపిల్ ఎప్పుడూ అలా భావించలేదని టిమ్ స్పష్టంగా చెప్పారు అని మస్క్ ట్వీట్ చేశారు.


# తగ్గిన జెట్ ఇంధన ధరలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** విమాన ఇంధన ధరల్ని దేశీయ చమురు మార్కెటింగ్ సంస్థలు 2.3శాతం కుదించాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడమే ఇందుకు కారణం. మరోవైపు పెట్రోల్, డీజిల్‌తో పాటు వంట గ్యాస్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. తాజా సవరణతో విమాన ఇంధనం ధర కిలోలీటర్‌పై రూ.2,775 తగ్గి రూ.1,17,587.64కు చేరింది. ఇది విమానయాన సంస్థలకు ఊరటనిచ్చే అంశం. ఆయా సంస్థల కార్యకలాపాల నిర్వహణకు అయ్యే ఖర్చుల్లో 40శ్శాతం వాటా ఇంధనానిదే. గత నెల కూడా కిలోలీటర్ ఎటిఎఫ్ ధరను చమురు సంస్థలు రూ.4,842.37 తగ్గించాయి. అంతర్జాతీయ ముడి చమురు ధరలు, విదేశీ మారక రేట్లను అనుగుణంగా ఎటిఎఫ్ ధరల్ని ప్రతినెలా ఒకటో తారీఖున సవరిస్తుంటాయి. పెట్రోల్, డీజిల్ ధరల్ని మాత్రం చమురు సంస్థలు మార్చలేదు. వరుసగా ఎనిమిది నెలల నుంచి ఈ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, లీటరు డీజిల్ ధర రూ.89.62గా ఉంది. మరోవైపు వరుసగా ఏడు నెలల పాటు వంటగ్యాస్ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించినప్పటికీ, ఈ నెల మాత్రం ఎలాంటి సవరణ చేయకపోవడం విశేషం.

# 8 డాలర్లు కాదు 80 డాలర్లు ఇస్తాం! ట్విట్టర్ బ్లూటిక్‌పై పేటీఎం చీఫ్


**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ట్విట్టర్‌లో నకిలీ ఖాతాల బెడద తొలగిస్తే నెలనెలా చెల్లించే ఫీజు విషయంలో ఎలాంటి ఇబ్బందిలేదంటూ పేటిఎం చీఫ్ విజయ్ శేఖర్ శర్మ గురువారం ట్వీట్ చేశారు. ఫేక్ అకౌంట్లను ఎప్పటికప్పుడు ఏరివేస్తే బ్లూ టిక్ కోసం నెలకు 8 డాలర్లు కాదు 80 డాలర్లు అయినా చెల్లిస్తామని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేటిఎం ఎదుర్కొంటున్న ఇబ్బందిని ట్విట్టర్ చీఫ్ ఎలాన్ మస్క్ దృష్టికి తీసుకొచ్చారు. పేటిఎం కస్టమర్ కేర్ పేరు, పేటిఎం అధికారిక లోగోతో నడుస్తున్న ట్విట్టర్ అకౌంట్‌ను రీట్వీట్ చేస్తూ, ఇలాంటి నకిలీ ఖాతాలను ఎప్పటికప్పుడు ఏరివేసే సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలని పేటిఎం చీఫ్ విజయ్ శేఖర్ శర్మ ఎలాన్ మస్క్‌ను కోరారు. అలా చేస్తే ట్విట్టర్ బ్లూ టిక్ ఫీజు ఒకటి కాదు పది రెట్లు పెంచినా మారుమాట్లాడకుండా చెల్లించేందుకు సిద్ధమని శర్మ వివరించారు. ట్విట్టర్‌లో నకిలీలను తొలగించేందుకు, సెలబ్రిటీల ఖాతాలకు అధికారిక గుర్తింపునిచ్చేందుకు కంపెనీ ఆయా ఖాతాలకు బ్లూ టిక్ బ్యాడ్జిని అందిస్తుంది. ఇందుకోసం నెలనెలా నాలుగు డాలర్ల ఫీజును ఆయా వ్యక్తులు, సంస్థల నుంచి ట్విట్టర్ వసూలు చేసేది. ట్విట్టర్‌ను కొనుగోలుచేశాక మస్క్ ఈ ఫీజును రెట్టింపు చేశారు. నెలనెలా 8డాలర్లు చెల్లించాలని తేల్చి చెప్పారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తినా మస్క్ వెనక్కి తగ్గలేదు.



# వాణిజ్యం

## యూనికార్న్ చేతికి 'యూనిమాక్స్'

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** యూనికార్న్ స్టార్టప్ కంపెనీ జెట్‌వెర్క్ మాన్యుఫాక్చరింగ్ అమెరికాకు చెందిన యూనిమాక్స్‌ను 39మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.320 కోట్లు పెట్టి కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతుందని తెలిపింది. జెట్‌వెర్క్ కంపెనీ గత ఆరు నెలల్లో నాలుగో కంపెనీని కొనుగోలు చేస్తుండడం గమనించాలి. తాజా ఒప్పందం మాత్రం తొలి విదేశీ కొనుగోలు అవుతుంది. ఏరోస్పేస్, డిఫెన్స్,



ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేకు సంబంధించి సరఫరా వ్యవస్థలో భాగమైన కంపెనీలను జెట్‌వెర్క్ ఇప్పటి వరకు కొనుగోలు చేసింది.ఇండస్ట్రియల్, కన్స్యూమర్ ఉత్పత్తులను కాంట్రాక్ట్ విధానంలో తయారు చేసి అందించడం జెట్‌వెర్క్ చేసే పని.

## ఎన్‌డిటివి నుంచి తప్పుకున్న రవీశ్ కుమార్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఎన్‌డిటివిలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన సీనియర్ జర్నలిస్టు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత రవీశ్ కుమార్ ఆ సంస్థ నుంచి తప్పుకున్నారు. ఎన్‌డిటివిలో చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాల వల్ల ఆయన రాజీనామా చేశారు. ఎన్‌డిటివి ప్రమోటర్ సంస్థ అయిన ఆర్ఆర్‌పిఆర్ హోల్డింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంస్థ వ్యవస్థాపకులు రాధికా రాయ్, ప్రణయ్ రాయ్ రాజీనామా చేసిన మరుసటి రోజే రవీశ్ కుమార్ వైదొలగడం విశేషం. రవీశ్ రాజీనామాను ఎన్‌డిటివి గ్రూప్ ప్రెసిడెంట్ సుపర్ణ సింగ్ ధ్రువీకరించారు. రవీశ్ కుమార్ రాజీనామా విషయాన్ని సంస్థ ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియచేశారు. రాజీనామా వెంటనే అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్‌డిటివి అదానీ గ్రూప్ టేకోవర్ చేస్తున్నట్లు చేసిన ప్రకటనకు కొద్ది రోజుల ముందే యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించిన రవీశ్, ఇకపై ఆ మాధ్యమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.